www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

సిటీ

8th ANNIVERSARY 22nd October, 2026

సంపుటి 29, సంచిక: 122 | గురువారం | 22-10-2026 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00

INVEST TELANGANA GLOBAL SUMMIT 2026 DEC 7,8,9 | HYDERABAD

TELANGANA RISING CURE-PURE-RARE





## ప్రజా ప్రభుత్వ సంక్షేమ జాతర

సంక్షేమం.. అభివృద్ధి.. సామాజిక న్యాయం
ప్రపంచ స్థాయికి తెలంగాణ



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నాటికి విజయవంతంగా 1000 రోజులు మైలురాయిని చేరుకున్న ప్రజా ప్రభుత్వం

- 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రూ. 2 లక్షల వరకు రుణ విముక్తి
- రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం
- వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు.. రైతు సంక్షేమానికి రూ. 1.72 లక్షల కోట్ల వ్యయం
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు దాదాపు రూ.12,167 కోట్ల బస్సు ఛార్జీల ఆదా
- గృహజ్యోతి కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు
- 43 లక్షల కుటుంబాలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్
- 4.54 లక్షల మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు. రూ.1900 కోట్ల వడ్డీ రాయితీ
- తొలి విడత 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం. గ్రేటర్ సిటీలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్, లక్ష మందికి ఇందిరమ్మ ఇండ్లు
- 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ. మరో 7437 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్
- 3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ.. 15.46 లక్షల కొత్త రేషన్ కార్డుల జారీ
- సామాజిక భద్రతను మరింత విస్తరిస్తూ కొత్తగా 2.25 లక్షల మందికి పెన్షన్లు
- 22 లక్షలకు పైగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం. రూ.720 కోట్లు కేటాయింపు
- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 5,18,186 మంది పేద రోగులకు రూ.2,527 కోట్ల సాయం
- రిటైర్డ్ ఉద్యోగులకు 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు
- 2025-26 లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లు.. 12.14 లక్షల ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు
- హైదరాబాద్‌లో 355 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు



ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం...

జారీచేసిన వారు : సమాచార, పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



## నిరసనల గొంతు నొక్కడం.. ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి అధికారం ఎంత ముఖ్యమో, ఆ అధికారాన్ని ప్రశ్నించే పౌరుడి హక్కు కూడా అంతే ముఖ్యం. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించే హక్కు పౌరులకు ఉన్నట్లే, వాటిని వ్యతిరేకించే హక్కు కూడా ఉంది. పాలకుల విధానాలతో విభేదించినంత మాత్రాన పౌరులు నేరస్థులుగా మారిపోరు. ముఖ్యంగా తమ భవిష్యత్తుపై ఆందోళనతో వీధుల్లోకి వస్తున్న విద్యార్థులు, యువత గొంతును వినడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. కానీ నిరసనల వెనుక ఉన్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన వ్యవస్థే, నిరసనకారులను అణచివేసేందుకు పోలీసు బలాన్ని ప్రయోగిస్తే, అది పాలనలోని జవాబుదారీతనంపై తీవ్రమైన సందేహాలను కలిగిస్తుంది. భారతదేశంలో ఇటీవలి కాలంలో శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న యువతపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల నిపుణులు ఆందోళన వ్యక్తం చేయడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. జెనీవాలో విడుదల చేసిన ప్రకటనలో 20 మందికి పైగా ఐక్యరాజ్య సమితి నిపుణులు, గత మూడు నెలలుగా న్యూఢిల్లీతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో యువత నేతృత్వంలో జరుగుతున్న నిరసనలపై పోలీసులు పదేపదే అతిగా బలప్రయోగం చేస్తున్నారన్న నివేదికల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, రక్షించాలని, అమలు చేయాలని భారత అధికారులను కోరారు. నిరసనకారులపై జరిగినట్లు ఆరోపణలు వచ్చిన మానవ హక్కుల ఉల్లంఘనలపై న్యాయం జరగాలని కూడా స్పష్టం చేశారు. దీనిని కేవలం ఒక అంతర్జాతీయ సంస్థ వ్యక్తం చేసిన అభిప్రాయంగా కొట్టివేయడానికి వీల్లేదు. ఈ ఆరోపణలను విచారించి వాస్తవాలను నిర్ధారించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకునే భారతదేశం, పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణ విషయంలో కూడా అదే స్థాయి నిబద్ధతను ప్రదర్శించాలి. భారత రాజ్యాంగంలోని 19వ అధికరణం పౌరులకు భావప్రకటనా స్వేచ్ఛను, నిరాయుధులుగా శాంతియుతంగా సమావేశమయ్యే హక్కును కల్పిస్తుంది. ఈ హక్కులకు ప్రజా శాంతి వంటి కారణాల పై చట్టబద్ధమైన, సమంజసమైన పరిమితులు విధించవచ్చు. అయితే, పరిమితులు విధించే అధికారం ఉందని చెప్పి నిరసన హక్కునే నిర్వీర్యం చేయడానికి వీల్లేదు. ఏదైనా నిరసన వల్ల నిజమైన శాంతిభద్రతల సమస్య తలెత్తితే, దానిని చట్టబద్ధంగా మాత్రమే పరిష్కరించాలి. నిరసనకారులందరినీ ముందుగానే శాంతిభద్రతలకు ముప్పుగా పరిగణించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కావడం కావచ్చు.. ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు కావచ్చు.. ప్రజాస్వామ్యానికి, ప్రజల హక్కులకు విఘాతం కలిగించే అంశాలపై యువత, విద్యార్థి సంఘాలు, ఇతర వర్గాలు నిరసన చేపట్టడంలో తప్పేమీ లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో, ఎన్నికల సంఘం తన చర్యలకు వివరణ ఇవ్వవచ్చు. ప్రభుత్వాలు తమ విధానాలను సమర్థించుకోవచ్చు. కానీ వాటిపై సందేహాలు వ్యక్తం చేసే పౌరులకు సమాధానం చెప్పడం కూడా అంతే అవసరం. నిరాయుధులైన విద్యార్థులపై లాఠీచార్జీలు జరిగాయని, వేలాది మందిని నిరసనల్లో పాల్గొనకుండా అడ్డుకున్నారని వచ్చిన నివేదికలను ఐక్యరాజ్య సమితి నిపుణులు తమ నివేదికలో ప్రస్తావించారు. ఇటీవల న్యూఢిల్లీలో యువత, జర్నలిస్టులు, న్యాయవాదులు, మానవ హక్కుల పరిరక్షకులు, రాజకీయ పార్టీల సభ్యులు సహా 7,000 మందికి పైగా వ్యక్తులను ఏకపక్షంగా నిర్బంధించినట్లు వచ్చిన సమాచారంపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. వారిలో చాలామందిని 24 గంటల్లో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. నిరసనల సమయంలో, నిర్బంధాల సందర్భంలో లైంగిక హింస, ఇతర లింగ ఆధారిత వేధింపులు జరిగినట్లు వచ్చిన ఆరోపణలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రజా సమావేశాలపై విస్తృత నిషేధాలు, ఇంటర్నెట్ నిలిపివేతలు, బయోమెట్రిక్ సమాచారంతో సహా డిజిటల్ నిఘా వ్యవస్థల దుర్వినియోగంపైన కూడా నిపుణులు ప్రశ్నలు లేవనెత్తారు.

ఈ నివేదిక మొత్తాన్ని తప్పుడు ఆరోపణలుగా భారత ప్రభుత్వం అభివర్ణించడం, ఇప్పుడు కొనసాగుతున్న దుష్ట సంప్రదాయానికి పరాకాష్ట. అయితే, వాస్తవ పరిస్థితులు వివిధ మాధ్యమాల ద్వారా ప్రపంచం ముందుకు వస్తునే ఉన్నాయి. 'దాచేస్తే దాగని సత్యం' బయటపడుతునే ఉంది. ఐక్యరాజ్య సమితి నిపుణుల నివేదిక నూరు శాతం వాస్తవమేనని చెప్పలేం. కానీ, వాస్తవాలు ఉన్నాయన్నది నిజం. పోలీసులు చేపట్టిన చర్యలు బహిరంగమే. కేసులు.. కోర్టు లు కూడా బహిరంగమే. కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) నాయకులకు బెయిల్ విషయంలో, పాలనాపరమైన అడ్డంకులు ఎదురవుతున్న మాట కూడా అందరికీ తెలిసిందే. ఈ పరిస్థితుల్లో, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల నిపుణుల హెచ్చరికను భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం తీవ్రమైన సమస్యగానే పరిగణించాలి. యువత లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. నిరసనలను శత్రు చర్యలుగా కాకుండా, ప్రజల ఆందోళనలను అర్థం చేసుకునే అవకాశంగా చూడాలి. చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగ పరిధిలోనే పనిచేయాలి. ప్రభుత్వాన్ని విమర్శించడం దేశాన్ని వ్యతిరేకించడం కాదు. అధికారుల నిర్ణయాలను ప్రశ్నించడం రాజ్యాంగ వ్యవస్థను కూలదోయాలనే ప్రయత్నం కాదు.

ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు పౌరులకు ఉంటుంది. ఆ హక్కును వినియోగించుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విధానాలతో ఏకీభవించాల్సిన అవసరం లేదు. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, న్యాయవాదులు, పౌరసమాజ ప్రతినిధులు లేవనెత్తే ప్రశ్నలు పాలనా వ్యవస్థలోని లోపాలను గుర్తించేందుకు కూడా ఉపయోగపడతాయి. ప్రజల అసంతృప్తిని పోలీసు చర్యలతో అణచివేయవచ్చని పాలకులు భావిస్తే, సమస్యలు అసలుకే పరిష్కారం కాకుండా మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. నిరసనలను నిరోధించడం వల్ల తాత్కాలికంగా వీధుల్లో నిశ్శబ్దం ఏర్పడవచ్చు. కానీ ప్రజల మనసుల్లోని ప్రశ్నలకు సమాధానాలు దొరకవు.

సమస్యల పరిష్కారానికి చర్చలు, పారదర్శకత, బాధ్యతాయుతమైన నిర్ణయాలే సరైన మార్గాలు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థలే తమ చర్యలను తామే సమర్థించుకోవడం కాకుండా, నిష్పాక్షిక విచారణకు అవకాశం కల్పించాలి. తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. బాధితులకు న్యాయం, తగిన పరిహారం అందించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలి. ప్రభుత్వాలు కావచ్చు... సంస్థలు కావచ్చు...వ్యక్తులు కావచ్చు. పొరపాట్లను సరిదిద్దుకుంటేనే భవిష్యత్తు మెరుగ్గా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని కోల్పోతే, సర్వస్వం కోల్పోయినట్టే. మరింతగా నైతిక పతనం జరగక ముందే భారత ప్రభుత్వం మేల్కోవాలి. చర్చలకు ప్రాధాన్యతనివ్వాలి. సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ. ప్రభుత్వానికి గౌరవం. ●



### లెఫ్ట్ బుక్‌స్టాల్స్‌పై దాడికి సిగ్గుతో తలదించుకుంటున్నా

**లెనిన్, మార్క్స్ లేదా మరెవరి పుస్తకమైనా సరే, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలనుకునే వారికి అందుకు అవకాశం ఉండాలి. పుస్తకం చదవాలా వద్దా అనేది మీ ఇష్టం. ఈ (పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూజ పందిళ్ల వద్ద వామపక్షాల బుక్‌స్టాల్స్‌పై దాడి) ఘటన రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసాయి. ఈ దాడి వెనుక ఎవరు ఉన్నారో, ఏ రాజకీయ పార్టీ వారు ఉన్నారో నాకు తెలియదు. ఈ దాడికి నేను సిగ్గుతో తలదించుకుంటున్నాను. వారెవరు? వారికి (దాడి చేసిన వారికి) ఈ బాధ్యత ఎవరు ఇచ్చారు? వారికి ఉన్న అధికారం ఏమిటి? ఎవరైనా వాటిని చదవాలనుకుంటే, చదవనివ్వండి.**

– పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి స్వపన్ దాస్‌గుప్తా

# సిఇసి జ్ఞానేశ్ కుమార్ దిగిపోవాల్సిందే!



డి.రాజా
సిపిఐ ప్రధాన కార్యదర్శి

భారత ప్రజాస్వామ్యం ఒక దయార్ద్రుడైన పాలకుడు ప్రజలకు ఇచ్చిన బహుమతి కాదు. వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన సుదీర్ఘమైన, కఠినమైన పోరాటం ద్వారా దీనిని సాధించారు. ఆ పోరాటంలో లక్షలాది మంది పాల్గొనడమే కాకుండా, లెక్కకు అందనంతమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. స్వాతంత్ర్య ఆకాంక్ష నుంచి ప్రజాస్వామ్య ఆకాంక్షను విడదీసి చూడలేము. సంపద, కులం, మతం, లింగం లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ప్రతీ భారతీయుని కి దేశ భవిష్యత్తును నిర్దేశించడంలో సమాన హక్కు లేకపోతే రాజకీయ స్వేచ్ఛ అసంపూర్ణంగా ఉంటుందని బ్రిటీష్ వారితో పోరాడిన ప్రజలు గ్రహించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో, వలస పాలనలో సైతం ప్రజాస్వామ్య సంస్థలు, ప్రాతినిధ్య వ్యవస్థలు ఆవిర్భవించాయి. భారతీయులకు స్వీయపాలన హక్కు ఉందనే సూత్రాన్ని అవి నొక్కిచెప్పాయి. 1885లో స్థాపించిన భారత జాతీయ కాంగ్రెస్ క్రమంగా రాజకీయ సమీకరణకు ఒక వేదికగా మారింది. అదే సమయంలో విప్లవ ఉద్యమాలు, కార్మిక సంఘాలు, రైతాంగ పోరాటాలు, వామపక్షాలు...స్వాతంత్ర్యం యొక్క అర్థాన్ని బ్రిటీష్ పాలకుల నుంచి భారత పాలకులకు అధికార మార్పిడి జరగడం అనే పరిధిని మించి విస్తరించాయి. ఈ దృక్పథంలో సార్వత్రిక వయోజన ఓటు హక్కు డిమాండ్ ప్రధానమైనది. వలస పాలనలో, ఆస్తి, విద్య, పన్నులు, ఇతర అర్హతల ఆధారంగా ఓటు హక్కులను పరిమితం చేశారు. జనాభాలో కేవలం ఒక చిన్న వర్గం మాత్రమే ఎన్నికలలో పాల్గొనగలిగేది. స్వాతంత్ర్య ఉద్యమం ఈ మినహాయింపును సవాలు చేసింది. ఎందుకంటే భారత దేశ భవిష్యత్తును ప్రజలే నిర్ణయించాలి కానీ, ప్రత్యేక హక్కులు గల మైనారిటీ వర్గం కాదు అనేది దాని ప్రధాన వాగ్దానం. ఈ పాఠాన్ని జైలు శిక్ష, క్రూరమైన అణచివేత, పేదరికం, మరణం ద్వారా నేర్చుకోవలసి వచ్చింది. ఓటు హక్కు అనేది కేవలం ఒక విధానపరమైన లాంఛనం కాదు. తమ సమ్మతి లేకుండా తమ జీవితాలను పాలించడాన్ని అంగీకరించడానికి నిరాకరించిన తరతరాల భారతీయులు చేసిన త్యాగాలకు అది ఒక రాజకీయ వ్యక్తీకరణ.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, రాజ్యాంగ పరిషత్తు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగాన్ని రూపొందించి, ఈ ప్రజాస్వామ్య ఆకాంక్షకు ఒక అసాధారణమైన వ్యవస్థాగత రూపాన్ని ఇచ్చింది. రాజ్యాంగం భారత దేశాన్ని సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా స్థాపించి, సార్వత్రిక వయోజన ఓటు హక్కుకు హామీ ఇచ్చింది. ప్రతి వయోజన పౌరుడు, స్త్రీ అయినా పురుషుడైనా, ధనికుడై నా, పేదైనా, విద్యావంతులైనా నిరక్షరాస్యులైనా, ఎన్నికలలో సమాన ప్రాతిపదికన పాల్గొనే హక్కును కలిగి ఉన్నారు. భారతదేశం తన ప్రజలకు ఓటు హక్కును కల్పించేందుకు అక్షరాస్యత, శ్రేయస్సు లేదా సామాజిక సమానత్వం సాధించేంత వేచి ఉండలేదు. ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రజాస్వామ్యం అవసరమని అది గుర్తించింది. అమెరికా, ఐరోపా దేశాలతో సహ అనేక సుస్థిర ప్రజాస్వామ్య దేశాలు ఆస్తి, జాతి, లింగం, సామాజిక హోదా ఆధారిత ఆంక్షలను అధిగమించడానికి తరతరాల సమయం తీసుకున్నాయి. భారతదేశం సార్వత్రిక వయోజన ఓటు హక్కుతో తన రాజ్యాంగ ప్రస్థానాన్ని ప్రారంభించింది.

ఆ నిర్ణయం సామాన్య ప్రజలపై స్వాతంత్ర్య సమరయోధులకు ఉన్న విశ్వాసాన్ని, రాజకీయ సమానత్వాన్ని గణతంత్రానికి పునాదిగా నిలపాలనే వారి సంకల్పాన్ని ప్రతిబింబించింది. 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు వేసే అర్హతా వయస్సును 21 నుండి 18కి తగ్గించడం భాగస్వామ్యాన్ని మరింత విస్తరించింది. తద్వారా లక్షలాది మంది యువ భారతీయులు ప్రజాస్వామ్య ప్రక్రియలోకి వచ్చారు. విస్తృత ఓటు హక్కు కోసం జరిగిన ప్రచారం, సిపిఐ నాయకుడు సి.కె. చంద్రప్పన్‌తో సహా రాజకీయ నాయకుల ప్రయత్నాలు ఈ విస్తృత ప్రజాస్వామ్య పురోగతిలో భాగంగా ఉన్నాయి. దశాబ్దాలుగా, ఎన్నికలు కార్మికులు, రైతులు, దళితులు, ఆదివాసులు, మహిళలు, చారిత్రాత్మకంగా అణగారిన ఇతర వర్గాలకు తమ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి వీలు కల్పించాయి. భారత ప్రజాస్వామ్యం లోపాలు లేకుండా ఎప్పుడూ లేదు. ధనబలం, కుల వివక్ష, మతపరమైన సమీకరణ, రాజకీయ వనరులకు అసమాన ప్రాప్యత వంటివి ప్రజాస్వామ్య ప్రక్రియను పదేపదే వక్రీకరించాయి. అయినప్పటికీ, ప్రజలు ప్రభుత్వాలను ఓడించి తొలగించగలగడం, ఉద్యమాలను నిర్వహించగలగడం, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేయగలగడం, సంస్కరణల కోసం పోరాడగలగడంతో ఈ వ్యవస్థ తనను తాను సరిదిద్దుకునే సామర్థ్యాన్ని నిలుపుకుంది. భారత ప్రజాస్వామ్యం వాగ్దానం పరిపూర్ణతలో కాకుండా, పౌరులు పాల్గొని తమ గళాన్ని వినిపించగల సామర్థ్యంలో ఉంది. నేడు, ఆ వాగ్దానం ప్రత్యక్ష దాడికి గురవుతోంది.

ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని నిలబెట్టే సంస్థలను నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రమపద్ధతిలో బలహీనపరుస్తోంది. ఎన్నికలలో గెలవడంతోనే ప్రజాస్వామ్యంపై దాని అవగాహన మొదలై, అంతమైపోతున్నట్లుగా రోజు రోజుకీ కనిపిస్తోంది. స్వతంత్ర సంస్థలు, ప్రతిపక్ష పార్టీలు, అసమ్మతి వ్యక్తం చేసే పౌరులు, ప్రజా పరిశీలనను అధిగమించాల్సిన అడ్డంకులుగా అది పరిగణిస్తోంది. ఎన్నికల పవిత్రతను పరిరక్షించే బాధ్యతను రాజ్యాంగబద్ధంగా కలిగి ఉన్న భారత ఎన్నికల సంఘం ఎన్నడూలేనంతగా పరీక్షకు గురైంది. ఓటర్ల జాబితాల తయారీ, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, నిర్దేశం, నియంత్రణ బాధ్యతలను రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఎన్నికల సంఘానికి కట్టబెట్టింది. ఈ ఆదేశం స్వాతంత్ర్యం, నిష్పాక్షికత, ప్రజా విశ్వాసాన్ని కోరుతుంది. అయితే, నిర్ణేత (రెఫరీ)నే అధికార పార్టీకి ఒక సాధనంగా మారాడని పౌరులు భావిస్తే, ఎన్నికల సంఘం ఆ బాధ్యతను నెరవేర్చలేదు. ధనబలం, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించడం, వ్యవస్థాగత నియంత్రణలను బలహీనపరచడం ద్వారా బిజెపి అనుభవిస్తున్న అపారమైన ప్రయోజనాల కారణంగా ఎన్నికలు నానాటికీ ఏకపక్షమవుతున్నాయి. 2024లో సుప్రీంకోర్టు కొట్టివేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకం, రాజకీయ నిధుల సమీకరణకు ఉన్న పారదర్శకరహిత వ్యవస్థ, అజ్ఞాత విరాళాల ద్వారా అధికార పార్టీ అసమానంగా లబ్ధి పొందేందుకు ఎలా వీలు కల్పించిందో బట్టబయలు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టం మరో తీవ్రమైన ఎదురుదెబ్బను సూచించింది. ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన ఎంపిక విధానాన్ని తొలగించి, కార్యనిర్వాహక వర్గ ఆధిపత్యం ఉండేలా కమిటీని ఏర్పాటు చేసింది. తద్వారా దాని నాయకత్వ ఎంపికపై అధికారంలో ఉండే ప్రభుత్వానికి నిర్ణయాత్మక అధికారాన్ని కల్పించింది. ఎన్నికల సంఘం పర్యవేక్షించాల్సిన కార్యనిర్వాహక వర్గమే దాని నాయకత్వ ఎంపికపై ఇంతటి నియంత్రణను చెలాయిస్తున్నప్పుడు, కేవలం హామీలతో దాని స్వాతంత్ర్యం నిలబడలేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ చుట్టూ పెరుగుతున్న వివాదం, ఓటర్ల జాబితాల నిర్వహణ, కమిషన్ పనితీరులో దీని పర్యవసానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ సంస్థ విశ్వసనీయతపై మాజీ ఎన్నికల కమిషనర్‌లు సైతం ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై బిజెపి ప్రతిస్పందన పారదర్శకత, జవాబుదారీతనం ద్వారా విశ్వాసాన్ని పునరుద్ధరించడంపై కాకుండా ఎన్నికల సంఘం నిర్ణయాలను ప్రశ్నించకుండా అంగీకరించాలని అనే విధంగా ఉంది.

ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ఈ ఆందోళనలను ఒక ప్రమాదకరమైన కొత్త స్థాయికి తీసుకెళ్ళింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో 13 కోట్లకు పైగా పేర్లు తొలగించబడ్డాయి. ప్రతి తొలగింపును ఎలా ధృవీకరించారో, అర్హులైన పౌరులను ఓటు హక్కు కోల్పోకుండా ఎలా కాపాడతారో ఎన్నికల సంఘం వివరించాలి. ఈ సంఖ్యల వెనుక ఉపాధి కోసం వలస వెళ్లే కార్మికులు, పత్రాల కోసం ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలు, పారదర్శకత రహిత పరిపాలనా ప్రక్రియను భరించలేని మైనారిటీలు, ఇతర బలహీన వర్గాలు వంటి అసలైన ప్రజల ప్రజాస్వామ్య హక్కులు ఉన్నాయి. ఓటర్ల జాబితా సవరణ అనేది ఓటు హక్కు సమగ్రతను కాపాడాలే కానీ, చట్టబద్ధమైన ఓటర్లను తొలగించే యంత్రాంగంగా మారకూడదు. మౌలిక ప్రశ్న చాలా సులభం. ప్రజాస్వామ్యంలో, ఓటర్లు తమ పాలకులను ఎన్నుకోవాలి, అంతేగాని దీనికి విరుద్ధంగా కాదు. ఓటర్ల జాబితాల నుండి లక్షలాది పేర్లు అదృశ్యమైనప్పుడు,ఇప్పటికే ప్రతికూలతలను ఎదుర్కొంటున్న పౌరులపై రుజువు భారాన్ని మోపలేము. అలాగే, పారదర్శకమైన విధానాలు, ధృవీకరించదగిన రికార్డులు, స్వతంత్ర పరిశీలన లేకుండా ప్రజలు తమ హామీలను అంగీకరిస్తారని ఎన్నికల సంఘం ఆశించకూడదు. ఫామ్–6కు ఏకపక్షంగా చేసిన మార్పులపై తలెత్తిన వివాదం విశ్వాస సంక్షోభాన్ని మరింత జటిలం చేసింది. కాబట్టి, జవాబుదారీతనం కోసం చేసే డిమాండ్ ప్రజాస్వామ్యంపై దాడి కాదు, అది సంస్థాగత వైఫల్యం నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనే డిమాండ్.

శాంతియుత నిరసనల పట్ల ప్రభుత్వ స్పందనలో ఈ ఉద్యమం పట్ల మోదీ ప్రభుత్వ ఆందోళన స్థాయి స్పష్టంగా కనిపిస్తుంది. ఢిల్లీని బారికేడ్లతో, భారీ సంఖ్యలో భద్రతా సిబ్బందితో దుర్భేద్యంగా మార్చేశారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ గుమిగూడిన విద్యార్థులను, యువకులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలోని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుని, దుర్భాషలాడి కొట్టారు. ఈ ప్రదర్శనలను కవర్ చేస్తున్న జర్నలిస్టులను కూడా నిర్బంధించడంపై పత్రికా స్వేచ్ఛను ఆకాంక్షించే సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఎన్నికల సమగ్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్న విద్యార్థులకు ప్రజాదరణ ఉందని చెప్పుకునే ప్రభుత్వం ఎందుకు భయపడాలి? జవాబుదారీతనం కోరుతున్న పౌరుల నుంచి ఒక రాజ్యాంగ బద్ధమైన అధికార సంస్థకు ఇంతటి అసాధారణ రక్షణ ఎందుకు అవసరం? ఎన్నికల పోటీ నిబంధనలను నిర్ధారించే సంస్థలపై నియంత్రణను నిలుపుకోవడానికి బిజెపి ఇస్తున్న రాజకీయ ప్రాధాన్యతలోనే దీనికి సమాధానం ఉంది. ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరణకు పెరుగుతున్న ప్రజా ఉద్యమంలో ఇండియా బ్లాక్, చురుకైన భాగస్వామ్యంతో వామపక్షం చేరింది. ఈ ఉద్యమం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేయడంతో ఆగకూడదు. ఎన్నికల సంఘానికి స్వతంత్ర, పారదర్శక నియామకాలు, ఓటర్ల జాబితా నుంచి తొలగింపులపై సమీక్ష, ఏకపక్ష తొలగింపుల కు జవాబుదారీతనం, రాజకీయ నిధులలో పారదర్శకత, అర్థవంతమైన ఎన్నికల సంస్కరణల కోసం ఈ ఉద్యమం తప్పక ఒత్తిడి చేయాలి. ఓటర్లలోని కొన్ని వర్గాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థలపై నెలకొన్న విస్తృత అపనమ్మకాన్ని ప్రతిబింబిస్తూ, పేపర్ బ్యాలెట్లకు తిరిగి రావాలనే డిమాండ్‌ను కూడా ముందుకు తీసుకువెళ్లాలి. తమ ఓట్లను లెక్కించే యంత్రాంగాన్ని పౌరులు తప్పక విశ్వసించాలనే వాదనతో విశ్వసనీయమైన ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు.

ఎన్నికల సంఘం విశ్వసనీయత పునరుద్ధరణ దిశగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా మొదటి అడుగు కావాలి. ఇది నిర్మాణాత్మక సంస్కరణలకు ప్రత్యామ్నాయం కాదు, కానీ ప్రస్తుత విశ్వాస సంక్షోభంలో ఇది ఒక అనివార్యమైన డిమాండ్. ప్రజాస్వామ్యం అనేది నరేంద్ర మోదీ, అమిత్ షా లేదా ఏ అధికార పార్టీ సొంత సొత్తు కాదని బిజెపి అర్థం చేసుకోవాలి. ప్రతి సంస్థను తన రాజకీయ ప్రయోజనాలకు ఆధీనంలోకి తీసుకునేందుకు రాజ్యాంగ ం ప్రభుత్వానికి అధికారం ఇవ్వదు. నిరసన తెలిపే హక్కు, అసమ్మతి హ క్కు, ఓటు వేసే హక్కు అనేవి గణతంత్రానికి విడదీయరాని పునాదులు. వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వారు, స్వతంత్ర భారతదేశం ఆ నిరంకుశ అధికార పునరుద్ధరణ చేయడం కోసం తమ ప్రాణాలను త్యాగం చేయలేదు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడికీ భాగస్వామ్యం ఉండే దేశం కోసం వారు పోరాడారు. ఆ వాగ్దానాన్ని తప్పక పరిరక్షించాలి.

ఎన్నికల సంఘాన్ని జవాబుదారీగా చేసేవరకు, ఎన్నికల ప్రక్రియలు నిజంగా పారదర్శకంగా మారే వరకు, అర్హత ఉన్న ప్రతీ భారతీయుడు నిర్భయంగా లేదా ఆటంకం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునే వరకు ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇండియా బ్లాక్, వామపక్షాలు నిశ్చయించుకున్నాయి. ఢిల్లీలో దాడులకు గురైన విద్యార్థులు, ఓటర్ల జాబితాలో పేర్లు లేని కార్మికులు, తమ ప్రజాస్వామ్య హక్కులను వదులుకోవడాన్ని నిరాకరిస్తున్న పౌరులు వీరందరూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రారంభమైన అదే పోరాటంలో భాగం. భయమనే తెర తొలగిపోతోంది. డిమాండ్ అనేది స్పష్టం. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. ఎన్నికల సంస్కరణలు జరగాలి. తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే ప్రజల హక్కు నెగ్గాలి. అప్పటి వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది.






## ప్రకృతి విపత్తుపై రాజకీయ బురదజల్లుడేంది?

ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు పాలకుల పరిణతి, ప్రతిపక్షాల స్పందన ఒక సమాజం ప్రజాస్వామ్య దృక్పథాన్ని, బాధ్యతారాహిత్యాన్ని ఎత్తిచూపుతాయి. ప్రస్తుతం తెలంగాణ సమాజం తీవ్రమైన వర్షాభావం, ఊహించని ఎల్‌నినో వాతావరణ పరిణామాల వల్ల భయంకరమైన నీటి ఎద్దడి, విద్యుత్ కొరత ఎదుర్కొనే ప్రమాదంలో పడింది. ఐక్యరాజ్యసమితి హెచ్చరికలు, ప్రపంచ శాస్త్రవేత్తల పరిశోధనలు వందకు పైగా దేశాల్లో ఎల్‌నినో ముప్పు తీవ్రంగా ఉండబోతోందని తేల్చి చెప్పాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాలు ఎండల తీవ్రతకు, నీటి కొరతకు అల్లాడుతున్నాయి. ఇటువంటి తరుణంలో, ఇది కేవలం ప్రకృతి సృష్టించిన గ్లోబల్ వైపరీత్యమని తెలిసీ, తెలంగాణ లో ఏర్పడిన ప్రతికూల పరిస్థితులకు ప్రభుత్వంపై నెపం నెడుతూ బిఆర్ఎస్, టిఆర్ఎస్, బిజెపి నాయకులు 'కాంగ్రెస్ తెచ్చిన కరువు' అని విష్రప్రచారం చేయ డం అత్యంత హేయమైన, బాధ్యతారాహిత్యమైన రాజకీయ దిగజారుడుతనానికి ప్రత్యక్ష నిదర్శనం. ఎల్‌నినో అనేది మానవుల చేతుల్లో లేని అంతర్జాతీయ పర్యావరణ వ్యవస్థ మార్పు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల రుతుపవనాలు తీవ్రంగా బలహీనపడతాయి. గతేడాది ఇదే సమయానికి తెలంగాణ రిజర్వాయర్లలో 462 టిఎంసిల నీరు అందుబాటులో ఉంటే, ఈ రోజు అది 200 టిఎంసిలకు పడిపోవడం ఎవరి వైఫల్యం? మానవ ప్రమేయం లేకుండా వానలు పడకపోవడం ప్రకృతి శాపం కాదా? అలాగే, రాష్ట్రావిర్భావం నాటి కంటే విద్యుత్ డిమాండ్ ఏకంగా 20,000 మెగావాట్లకు చేరడం, చలికాలం ప్రారంభంలోనే మార్చి నెలను తలపించేలా 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం వంటి అంశాలు శాస్త్రీయంగా నగ్న సత్యాలు. ఈ క్రమంలో, పరిస్థితి తీవ్రతను గ్రహించి ప్రజలను ముందే అప్రమత్తం చేయడం పాలకుడి బాధ్యత. ముఖ్యమంత్రి ఆ ధైర్యంచేసి, దాచకుండా నిజాన్ని ప్రజల ముందు ఉంచారు.

ప్రభుత్వం సంక్షోభ నివారణకు ప్రణాళికాబద్ధమైన చర్యలు ప్రారంభించింది. అందుబాటులో ఉన్న నీటిని సాగు కంటే తాగునీటికే మొదటి ప్రాధాన్యతగా కేటాయించడం, రాబోయే 8 నుండి 10 నెలలు పొదుపు చర్యలు పాటించాలని కోరడం బాధ్యతాయుతమైన ముందస్తు ఆలోచన. ఎండాకాలం వరి పంటలు వేసి నీరు అందక పెట్టుబడులు కోల్పోయి, మోటార్లు కాలిపోయే దయనీయ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ఒక సీజన్ వాయిదా వేసుకోవాలని, ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని కోరడంలో రైతు సంక్షేమం కాక మరేముంది? దీనిని 'కరువు'గా చిత్రీకరిస్తూ రైతులను రెచ్చగొట్టడం ద్వారా ప్రతిపక్షం ఏం సాధించాలనుకుంటోంది? రైతును ఆదుకోవడానికి ఎంత మూల్యమైనా చెల్లించి బహిరంగ మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తామని స్పష్టం చేస్తున్నప్పుడు అభినందించాల్సింది పోయి, శవ రాజకీయాలు చేయడం పైశాచికం కాదా?

సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతోంది. 2.5 లక్షల మంది ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడం, పశుగ్రాసం అభయారణ్య నిల్వలు పెంచడం, తాగునీటి సరఫరాను 24 వేల గ్రామాలకు సజావుగా అందించడం, వైద్య ఆరోగ్య శాఖను అత్యవసరంగా సన్నద్ధం చేయడం ద్వారా ఒక సమగ్ర విపత్తు నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేసింది. వీటికితోడు ప్రత్యేక వార్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్, సీనియర్ అధికారితో నోడల్ ఆఫీస్ పర్యవేక్షణ, సబ్ కమిటీ ఏర్పాటు వంటివి యంత్రాంగం యొక్క పారదర్శకతను నిరూపిస్తున్నాయి. అంతేగాక, రాజకీయాన్ని పక్కనబెట్టి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని, నవంబర్ మొదటి వారంలో ప్రతిపక్షాల ప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రిని కలిసి కేంద్ర విపత్తు నిధులు, అదనపు విద్యుత్ పూల్ సాధిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు, పౌరసమాజం ఏకతాటిపైకి వచ్చి ప్రకృతి విపత్తుపై పోరాడాలని పిలుపునిచ్చినప్పు డు, దానిని ఆసరాగా చేసుకుని విషం చిమ్మడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే.

కరువు లేదా నీటి ఎద్దడి అనేది శాస్త్రీయ కారణాల వల్ల సంభవించే వైపరీత్యం. అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న ఎల్‌నినో పరిస్థితులను 'కాంగ్రెస్ తెచ్చిన కరువు' అని వ్యాఖ్యానించడం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఆయన అనుయాయుల అజ్ఞానానికి, తీవ్ర అసహనానికి నిదర్శనం. అధికారం కోల్పోయిన ఆక్రోశంతో ప్రజలను భయాందోళనలకు గురిచేయడం, భ్రమలు కల్పించి రైతాంగాన్ని నష్టాల్లోకి నెట్టాలని చూసే కుట్రలు తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉంది.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర కేవలం నిందించడం కాదు; ఆపదలో ఉన్న ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడం, ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయడం కూడా. కష్టకాలంలో రైతులను రెచ్చగొట్టి పెట్టుబడులు నష్టపోయేలా చేయడం శ్రేయస్కరం కాదు. ప్రతిపక్షాలు తమ సంకుచిత రాజకీయ స్వార్థాన్ని, బురదజల్లే నైజాన్ని పక్కన బెట్టి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. ఇది రాజకీయం చేసే సమయం కాదు, ప్రజా రక్షణకు భుజం భుజం కలిపి నిలబడాల్సిన సమయం! ఇప్పటికైనా అబద్ధాల ప్రచారాన్ని కట్టిపెట్టి, ఎల్‌నినో విపత్తును జయించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణలో ప్రతిపక్షాలు భాగస్వామ్యమవ్వాలి!

వెంకగారి భూమయ్య, 984559863

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

8th ANNIVERSARY 22nd October, 2026

సంపుటి 29, సంచిక: 122 | గురువారం | 22-10-2026 | హైదరాబాద్    Published from: **Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar**    పేజీలు: 12 | వెల రూ. 5.00

ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# మమత జనరల్ & సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం



## జనరల్ హాస్పిటల్ నందు రోగులకు నిత్యం అందించబడుచున్న వైద్య సేవలు



శ్రీ॥ పువ్వాడ నాగేశ్వర రావు గారు
Ex. M.L.C., ఖమ్మం.
ఫౌండర్, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ.

- నిపుణులైన వైద్యులచే ఉచిత పరీక్షలు
- ఆసుపత్రి నందు రోగులకు సాధారణ పరీక్షలైన రక్త, మల, మూత్ర పరీక్షలు, ఇ.సి.జి. ఎక్స్ - రే మరియు అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేయబడును
- సాధారణ ఆపరేషన్లు,కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు ఉచితంగా చేయబడును
- హాస్పిటల్ నందు రోగులకు ఉచిత బెడ్ వసతి
- రోగులకు రెండు పూటల ఉచిత భోజనం
- అత్యాధునిక ప్రమాణాలతో అధునాతన పరికరాలతో సెంట్రల్ ల్యాబోరేటరీ

- మాస్టర్ హెల్త్ చెకప్ రూ॥ 2000/- మాత్రమే
- ఫుల్‌బాడీ హెల్త్ చెకప్ రూ॥ 1200/- మాత్రమే
- లాప్రోస్కోపిక్ మరియు ఎండో స్కోపి ఆపరేషన్లు
- మోకాళ్ళు మరియు తొంటి మార్పిడి ఆపరేషన్లు అతి తక్కువ ఖర్చుతో (ఇంపోర్టెడ్ ఇంప్లాంట్)
- చర్మ వ్యాధుల విభాగమునందు అత్యాధునిక లేజర్ పరికరాలతో అత్యుత్తమ చికిత్సలు
- కడుపులో అల్సర్ పుండ్లు, క్యాన్సర్ గడ్డల నిర్ధారణ కోసం ఎండోస్కోపి, కొలనో స్కోపి పరీక్షలు

### క్యాష్‌లెస్ సేవలు

FUTURE GENERALI TOTAL INSURANCE SOLUTIONS · GOOD HEALTH TPA · HDFC ERGO Health Insurance · MD india · Medi Assist Medi Assist Insurance TPA Pvt. Ltd. · Paramount Health · VIDAL HEALTH · STAR Health · RELIANCE Health Insurance

ఈ క్రింది సంస్థల అర్హులైన ఉద్యోగులందరికి CASH LESS వైద్యసేవలు అందించబడుచున్నవి.

సింగరేణి కార్మిక ఉద్యోగులకు
హెవీ వాటర్ ప్లాంట్

తెలంగాణ పోలీస్ శాఖ(SPF)వారికి ఆరోగ్య భద్రత
తెలంగాణ ఎక్సైజ్ పోలీస్ శాఖ వారికి
ఆరోగ్య సహాయత పథకం ద్వారా

TS NPDCL విద్యుత్‌శాఖ ఉద్యోగులందరికి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు
వారి కుటుంబ సభ్యులకు
EHS & రియంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

### ఆరోగ్యశ్రీ & EHS సేవలు లభ్యం




## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రోగులకు నిత్యం అందించబడుచున్న వైద్య సేవలు

**కార్డియాలజి :** కన్సల్టేషన్, ఇ.సి.జి, టి.యం.టి, ఎకోకార్డియోగ్రామ్, యాంజియోగ్రామ్ మరియు యాంజియోప్లాస్టీ (స్టంట్ వేయుట)

**యూరాలజి :** కిడ్నీ, మూత్రనాళము మరియు మూత్ర సంచిలోని రాళ్ళను ఆపరేషన్ లేకుండా లేజర్ టెక్నాలజి ద్వారా తొలగించుట

**నెఫ్రాలజి :** మూత్రపిండాలు చెడిపోయిన మరియు శుద్ధి చేయవలసిన అవసరం ఉన్న వారికి అధునాతన డయాలసిస్ పరికరాలతో రక్తశుద్ధి

**న్యూరో సర్జరి** మెదడు, వెన్నుముక సర్జరీలు, రోడ్డుప్రమాదాలు మరియు ఇతర ప్రమాదాలకు గురయిన వారికి అత్యవసర వైద్య సేవలు

**న్యూరాలజి :** పక్షవాతము, మూర్ఛ, పార్కిన్సన్స్, మైగ్రెన్, నరాల నొప్పులు, జ్ఞాపకశక్తి మొదలగు సమస్యలకు చికిత్స

**మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి :** తీవ్రమైన కడుపునొప్పి, అధిక అసిడిటి, గుండెల్లో మంట, మలంలో లేదా వాంతుల్లో రక్తం పడటం,జీర్ణకోశ సంబంధ సమస్యలకు చికిత్సలు

**సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి :** ప్యాంక్రియాస్, లివర్, గాల్‌బ్లాడర్, చిన్నప్రేగు, పెద్ద ప్రేగులలో వచ్చే సమస్యలకు ఆపరేషన్ల ద్వారా చికిత్సలు

**ప్లాస్టిక్ సర్జరీ :** కాలిన గాయాలు, ప్రమాదాల వల్ల ఏర్పడిన గాయాలు, అంగిలి చీలికలు, పెదవి చీలికలు మొదలగు సమస్యలకు ఆపరేషన్ల ద్వారా సరిచేయుట



శ్రీ॥ పువ్వాడ అజయ్‌కుమార్ గారు
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, తెలంగాణ.
చైర్మన్: మమత ఎడ్యుకేషనల్ సొసైటీ

## అత్యాధునిక పరికరాలతో అత్యుత్తమ వైద్యం ... అతితక్కువ ఖర్చుతో....




## అందరికీ అందుబాటులో ఆధునిక వైద్యం ... అదే మా లక్ష్యం.

డా॥ పువ్వాడ నరేన్ మేనేజింగ్ డైరెక్టర్, మమత ఎడ్యుకేషనల్ సొసైటి, ఖమ్మం.




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM సిటీ

ప్రజాపక్షం
నేడు ప్రజాపక్షం 8వ వార్షికోత్సవం

సంపుటి 29, సంచిక: 122 | గురువారం | 22-10-2026 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00




## శాంతిభద్రతలు బాగుంటేనే

# అభివృద్ధి వేగవంతం

- ప్రాణాలు పణంగా పెట్టి విధిని నిర్వర్తించే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి అండ
- విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు పరిహారాన్ని భారీగా పెంచాం
- ఐదువేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టాం
- **2027లోగా పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం**
- ఈ ఏడాది 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి



కర్ణాటక సిఎం డి.కె.శివకుమార్ ఆహ్వానం మేరకు బుధవారం మైసూరు దసరా ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేరళ సిఎం వి.డి.సతీశన్‌లు పాల్గొన్నారు. ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని దర్శించుకున్నారు.

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది సంక్షేమానికి, వారి కుటుంబాల భవిష్యత్తుకు తమ ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని భారీగా పెంచామని, పోలీసు శాఖలో మరో ఐదు వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని తెలిపారు. 2027లోగా పోలీసు శాఖలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్‌లో బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి కుటుంబాలు ఒంటరివి కావని, ప్రభుత్వం, పోలీసు శాఖ, తెలంగాణ సమాజం వారికి అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 154 మంది పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో ఏఎస్‌ఐ డి. దేవి సింగ్, పోలీసు కానిస్టేబుళ్లు ఎంపల్లి ప్రమోద్‌కుమార్, శీలం కమలాకర్‌తో పాటు ఎక్సైజ్ శాఖకు చెందిన గాజుల సౌమ్య విధి నిర్వహణలో అమరులయ్యారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం వారు చేసిన త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువకూడదని అన్నారు. పోలీసు

తరువాయి 8లో

# వారే మన శత్రువులు



### ఆందోళనలపై ప్రధాని మోదీ, భాగవత్ పరోక్ష స్పందన

**న్యూఢిల్లీ :** దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించే శక్తులు, సమాజాన్ని విభజించే వ్యక్తులు, మన సంస్కృతిని ద్వేషించే మనస్తత్వం కలిగిన వారే మన దేశ శత్రువులు అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భరతమాత శత్రువులెవరో గుర్తించి, వారిని ఓడించాలని పేర్కొన్నారు. ఢిల్లీలోని ఇంద్రప్రస్థ రామ్‌లీలా మైదాన్‌లో మంగళవారం జరిగిన విజయదశమి వేడుకల్లో పాల్గొన్న మోదీ, ఇటీవల సిఇసికి వ్యతిరేకంగా విపక్షాలు, సిజెపి, విద్యార్థి సంఘాల ఆందోళనలపై పరోక్షంగా స్పందించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ మన ప్రాచీన రుషులు చెప్పినట్లుగా శత్రువుల పట్ల ఐక్యంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని సంస్థలు ఐక్యంగా ఉండాలని చెప్పారు.

**ప్రభుత్వాన్ని పడగొట్టడమే వారి అంతిమలక్ష్యం : మోహన్ భాగవత్ :** మీడియాలో వచ్చిన కథనాలను చూస్తే నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, అల్బేనియా లాంటి దేశాల్లో ఏం జరిగిందో తెలుస్తుందని ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ అన్నారు. ప్రభుత్వాలను పడగొట్టాలనుకునే పాశ్చాత్య శక్తులకు భారతదేశమే అంతిమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన దసరా వేడుకల్లో ఆయన మాట్లాడుతూ ఒటిటి కంటెంట్‌పై నియంత్రణ విధించాల్సిన అవసరం ఉందని, యువత విచక్షణ లేకుండా కంటెంట్‌ను చూస్తోందని పరోక్షంగా సిజెపి ఉద్యమాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ముఖ్యఅతిథిగా హాజరవడం గమనార్హం.

### కొత్త శత్రువులను సృష్టించింది

# ఇక చాలు

ప్రధాని మోదీపై డి.రాజా మండిపాటు



**న్యూఢిల్లీ :** విజయదశమి రోజున ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తీవ్రంగా ఖండించారు. తన రాజకీయ ప్రత్యర్థులపై చౌకబారు విమర్శలు చేయకుండా ప్రధాని ఉండలేకపోయారని వ్యాఖ్యానించారు. ఆయన, ఆయన పార్టీ, ఆర్‌ఎస్‌ఎస్ సమ్మిళిత, సమైక్య దేశం కోసం పనిచేయబోవని ఆయన గ్రహించాలని అన్నారు. వారు విభజన, ద్వేషపూరిత రాజకీయాలను అనుసరిస్తారని విమర్శించారు. దేశానికి కొత్త శత్రువులను సృష్టించే ఈ వ్యామోహం ఇక చాలు అని రాజా తీవ్రంగా వ్యతిరేకించారు. భారతదేశాన్ని అత్యధికంగా విభజించింది ఆర్‌ఎస్‌ఎస్ కాగా, శాంతియుత నిరసనకారులను కొట్టి, జర్నలిస్టులను సైతం నిర్బంధించి మోదీ ప్రభుత్వం అంతర్జాతీయంగా అవమానాన్ని తెచ్చిపెట్టిందని మండిపడ్డారు. జాతీయ శత్రువుల జాబితాలో చేర్చే బదులు, ఆర్థిక అస్తవ్యస్థతకు, జాతీయ సార్వభౌమాధికారానికి ముప్పునకు, ఎన్నికల సమగ్రత, రాజ్యాంగంపై దాడికి మోదీ సమాధానం చెప్పాలని రాజా తన 'ఎక్స్' ఖాతాలో డిమాండ్ చేశారు.

# నగరవాసుల తిరుగుముఖం

టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ



**హైదరాబాద్ :** హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై తిరుగు ప్రయాణ రద్దీ మొదలైంది. దసరా పండగకు సొంతూళ్లకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ప్రజలు బుధవారం మధ్యాహ్నం నుంచే భాగ్యనగర బాట పడుతున్నారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద ఇరువైపులా కలిపి మొత్తం 18 టోల్‌బూత్‌లు ఉండగా.. వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని టోల్ ప్లాజా అధికారులు హైదరాబాద్ మార్గంలోని 12 టోల్ బూత్‌లను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉన్నా వాహనాల రద్దీతో టోల్ ప్లాజా వద్ద అరకిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. చిట్యాల, చౌటుప్పల్‌లో అండర్‌పాస్ వంతెన పనులు నడుస్తుండటంతో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసులు, హైవే సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. మరోవైపు భువనగిరి టోల్‌ప్లాజ్ వద్ద కూడా ఇదే తరహా ట్రాఫిక్ కొనసాగుతోంది.



# ఎస్‌బిఐ ఖాతాలపై సైబర్ దాడి

డార్క్‌వెబ్‌లోకి ఖాతాదారుల వివరాలు

**న్యూఢిల్లీ :** దేశీయ ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కస్టమర్ల డేటా లీక్ వ్యవహారం కలకలం రేపుతోంది. సైబర్ దాడికి సంబంధించిన అనుమానాస్పద ఘటనలో సుమారు 3,897 మంది ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు డార్క్‌వెబ్‌లో బహిర్గతమైనట్లు బ్యాంకు గుర్తించింది. పేర్లు, మొబైల్ నంబర్లు, పుట్టిన తేదీలు, ఇ–మెయిల్ ఐడిలు, నివాస చిరునామాలతో పాటు బ్యాంకు ఖాతాదారులకు సంబంధించిన మరికొన్ని వివరాలు కూడా బయటకు వెళ్లినట్లు తెలిపింది. ఈ ఘటనపై అప్రమత్తమైన ఎస్‌బిఐ సైబర్ భద్రతా చర్యలను ప్రారంభించి, సమగ్ర దర్యాప్తు చేపట్టింది. అయితే ఈ వ్యవహారం వల్ల బ్యాంకు కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగలేదని స్పష్టం చేసింది.

**3.75 లక్షల రికార్డుల పరిశీలన**

డార్క్‌వెబ్‌లో కస్టమర్ల డేటా లీక్ అయినట్లు అనుమానిస్తున్న ఘటనపై ఈ నెల 16న తమకు హెచ్చరిక అందినట్లు ఎస్‌బిఐ వెల్లడించింది. థ్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ప్రొవైడర్, డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్‌ఇన్) నుంచి

తరువాయి 8లో

# గ్లోబల్ సమ్మిట్‌లో కళా ప్రదర్శనలు



- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో 'ఇన్‌వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026'
- ప్రారంభోత్సవం, కల్చరల్ కార్నివాల్, ప్రచార కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి
- 24న హైదరాబాద్‌లో, 29న న్యూఢిల్లీలో ఘనంగా కర్టెన్ రైజర్ కార్యక్రమాలు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్‌వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026' సందర్భంగా తెలంగాణ గొప్ప సాంస్కృతిక, కళా వారసత్వాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా జానపద, శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇన్‌వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై బుధవారం సంబంధిత ఉన్నతాధికారులతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణ, అతిథులకు స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు హాజరుకానున్న ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలతో పాటు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని సిఎస్ సూచించారు. సమ్మిట్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులకు ఘన స్వాగతం పలికేలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ కళారూపాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. సమ్మిట్‌లో భాగంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న రక్షా ఎక్స్‌పో చివరి రోజైన డిసెంబర్ 9న ఏర్పాటు చేయనున్న ఎయిర్ షోను వీక్షించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఆ రోజున తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక కల్చరల్ కార్నివాల్ నిర్వహించాలని ఆదేశించారు.

**24న హైదరాబాద్‌లో, 29న న్యూఢిల్లీలో ఘనంగా సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమాలు**

ఇన్‌వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు కర్టెన్ రైజర్ కార్యక్రమాలను ఈ నెల 24న హైదరాబాద్‌లో, 29న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించాలని సిఎస్ సూచించారు. సమ్మిట్, రక్షా ఎక్స్‌పోలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌తో పాటు ఇతర ప్రముఖ ప్రాంతాల్లోనూ ప్రచార హోర్డింగులు ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మార్గంతో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, ప్రముఖ ప్రాంతాలు, స్టార్ హోటళ్ల వద్ద వెంటనే హోర్డింగులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ స్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికల ద్వారా సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. సినీ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీల భాగస్వామ్యంతో ప్రత్యేక షార్ట్ ఫిల్మ్‌లు రూపొందించి, సమ్మిట్ ప్రాధాన్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని

తరువాయి 8లో

# దాస్, రాంకాలకు ఊరట



వారిని విడుదల చేయాలని ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ :** కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) నేతలు సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకాకు ఊరట లభించింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అక్టోబర్ 13న జరిగిన నిరసనకు సంబంధించిన కేసులో వారిని విడుదల చేయాలని ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్ఇఎం) కోర్టు బుధవారం ఆదేశించింది. ఇరువురి జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వారి కస్టడీ గడువు ముగియడంతో ముందుగా సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాను పోలీసులు బుధవారం ఎస్ఇఎం ఎదుట హాజరుపరిచారు. విచారణ ప్రక్రియలో భాగంగా పూచీకత్తులను కూడా సమర్పించారు. అనంతరం వారిని విడుదల చేయాలని మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. జంతర్ మంతర్ వద్ద అక్టోబర్ 13న జరిగిన నిరసనల సందర్భంగా ఇరువురిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిషేధిత ప్రాంతం లేదా నిరసనలకు అనుమతి లేని ప్రదేశంలోకి ప్రవేశించారని, శాంతిభద్రతలను కాపాడతామని ఇచ్చిన పీస్ బాండ్ నిబంధనల్ని ఉల్లంఘించారన్న ఆరోపణలతో ఈ చర్యలు తీసుకున్నారు. అనంతరం వారిని అక్టోబర్ 14న మేజిస్ట్రేట్ 5 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించారు. అక్టోబర్ 19న గడువు ముగియడంతో కస్టడీని మరో రెండు రోజులు పొడిగించారు. ఈ గడువు బుధవారం ముగియడంతో విడుదల ఆదేశాలు వచ్చాయి. అప్పిలేట్ కోర్టును ఆశ్రయించవచ్చని స్పష్టం చేసింది.

**నేహా బోరా పిటిషన్‌పై 'నేడు' విచారణ**

స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు 'శాంతి (పీస్) బాండ్' పై సంతకం చేయాలని కోరుతూ ఢిల్లీ పోలీసులు జారీ చేసిన నోటీసుకు వ్యతిరేకంగా ఐసా చీఫ్ నేహాబోరా దాఖలు చేసిన పిటిషన్‌పై అక్టోబరు 22 (గురువారం)న విచారణ జరుపుతామని బుధవారం ఢిల్లీ హైకోర్టు తెలిపింది. ఎస్ఐఆర్‌లో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా జరుగుతోన్న నిరసనలను ముందుండి నడుపుతున్న నేహా బోరా, తనకు జారీ చేసిన ఆ నోటీసును రద్దు చేయాలని, తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించాలని కోరారు. నేహా బోరా న్యాయవాది అభ్యర్థన మేరకు జస్టిస్ సుబ్రమోనియం ప్రసాద్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేశారు. దసరా సెలవుల కారణంగా ఈ వారం మూసి ఉన్న హైకోర్టులో నేహా బోరా అత్యవసర విచారణ కోరడంతో ఈ కేసు విచారణకు వచ్చింది. న్యాయవాది అభిక్ చిమ్ని ద్వారా పరిష్కరించబడిన తన పిటిషన్‌లో నేహా బోరా 'పోలీస్ నోటీస్ 'అస్పష్టంగా' ఉందని, వాస్తవ విరుద్ధంగా ఉందని, శాంతిభంగం జరిగే సంభావ్యతను నిరూపించడానికి అందులో ఎటువంటి ఆధారాలు లేదా సమాచారం లేదని పేర్కొన్నారు.



# నార్లాపూర్ నుంచి ఎల్లూరుకు నీరు

1000 క్యూసెక్కుల నీటిని జలాశయంలోకి విడుదల చేసిన మంత్రి జూపల్లి
బిఆర్‌ఎస్ నేతలు అబద్ధాలతో తప్పుదోవపట్టిస్తున్నారని మండిపాటు

**కొల్లాపూర్ :** పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నీరు విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లు కాలయాపన చేసి మతి లేకుండా మాట్లాడుతున్నారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు

తరువాయి 8లో

### తక్షణం మహిళా రిజర్వేషన్లు

# అమలు చేయండి

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రధాని మోదీ
- మీరు రాజ్యాంగానికి అతీతులా?
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే



**కల్బుర్గి (కర్నాటక) :** రాజ్యసభ నియోజకవర్గాల పునర్విభజన కోసం వేచి చూడకుండా, ప్రస్తుత సభ బలాన్ని ఉపయోగించి ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయవచ్చని కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కర్నాటకలోని కల్బుర్గిలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. 'మీరు మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్‌ను ఇప్పుడే అమలు చేయవచ్చు. ప్రస్తుత సభ బలం లేదా నియోజకవర్గాల పునర్విభజనకు అనుగుణంగా మీరు

తరువాయి 8లో

### ఎపి స్థానిక ఎన్నికలు

# అభ్యర్థుల తుది జాబితా వాయిదా

- 25 వరకు ఆ ప్రక్రియ వద్దు
- నామినేషన్ల గడువు పొడిగింపుపై నేడు నిర్ణయం తీసుకోండి
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం
- అభ్యర్థులకు భద్రత కల్పించాలి



**న్యూఢిల్లీ :** రాష్ట్రంలో జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను అక్టోబరు 25 వరకు వాయిదా వేయాలని సుప్రీం కోర్టు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో నామినేషన్ల దాఖలుకు చివరి తేదీని పొడిగించే విషయాన్ని పరిశీలించాలని...గురువారంలోగా తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయమూర్తులు జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే నామినేషన్ల గడువు మొత్తంగా వాయిదాకు, గడువు పొడిగింపునకు అత్యున్నత ధర్మాసనం నిరాకరించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని ఫిర్యాదు చేసిన చోటే పరిశీలించాలని, అక్కడ తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీకి సూచించింది. ఇదే సమయంలో నామినేషన్లను అడ్డుకున్నారని ఫిర్యాదులు చేసినచోటే ఈ ఉత్తర్వులు

తరువాయి 8లో



## 'మైసూరు దసరా' ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కర్నాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే 'మైసూరు దసరా' ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. కర్నాటక సిఎం డి.కె.శివకుమార్ ఆహ్వానం మేరకు సిఎం రేవం త్ రెడ్డి, కేరళం సిఎం వి.డి సతీశన్, విదేశాలకు చెందిన ప్రముఖులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'జంబూ సవారి'లో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని సిఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాం స్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి. 'కర్నాటక నాడ హబ్బ' (రాష్ట్ర పండుగ) ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. మైసూరు రాజభవనం ముందు నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొనడానికి ముందుగా సిఎం రేవంత్ రెడ్డి చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాలపిట్టను విడుదల చేసిన ఘటనపై కేసు నమోదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దసరా వేడుకల్లో భాగం గా నిన్న రాత్రి ఉప్పల్ మినీ స్టేడియంలో పాలపిట్టను విడుదల చేసిన ఘటనపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారులు చర్యలు చేపట్టారు.ఈ ఘటనలో ఉప్పల్‌కు చెందిన ఈగ చంద్రశేఖర్, పి. పరమేశ్వర్‌రెడ్డి, మరికొందరి ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు మేడ్చల్‌మల్కాజ్ గిరి జిల్లా అటవీ అధికారి వేణుమాధవ్ తెలిపారు.. దీంతో వన్యప్రాణి సంరక్షణ చట్టం–1972లోని సంబంధిత సెక్షన్లతో పాటు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35 కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ కొనసాగుతోందని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని, నిందితులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తామన్నారు.

## 24న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 24వ తేదీన హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని రాజ బహదూర్ గౌర్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాల్‌నరసింహ, భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు టి.వెంకట్రాములు హాజరకానున్నట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామన్నారు.


### సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్

(CIN: U93000TG2000PLC033883) ఇ-మెయిల్: accounts@99tv.co
రిజిస్టర్డ్ ఆఫీస్: 3-5-912, 3వ అంతస్తు, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500029

**నోటీసు**

సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్ ("ది కంపెనీ") సభ్యుల 26వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) **ఆదివారం, 15 నవంబర్, 2026న సాయంత్రం 05:00 గంటలకు,** 3-6-201, రాజ్ బహదూర్ గౌర్ హాల్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 వద్ద AGM సమావేశ నోటీసులో పేర్కొన్న అంశాలపై నిర్వహించడానికి జరుగుతుందని ఇందుమూలంగా **నోటీసు** ఇవ్వబడుతోంది.
దయచేసి గమనించండి, కంపెనీ వార్షిక నివేదికను అక్టోబర్ 21, 2026న కొరియర్ ద్వారా వాటాదారులకు పంపారు.

**ఇ-ఓటింగ్:**
కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు దాని కింద వర్తించే నియమాలకు అనుగుణంగా, ఆ నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై **CDSL ప్లాట్‌ఫామ్** ద్వారా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా (ఇ-ఓటింగ్) ఓటు వేసే సౌకర్యాన్ని సభ్యులకు అందిస్తుందని తెలియజేయడానికి కంపెనీ సంతోషిస్తుంది. చట్టప్రకారం మరియు న్యాయమైన మరియు పారదర్శక పద్ధతిలో, ఓటింగ్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి కంపెనీ కార్యదర్శి శ్రీ ఎం. రమణారెడ్డిని స్క్రూటినైజర్‌గా బోర్డు నియమించింది. కంపెనీల చట్టం, 2013 అనుగుణంగా నియమ నిబంధనల ప్రకారం దీనికి సంబంధించిన వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

1. 2025-26 సంవత్సరానికి కంపెనీ యొక్క 26వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసు మరియు వార్షిక నివేదికను అక్టోబర్ 15, 2026 నాటికి వాటాలను కలిగి ఉన్న అందరు సభ్యులకు పంపబడింది మరియు AGM నోటీసు పంపిన తేదీ అక్టోబర్ 21, 2026. 2025-26 సంవత్సరానికి వార్షిక నివేదికతో పాటు నోటీసును అందరు సభ్యులకు వారి రిజిస్టర్డ్ చిరునామాలకు అనుమతించబడిన రీతిలో పంపబడింది.
2. ఇ-ఓటింగ్ వ్యవధి గురువారం, 12 నవంబర్, 2026న ఉదయం 09.00 గంటలకు ప్రారంభమై, శనివారం, 14 నవంబర్, 2026న సాయంత్రం 05.00 గంటలకు ముగుస్తుంది.
3. ఆదివారం, 15.11.2026న జరగనున్న 26వ AGM సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ ద్వారా సభ్యులు ఓటు వేయడానికి అర్హతను నిర్ణయించడానికి కంపెనీ 08.11.2026ని గడువు తేదీగా ('కటాఫ్ తేదీ') నిర్ణయించింది.
4. AGM నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగి ఉన్న తర్వాత వాటాలను సంపాదించి కంపెనీ సభ్యుడిగా మారిన ఏ వ్యక్తి అయినా, వార్షిక నివేదికలో మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇ-ఓటింగ్ సూచనలను చూడవచ్చు. అయితే, ఒక వ్యక్తి ఇప్పటికే ఇ-ఓటింగ్ కోసం CDSLలో నమోదు చేసుకున్నట్లయితే, ఓటు వేయడానికి ప్రస్తుత యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.
5. సభ్యులు గమనించాల్సిన విషయం ఏమిటంటే -
   ఎ. ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్‌ను CDSL నవంబర్ 14, 2026 శనివారం సాయంత్రం 5.00 గంటల తర్వాత IST అనుమతించబడదు మరియు ఆ సౌకర్యం వెంటనే నిలిపివేయబడుతుంది.
   బి. సభ్యులు తీర్మానంపై ఓటింగ్ వేసిన తర్వాత, వారు దానిని మరల మార్చడానికి అనుమతించబడరు.
   సి. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని సభ్యులకు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసే సౌకర్యం AGMలో అందుబాటులో ఉంచబడుతుంది.
   డి. AGMకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా AGMకి హాజరు కావచ్చు, కానీ మరోసారి ఓటు వేయడానికి అర్హులు కారు.
6. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవైనా ప్రశ్నలు / ఫిర్యాదుల కోసం, సభ్యులు www.evotingindia.comలో సహాయ విభాగం కింద అందుబాటులో ఉన్న తరచుగా అడిగే ప్రశ్నలు ("FAQs") మరియు ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ రాయవచ్చు. లేదా కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్‌లోని కంపెనీ CFO శ్రీ చెన్నకేశవ రావు వయ్యకంటిని 3-5-912, 3వ అంతస్తు హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 వద్ద సంప్రదించవచ్చు. (కాంటాక్ట్: 9848019297, ఇ-మెయిల్: chennar@yahoo.com)

**సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్**

స్థలం: హైదరాబాద్
తేదీ: 21.10.2026

సం/-
కపిల్ సురవరం
డైరెక్టర్
DIN: 02231408


# స్వగ్రామంలో సిఎం రేవంత్‌రెడ్డి దసరా వేడుకలు

### సిఎంకు ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్/ కల్వకుర్తి/ వంగూర్ :** రాష్ట్ర ప్రజలు సిరి సంపదలతో ఆనందంగా జీవించాలని, ప్రతి ఒక్కరి జీవితా ల్లో విజయం వరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. విజయదశమిని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరులోని స్వ గ్రామం కొండారెడ్డిపల్లికి సిఎం రేవంత్‌రెడ్డి మం గళవారం మధ్యాహ్నం 2.50 గంటలకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రికి గ్రామ ప్రజలు డప్పుచప్పులు, గజమాల, పూలజల్లులు, సాంప్రదాయ బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి, కోటమైసమ్మ దేవాలయాలను కుటుంబ సమేతంగా సిఎం రేవంత్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి చెట్టుకు సిఎం రేవంత్‌రెడ్డి పూజలు చేశారు. వేద పండితులు సిఎం, ఆయన కుటుంబ సభ్యులకు ఆశీర్వచనలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ నేపథ్యంలో ఓపెన్ టాప్ జీపులో సిఎం రేవంత్‌రెడ్డి చిన్ననాటి మిత్రులు, అభిమానులు, గ్రామ ప్రజలకు సిఎం రేవంత్‌రెడ్డి అభివాదం చేస్తూ వారిని అప్యాయంగా పలకరించారు. పండుగ వేళ తమ మధ్యకు వచ్చిన సిఎంను చూసి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి మల్లురవి, అచ్చంపేట, కల్వకు ర్తి, నాగర్‌కర్నూల్, దేవరకద్ర, దేవరకొండ ఎ మ్మెల్యేలు డా.వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలు నా యక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు చెన్నయ్య, దేవ సహాయం, ఎస్‌పి సంగ్రం సింగ్ జీ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి, సర్పంచు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వగ్రామం కొండారెడ్డిపల్లి నుండి దసరా ఉత్సవాలలో పాల్గొనేందుకు రాత్రి 8.30 గంటలకు కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌం డ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కల్వకుర్తికి విచ్చేసిన సిఎంకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదిక వద్ద ఉన్న ప్రతి ఒక్కరినీ సిఎం అప్యాయంగా పలకరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి జ్యోతి వెలిగించి రావణ దహ నం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్క రి జీవితాల్లో విజయం కలిగేలా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా పాడి పంటలు పండాలని ఆయన పేర్కొన్నారు. పండుగ రోజు కల్వకుర్తికి సిఎం రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వేదిక వద్ద సిఎంతో ఫోటోలు దిగేందుకు నాయకులు పెద్ద ఎత్తున పోటిపడ్డారు. కార్యక్రమం అనంతరం కల్వకుర్తి నుండి సిఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గాన జడ్చర్ల కు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పిసిసటి మెంబర్ బాలాజీ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్‌వాజ్ ఖాన్, మాజీ చైర్మన్లు, అధికారులు, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, పట్టణపుర ప్రముఖులు, మహిళలు, ప్రజలు పెద్ద సం ఖ్యలో ఉత్సవాలలో పాల్గొన్నారు.

# రబీ సీజన్‌కు ముందస్తు ప్రణాళిక

### టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి జితేష్ పాటిల్



**ప్రజాపక్షం/హైదరాబాద్ సిటీ:** రానున్న రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ విద్యుత్ సరఫరా వ్యవస్థను ముందుగానే సమీక్షించాలని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సరఫరాలో అంతరాయాలకు కారణమయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సిఎండి జితేష్ పాటిల్ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. బీబీనగర్, వలిగొండ పరిసర ప్రాంతాల్లో రైతులతో నేరుగా మాట్లాడి, వరి సాగు పరిస్థితులు, వ్యవసాయ బోర్ల వినియోగం, విద్యుత్ సరఫరా స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. రబీ సీజన్ ప్రారంభానికి ముందే అవసరమైన నిర్వహణ పనులను పూర్తి చేసి, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అత్యంత కీలకమైనందున, క్షేత్రస్థాయి అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. బోర్ల సామర్థ్యం, పంటల సాగు పరిస్థితులు, స్థానిక విద్యుత్ అవసరాలపై సమగ్ర అవగాహనతో పనిచేస్తూ, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. భూగర్భ జలాల లభ్యత, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాబోయే వ్యవసాయ సీజన్లలో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవడంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచన చేయడం జరిగింది.
తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, చిరుధాన్యాలు, పశుగ్రాసం, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనువైన కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యే క కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సిఎండి పర్యటనలో డైరెక్టర్(ఆపరేషన్స్) డా. ఎన్. నరసింహులు, రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా సూ పరింటెండింగ్ ఇంజనీర్ కె.సురేష్, భువనగిరి డివిజనల్ ఇంజనీర్ సంగెం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు బి.విజయభాస్కర్‌రెడ్డి, మచ్చేందర్, మనోహర్ రెడ్డి, రవీందర్, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: మహేష్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ ఘన నివాళులర్పించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, సమాజంలో శాంతి స్థాపన కోసం పోలీసులు చేస్తున్న సేవలు అమూల్యమైనవని ఆయన ఒక సందేశంలో పేర్కొన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని, విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొం టూ ప్రజలకు భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, ధైర్యసాహసాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల త్యాగాలను సమాజం ఎల్లప్పుడూ గు ర్తుంచుకోవాలని, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల భద్రత కో సం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధు లు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది సేవలను గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులందరికీ మరోసారి ఘన నివాళులర్పిస్తూ, వారి త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు.

## 'పాలమూరు-రంగారెడ్డి పనులు ఆపింది ఎవరు?: నిరంజన్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలోని శ్రీశైలం ప్రాజెక్టులో ఇప్పటికీ నీళ్లు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్యాకేజీ 3లో ఉన్న మట్టిని తొలగించి నీరు పారనివ్వాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఏదుల, వట్టెంలో పంపులు సిద్ధంగా ఉన్నాయని, కరివెన వరకు నీళ్ళు తీసుకు వెళ్లవచ్చని, ప్రతి రిజర్వాయర్‌లో అయిదు టిఎంసిల నీటిని నింపే అవకాశం ఉందని నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడేళ్ల నుండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు ఆపింది ఎవరని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన కాలువల టెండర్లను ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. మూడేళ్ల నుండి కాలువలకు తిరిగి ఎందుకు టెండర్లను ఆహ్వానించడం లేదన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేయాలని గత మూడేళ్ళుగా బిఆర్ఎస్ కోరుతున్నప్పటికీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు ఒక్కసారి కూడా నోరు తెరచి అడగడం లేదని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఎవరైనా అధికారంలో ఉండొచ్చని, కానీ అవకాశం కల్పించిన ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తే ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారని నిరంజన్ రెడ్డి సూచించారు.

## 'వరంగల్ - ఖమ్మం - నల్లగొండ' ఎమ్మెల్సీ టిఆర్ఎస్ అభ్యర్థిగా నలమాస శ్రీకాంత్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వరంగల్ ఖమ్మం నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్) అభ్యర్థిగా నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఈ నియోజకవర్గ పరిశీలకునిగా టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్‌ను నియమించారు. టిఆర్ఎస్ స్థాపించిన తర్వాత మొదటిసారి ఆ పార్టీ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేయనుంది. నలమాస శ్రీకాంత్ గౌడ్ బహుజనుల గొంతుకగా పనిచేస్తారని కవిత తెలిపారు.

# సిద్దిపేటకు త్వరలో యూనివర్సిటీ సాధిస్తా

- గోదావరి జలాలతో ఈప్రాంతం సస్యశ్యామలం
- రూ.400 కోట్లతో వేగంగా రైల్వే విద్యుద్దీకరణ పనులు

: మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని.. ఆ నాడు శ్రీరాముడు జమ్మి చెట్టు మీద నుంచి అస్త్రాలు తీసుకుని విజయం సాధించిచారని.. జమ్మి ఆకును బంగారంగా మార్చుకుని పూజించుకోవడం మన సాంప్రదాయమని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పాలపిట్టను దర్శించుకుంటే ఏడాది పొడవునా విజయాలు చేకూరుతాయని మన నమ్మకమన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నర్సాపూర్, రంగాధాంపల్లి దసరా ఉత్సవాల్లో భాగంగా రావణుని బొమ్మను మాజీ మంత్రి హరీష్‌రావు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్‌లో గత37 ఏళ్లుగా శక్తి సేవా సమితి యూత్ ఆధ్వర్యంలో, రంగదాంపల్లిలో హనుమాన్ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువత కలిసి తరతరాలుగా ఈ దసరా ఉత్సవాలను ఇంత అద్భుతంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. తెలంగాణ ఉద్యమమైనా, అభివృద్ధి అయినా రాష్ట్రంలో సిద్దిపేటకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఉద్యమానికైనా, అభివృద్ధి ప్రస్థానానికైనా కేరాఫ్ అడ్రస్ సిద్దిపేట గడ్డ అని కొనియాడారు. ఒకప్పుడు సిద్దిపేటకు రైలు రావాలి, గోదావరి జలాలు రావాలి, సిద్దిపేట జిల్లా కావాలి అనేది ఎన్నికల నినాదాలుగా, గోడల మీద రాతలుగా మాత్రమే ఉండేవని ఆ మూడు ప్రధాన కలలను నేడు సంపూర్ణంగా నిజం చేసుకున్నామన్నారు. నర్సాపూర్, రంగదాంపల్లి పక్కనుంచే నేడు చుక్ చుక్ రైలు పరుగులు తీస్తోందని. సుమారు రూ.400 కోట్లతో కరీంనగర్ వరకు రైల్వే ఎలక్ట్రిఫికేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో ఏడాది, రెండేళ్లలో ఎలక్ట్రిక్ రైళ్లు సిద్ధమై, సిద్దిపేటలోనే రైలెక్కి నేరుగా ఢిల్లీ, తిరుపతి వెళ్లే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని హరీశ్ రావు అన్నారు. రాష్ట్రమంతా కరువు, ఎల్ నినో అంటున్నా. సిద్దిపేటలో తాగునీటికి గానీ, సాగునీటికి గానీ ఎలాంటి ఇబ్బంది రాలేదు. ఎవరూ బిందె పట్టుకుని రోడ్డుపైకి రాలేదన్నారు.. నెత్తి మీద కుండలా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ నిర్మించుకోవడం వల్ల పట్టణంలోని ప్రతి ఇంటికీ రోజూ ఉదయాన్నే స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుతున్నాయన్నారు. గోదావరి జలాలు పారిన తర్వాత బీడుభూములన్నీ పచ్చటి మాగాణులుగా మారి, గత ఏడాది ఏకంగా 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవడం మన రైతుల, సిద్దిపేట ప్రజల గొప్పతనమన్నారు.. నేడు సిద్దిపేటలోనే సమీకృత కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్, సిద్దిపేట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) ఏర్పాటై అభివృద్ధిలో రాకెట్ వేగంతో ముందుకు సాగుతున్నామన్నారు. జిల్లా అయింది, గోదావరి జలాలు వచ్చాయి, రైలు వచ్చింది, విద్యాలయాల హబ్‌గా మారిం ది. ఇక సిద్దిపేటకు రావాల్సింది ఒక్క యూనివర్సిటీ మాత్రమే నన్నారు. మీ అందరి దీవెనలు, ఆశీస్సులతో త్వరలోనే ఆ యూనివర్సిటీని కూ డా సిద్దిపేటకు సాధించి తీరుతామని మాటిస్తున్నాను.

# రంగారెడ్డి జిల్లా మంగళపల్లిలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వల కలకలం!

- న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్‌లో 829 బస్తాలు.. లారీలో మరో 51 బస్తాలు గుర్తింపు
- కొనుగోళ్లు,సరఫరాపై విచారణ కోరుతూ ఆదిభట్ల పోలీసులకు సివిల్
- సప్లైస్,రెవిన్యూ అధికారుల ఫిర్యాదు



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్)ద్వారా పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ ఉంచుతున్నారనే ఆరోపణలు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లిలో వెలుగుచూశాయి. మంగళపల్లి పరిధిలోని న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్‌లో సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్,టాస్క్‌ఫోర్స్ అధికారులు ఈ నెల 20న తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన భారీ బియ్యం నిల్వలతో పాటు, అక్కడికి వచ్చిన లారీలో మరో 51 బస్తాల బియ్యాన్ని గుర్తించారు. బియ్యం కొనుగోళ్లు, సరఫరా, నిల్వలకు సంబంధించిన వివరాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**మిల్లులో 829 బస్తాలు.. లారీలో మరో 51బస్తాలు**

అధికారులు అక్టోబర్ 20న ఉదయం సుమారు 8.30 గంటలకు నిర్వహించిన తనిఖీల్లో న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్‌లో 50 కిలోల బరువున్న 677 బియ్యం బస్తాలు, 25 కిలోల బరువున్న మరో 101 బస్తాలను గుర్తించారు. మొత్తం మిల్లులో 778 బస్తాలు ఉండగా, అక్కడికి వచ్చిన టాటా లారీ (నంబర్ టిఎస్ 03యుబి 3399)లో 50 కిలోల బరువున్న మరో 51 బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో మిల్లులో, లారీలో కలిపి మొత్తం 829 బస్తాల బియ్యం ఉన్నట్లు అధికారులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

**బియ్యం నమూనాల్లో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్**

తనిఖీల సందర్భంగా బియ్యం నమూనాలను సేకరించి సాంకేతిక అధికారుల ద్వారా పరీక్షించగా, వాటిలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ (ఎఫ్ఆర్‌కె) ఉన్నట్లు నిర్ధారణ అయిందని సివిల్ సప్లైస్ అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బియ్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరి నుంచి కొనుగోలు చేశారు? వాటి సరఫరా, ని ల్వలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నా యా? అనే అంశాలపై విచారణ జరపాల్సిన అవసరం ఏర్పడింది.

**భారతి ఇండస్ట్రీస్ నుంచి కొనుగోళ్లు..?**

న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని గీతేష్ బన్సల్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం మోతే గ్రామ పరిధిలోని భారతి ఇండస్ట్రీస్ నుంచి బియ్యం కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కొనుగోళ్లకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించినట్లు వివరించారు. బియ్యం సరఫరాకు సంబంధించి ఫిర్యాదులో ప్రస్తావించిన శ్రీరా మ్ లోహియా, భారతి ఇండస్ట్రీస్ యజమాని కపర్తి నాగభూషణం తదితరుల పాత్రపై కూడా విచారణ జరపాలని కోరారు.

**చట్ట ఉల్లంఘన జరిగిందంటూ ఫిర్యాదు**

తెలంగాణ పీడిఎస్ రైస్ (కంట్రోల్) ఆర్డర్, 2016లోని క్లాజ్ 17(e) ఉల్లంఘన జరిగినట్లు ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లైస్ శాఖ ఫిర్యాదు చేసింది. రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లైస్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎన్.నర్సింహారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షురాలు పారిజాత



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి(డిసిసి)అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రాష్ట్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఇతర ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి,రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సిఎల్‌పి నాయకులు కుందూరు జానారెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిలను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, విజయాలు నింపాలని ఆకాంక్షిస్తూ ఆమె కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



**ప్రజాపక్షం/యాచారం :** యాచారం మండలానికి చేందిన పలువురు బిఅరేఎస్ పార్టీ మండల నాయకులు బుధవారం ఇబ్రహింపట్నం మాజీ శాసన సభ్యులు, బిఅర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఎలిమినేడు గ్రామంలోని అయన స్వగృహంలో కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి. మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డిలకు శాలువా కప్పి సన్మానించారు. ఈసంధర్భంగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు ఎప్పడు అందుబాటులో ఉంటు వారి సమ్యలను పరిష్కరించడంలో ముందుండి పని చేయాలన్నారు. వచ్చే గ్యాడ్యుయేట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయంకోసం కృషి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకోని పట్టభద్రులను ధరఖాస్తు చేయించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మాజీ ఎంఎల్ఎను కలిసిన వారిలో బిఅర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేశ్‌గౌడ్, నాయకులు ఖాజుమోహినుద్దిన్ బొల్లంపల్లి వేంకటేశ్, చిన్నతూండ్ల మాజీ సర్పంచ్ సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యాదయ్యను కలిసిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** దసరా పండుగను పురస్కరించుకుని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను శంకర్‌పల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శంకర్‌పల్లి పిఎసిఎస్ ఛైర్మన్ బొల్లారం వెంకట్‌రెడ్డి, మొకిలా పిఎసిఎస్ ఛైర్మన్ గౌండ్రా సత్యం, గోపులారం మాజీ సర్పంచ్ పొడువు శ్రీనివాస్, గోపులారం సర్పంచ్ తంగడపల్లి రవీందర్‌రెడ్డి, మొకిలా సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, వార్డు సభ్యులు తదితరులు ఎమ్మెల్యేను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

### మహారాజ్‌పేట్ జాయ్ ఫౌండేషన్ ఓల్డ్ ఏజ్ హోంలో వృద్ధులకు నూతన వస్త్రాల అందజేత



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 13వ వార్డు కౌన్సిలర్ చాకలి అశోక్, 11వ వార్డు కౌన్సిలర్ సమీయోద్దీన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మహారాజ్ పేటలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రలు, పండ్లు అందజేశారు. పార్టీలకతీతంగా అందరితో సోదరభావంతో మెలుగుతూ శంకర్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి నిత్యం శ్రమిస్తున్న సాత ప్రవీణ్ కుమార్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, పిఎసిఎస్ శంకర్‌పల్లి, మోకిల చైర్మన్లు బొల్లారం వెంకట్‌రెడ్డి, గ్రౌండ్ర సత్యం, మోకిల సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, కౌన్సిలర్లు ఎర్ర ఆనందరావు, గుండ గిరిజ శేఖర్, ప్రశాంత్, అఖిల యాది రెడ్డి, లలితా మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రజని శ్రీనివాస్, ఎండి మహమూద్, పీఏసీఎస్ డైరెక్టర్ లచ్చిరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రమౌళి, మాజీ సర్పంచ్లు నరేందర్ రెడ్డి, పొడవు శ్రీనివాస్, నాయకులు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

**ప్రజాపక్షం/సుల్తాన్‌బజార్:** డిమాండ్ల సాధనలో భాగంగా డిఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణలో రెగ్యులరైజేషన్ అమలు చేయాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులతో పాటు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగుల సమ్మె 9వ రోజుకు చేరింది. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు.

# పోలీస్ అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

### సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం.రమేశ్

### విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటాం





**ప్రజాపక్షం/రంగారెడ్డి :** దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తూ అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేశ్‌రెడ్డి అన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద సిపి నివాళులర్పించారు. పోలీస్‌ల గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్మారక స్థూపానికి పుష్పాంజలి ఘటించి దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీసుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడుతూ ప్రాణాలర్పించిన పది మంది సిఆర్‌పిఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు. యూనిఫాం ధరించడం గౌరవమైతే, ఆ యూనిఫాం గౌరవాన్ని కాపాడటం బాధ్యత అని, దేశం కోసం ప్రాణాలర్పించడం అత్యున్నత త్యాగమని సిపి అన్నారు. అమరుల ధైర్యం, దేశభక్తి ప్రతి పోలీసు అధికారికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. పోలీసు విధుల్లో క్రమశిక్షణ, అంకితభావం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. కొత్తగా పోలీసు బాధ్యతలు చేపట్టే వారికి అమరవీరుల సంస్మరణ దినోత్సవం స్ఫూర్తిని, నూతనోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తం గా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సుమారు 154 మంది పోలీసులకు సిపి జోహార్లు అర్పించారు. అమరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి త్యాగం కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పేర్కొన్నారు.

### అమరవీరుల కుటుంబాలకు సత్కారం

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులు ఫహీముద్దీన్, కె.హన్మంత్‌రెడ్డి, టి.ఈశ్వర్‌రావు కుటుంబ సభ్యులను సిపి డా.ఎం.రమేశ్ శాలువాలతో సత్కరించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అమరులైన పోలీసుల సేవలు ఎప్పటికీ మరువలేనివని చెప్పారు. అనంతరం అమరవీరుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అధికారులు, సిబ్బంది ఒక్కొక్కరుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

### పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సిపి డా.ఎం.రమేశ్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ శిబిరం ద్వారా రెడ్‌క్రాస్ సంస్థకు 87 యూనిట్లు, ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు 73 యూనిట్లు కలిపి మొత్తం 160 యూనిట్ల రక్తాన్ని అందించారు. కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ, కూకట్‌పల్లి డిసిపి రితీ రాజ్, క్రైమ్స్ డిసిపి పుష్పా, శేరిలింగంపల్లి డిసిపి చింతమనేని శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ డిసిపి కోటిరెడ్డి, ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజన, సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ డిసిపి సంజీవ్, ఇతర ఉన్నతాధికారులు, హెడ్ క్వార్టర్స్ సిబ్బంది,లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌రెడ్డికి శ్రేయోభిలాషుల శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/కార్వాన్:** చెడుపై మంచి సాధించిన విజయం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్సీ, కెసిఆర్ రాజకీయ సలహాదారులు శేరి సుభాష్‌రెడ్డిని వ్యవసాయ క్షేత్రంలో కార్వాన్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి కుటుంబ సమేతంగా దసరా పర్వదినంను పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత, రాబోయే కాలంలో జరుగబోయే రాజకీయ పరిణామాల మార్పులపై చర్చించడం జరిగిందన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, సిహెచ్ నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

### జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు హర్దీప్ సింగ్ గిల్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిఒటి మరుగుదొడ్లను పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని, కార్మికుల భద్రత, పని పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు హర్దీప్ సింగ్ గిల్ సూచించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, భద్రత, వేతనాల చెల్లింపు, బీమా సదుపాయాలు, నియామక విధానాలు, బిఒటి, మరుగుదొడ్ల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై హర్దీప్ సింగ్ గిల్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహ, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్, ఎఎంఒహెచ్‌లు వెంకటరమణ, రవి తదితర అధికారులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి పని పరిస్థితులు, భద్రతకు అవసరమైన చర్యలు, ఉద్యోగ సంబంధిత సంక్షేమ సదుపాయాల అమలుపై ప్రధానంగా చర్చించారు. వివిధ విభాగాలు, జోనల్ కార్యాలయాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడంతో పాటు, ఈ అంశాలపై నిరంతర పర్యవేక్షణ నిమ్మితం ఎంఎంసి ప్రధాన కార్యాలయంలో ఒక నోడల్ అధికారిని నియమించారు. కార్మికుల వేతనాలు, బీమా సదుపాయాలు, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సకాలంలో అందేలా చూడాలని, వారికి వర్తించే బీమా పాలసీలు, ఇతర సంక్షేమ ప్రయోజనాలను నిబంధనల ప్రకారం అమలు చేయాలని హర్దీప్ సింగ్ గిల్ సూచించారు.

### భారీ రద్దీ మధ్య

# రైల్వేల సమయపాలన మెరుగుదల

### 2025–26లో 77.43 శాతం..

### ప్రస్తుత ఏడాదిలో 77.11 శాతం రైళ్ల రాకపోకల్లో సమయపాలన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రయాణికుల రద్దీ భారీగా ఉన్నప్పటికీ రైళ్ల రాకపోకల్లో సమయపాలనను మెరుగుపరుస్తున్నామని భారతీయ రైల్వే వెల్లడించింది. మెరుగైన పర్యవేక్షణ, రైళ్ల సమయపట్టికల హేతుబద్ధీకరణ, నిర్వహణ చర్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన సేవలందిస్తున్నట్లు తెలిపింది. 2018–19లో 69.2 శాతంగా ఉన్న సమయపాలన 2025–26లో 77.43 శాతానికి చేరిందని, 2026–27 ప్రస్తుత ఏడాదిలో ఇప్పటివరకు 77.11 శాతంగా నమోదైందని పేర్కొంది. 2023–24లో 73.62 శాతంగా ఉన్న సమయపాలన గత మూడేళ్లలో 77 శాతానికి పైగా కొనసాగుతోందని రైల్వే వివరించింది. కొవిడ్ సమయంలో చాలా తక్కువ సంఖ్యలో రైళ్లు నడిచినందున అప్పట్లో నమోదైన అధిక సమయపాలన గణాంకాలను సాధారణ పరిస్థితులతో పోల్చడం సరికాదని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న గణాంకాలను సందర్భానికి భిన్నంగా చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొంది. సాధారణ రైలు సేవలు పునరుద్ధరించిన తర్వాత సమయపాలన క్రమంగా మెరుగుపడుతోందని రైల్వే వెల్లడించింది.



## టిఆర్ఎస్ పటిష్టతకు కృషి

### పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ధరణిరాణి

**ప్రజాపక్షం/సికింద్రాబాద్ :** పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ధరణిరాణి పేర్కొన్నారు. ఈమేరకు తెలంగాణ రక్షణ సేన హైద్రాబాద్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా సికిందరాబాద్‌కు చెందిన విద్యావేత్త కొంగరి ధరణిరాణి నియమిస్తూ టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ధరణి రాణి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేసి, పార్టీ కోసం కష్టపడి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలో టిఆర్ఎస్ జెండా ఎగుర వేస్తామని కొంగరి ధరణి ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా దసరా వేడుకలు





**ప్రజాపక్షం/సనత్‌నగర్/అమీర్‌పేట్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన పండుగ విజయదశమి అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సనత్‌నగర్, అమీర్‌పేట్ డివిజన్‌లలో నిర్వహించిన విజయదశమి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కొలన్ లక్ష్మి, కొలన్ బాల్‌రెడ్డి, సురేష్ గౌడ్, కొలన్ భూపాల్‌రెడ్డి, రాజేష్ ముదిరాజ్, భార్గవ్, ఇబ్రహీం, సత్యనారాయణ నాయుడు, ఆలయ ముఖ్యఅర్చకుడు పరాశరం రవీంద్రచార్యులు, నామన శేషకుమారి, ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ, కరుణాకర్‌రెడ్డి, కట్టా బలరాం, ఉత్తమ్‌సింగ్, గులాబ్ సింగ్, పీయూష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

**అమీర్‌పేట్ :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజ్యసభ సభ్యుడు పవన్ ఖేరా, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ దంపతులు నియోజకవర్గం పరిధిలోని వివిధ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బల్కంపేట్‌లోని ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం, ఏడు ఆలయాలను సందర్శించి, ఆయా ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయాల ఇఒలు వినోద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

**సికింద్రాబాద్ :** అంబానగర్‌లోని పోచమ్మ మైసమ్మ ఆలయంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ నేత, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సుల ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో అంబానగర్ అధ్యక్షుడు కొండ కిషోర్‌గౌడ్, ఉపాధ్యక్షులు మంద భవాని, మురళి, సముద్రాల యాదగిరి, దిండిగల శ్రీకాంత్, శ్రీను, సముద్రాల రాజు, మాజీ బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, శ్రీను, రాజు గౌడ్, వల్లపు మురళి, వైట్ల వెంకటాద్రి, ఆమంచ మార్కండేయ పాల్గొన్నారు.

**వెంగళరావునగర్:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా వేడుకలు జరుపుకుంటామని ఎఐసిసి జాతీయ కో ఆర్డినేటర్ డా.పివీ రవిశేఖర్‌రెడ్డి అన్నారు. దసరా సందర్భంగా రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోకి వచ్చే శ్రీరామ్‌నగర్‌లోని దుర్గాదేవి పోచమ్మ ఆలయం లో రవిశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ షమీ పూజ చేసి జమ్మి ఆకు ను బంగారంగా స్వీకరించే గొప్ప సంస్కృతి మనద న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి.వినోద్‌కుమార్, లింగమూర్తి, నాగరాజు, భరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు సంజీవ్, నర్సింగ్‌రావు, అశోక్, కన్నా తదితరులు పాల్గొన్నారు.







## అమరవీరుల సేవలు ఎప్పటికీ గుర్తుంటాయ్

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ప్రజల ప్రాణ,ఆస్తుల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు, సేవలు ఎన్నటికి మరువలేనివని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320సి జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీసులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పదిమంది సిఆర్‌పిఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఐ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసుల సేవలను గుర్తించి వారిని సన్మానించిన లయన్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఇన్‌స్పెక్టర్, చర్లపల్లి ఎస్‌హెచ్‌ఓ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వెంకన్న, సాయిలు, విజయ్, లయన్స్ క్లబ్ జిల్లా 320సి వైస్ గవర్నర్లు కమిటీ చైర్‌పర్సన్ లయన్ శేఖర్‌మోరే, జోన్ చైర్‌పర్సన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి,రూపారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌కు శ్రీనివాస్ గుప్తా దసరా శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/జవహర్ నగర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, బల్లి శ్రీనివాస్ గుప్తా, జవహర్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గజ్వెల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి దసరా (విజయదశమి) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్‌కు పూలమాలలు, శాలువాతో సత్కరించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి పిసిసి అధ్యక్షుల నాయకత్వంలో మరింతగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ డివిజన్‌క చెందినవంశ రాజ్ సత్యం, ముఖ్యాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలతో ఆత్మీయ భేటీ

### మాజీ సర్పంచ్ వేముల సంజీవగౌడ్



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్:** దసరా పండుగను పురస్కరించుకుని మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఆయనను కలుసుకుని ఆత్మీయంగా ముచ్చటించారు. పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో ఈ భేటీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మాజీ సర్పంచ్, ఘట్‌కేసర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్, కొండాపూర్ సీనియర్ నాయకుడు పార్టీ సురేందర్ రెడ్డి, పోచారం ఎనిమిదో డివిజన్ నాయకుడు సామల జయమోహన్ రెడ్డి పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా జరిగిన ఈ కలయిక ఆత్మీయతను చాటిచెప్పింది. పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు సంతోషంగా సమయాన్ని గడిపారు.



## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/దుండిగల్ :** గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గగిలాపూర్ కోతినార్ చెరువు వద్ద విధులు నిర్వహిస్తున్న హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ టీం యు. సుమంత్, కే.శీను మార్షల్, కే.సత్యసింగ్, హైడ్రా టీం సభ్యులు శవాన్ని వెలికి తీశారు. దుండిగల్ పోలీసులకు సంఘట స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓయో లాడ్జిలో యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఓయో రూమ్‌లో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాయుపురి రేణుకనగర్ కాలనీకి చెందిన అనుపట్ల కిరణ్(21)18వ తేదీన కమలా నగర్‌లోని ఆర్2 ఓయో లాడ్జిలో రూమ్ నంబర్ 401ను బుక్ చేసుకున్నాడు.19వ తేదీన ఉదయం గది శుభ్రం చేయడానికి క్లీనింగ్ బాయ్ తలుపులు తట్టగా ఎటువంటి స్పందన రాకపోవడంతో అనుమానం వచ్చి మాస్టర్ కీ సహాయంతో తలుపు తెరిచి చూడగా బూడిద, తెలుపు కర్టెన్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కిరణ్ రెండు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకుని తన ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు వారిని ఇంట్లోకి అనుమతించకపోవడంతో తన భార్యతో వేరే చోట ఆశ్రయం పొందాడు. ఇట్టి పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవద్దు



**ప్రజాపక్షం/వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్‌పి స్నేహమెహ్రా పర్యవేక్షణలో, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు దేశ భద్రతకు, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ పునాదిగా నిలిచాయన్నారు. కలెక్టర్ పోలీస్ అమరవీరుల కుటుంబాలకు సమాజం, ప్రభుత్వం నిరంతరం అండగా నిలవాలని, త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకూడదని అన్నారు. ఎస్‌పి మాట్లాడు తూ దేశ భద్రత ,ప్రజల రక్షణ శాంతిభద్రలతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేకుండా విధు లు నిర్వహించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవ డం మనందరి బాధ్యత అని



తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రాజేష్ మీనా, డీఎస్‌పి అంజయ్య, జానకయ్య, యాద య్య, శ్రీనివాస్, వీరేశ్, సిబ్బంది పాల్గొ న్నారు.

**ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**కొడంగల్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా ఎస్‌పి స్నేహమెహ్రా, శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెలిప్యాడ్, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్యసేవలు, విద్యుత్ సరఫర తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడ కూడా లోటుపాట్లు జరుగకుండా చూడాలని ఆదేశించారు.

## అలియాబాద్ మున్సిపల్‌లో ఘనంగా శమీ పూజలు





**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అలియాబాద్ మున్సిపాలిటిలో విజయదశమి పండగ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమతం శిరీషా కృష్ణారెడ్డి ఆద్వర్యంలో గ్రామంలోని ఆలయం నుంచి జమ్మి మండపం వరకు గ్రామస్థులు ఊరేగింపుగా వెళ్లి వేద పండితుల సమక్షంలో శమి పూజలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ శిరీషా కృష్ణారెడ్డి గ్రామస్థులందరికి పేరుపేరునా దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన రావణ దహనంలో మున్సిపల్ చైర్మన్ పాల్గొని రావణాసూరిడిని బాణంతో సంధించి దహనం చేశారు. ఈ సందర్భంగా ఒకరికోకరు ఆలింగనం చేసుకుంటు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గూదె వెంకటేష్, గాదె వెంకటేష్, మౌనిక దినేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రావణదహనం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట డివిజన్ దేవరయాంజాల్ గ్రామంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ నడిబొడ్డున జెండా ఆవిష్కరించి పాల పిట్టను వీక్షించిన అనంతరం గ్రామంలోని శివాలయం, పోచమ్మ ఆలయం, వీర హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీర హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న మైదానంలో దాతల సహకారంతో రావణాసురుడి దహన కార్యక్రమాన్ని దాతల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు సహకారం అందించగా అవసరమైన లైటింగ్, ఇతర ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది సమకూర్చగా అందరి సహకారంతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, అల్వాల్ సోసైటి మాజి డైరక్టర్ సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లావణ్య శంకర్‌గౌడ్, గోల్డ్ శ్రీనివాస్, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌లు, జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్‌వై అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## వేం నరేందర్ రెడ్డికి డా.సత్యం శ్రీరంగం దసరా శుభాకాంక్షలు

**ప్రజాపక్షం / కూకట్‌పల్లి :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి దంపతులను పిసిసి సభ్యులు, టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కుటుంబం సమేతంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలబొకె అందజేసి, శాలువాతో సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని డా. సత్యం శ్రీరంగం ఆకాంక్షించా రు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని కోరుకున్నారు.



## కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘనంగా సత్కారం

### మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు (డిసిసి)కి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం విజయదశమి పండగను పురస్కరించుకుని డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మాజీ జడ్పిటిసి సాయిపేట శ్రీనివాస్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామిడి శశిధర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఎల్లం పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్‌ఎస్‌ఎల్‌పి విప్ కెపి వివేకానంద పుట్టినరోజు వేడుకలు

### గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటిన వివేకానంద

### ఎమ్మెల్యే వివేకానందకి కెటిఆర్ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రజల మనిషిగా, కార్యకర్తల మధ్యలో బిఆర్‌ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పేట్ బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్‌ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్‌లు, మాజీ కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివేకానందని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలిపారు. భారీ ఎత్తున కార్యకర్తలు గజమాలలతో ర్యాలీగా తరలివచ్చిఅభిమానాన్ని చాటుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా కెపి వివేకానంద క్యాంపు కార్యాలయ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ తన జీవితమంతా ప్రజా సేవకు అర్పిస్తానని, తనపై ఈ స్థాయిలో అభిమానాన్ని చాటుతున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు కృతజ్ఞతలను తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే తన బాధ్యత అని అన్నారు. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వారికి అండగా వారి సమస్యలను పరిష్కరించడమే నా కర్తవ్యమని, బిఆర్‌ఎస్ పార్టీ పటిష్టత కు మరింతగా పాటుపడతానని పేర్కొన్నారు.

**కెటిఆర్‌ని కలిసిన ఎమ్మెల్యే కెపి వివేకానంద...**

బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుని బుధవారం బిఆర్‌ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద కలిశారు.వివేకానంద పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని కెటిఆర్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కెటిఆర్ వివేకానందని



శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాసరకు వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

**ప్రజాపక్షం/చర్లపల్లి:** బాసర దర్శనానికి వెళ్లి వచ్చేసరికి ఓ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏఎస్‌రావు నగర్ రుక్మిణి నగర్‌లో నివాసముండే మదన్‌రాజ్(47) 19వ తేదీన బాసర పుణ్యక్షేత్రం దర్శనానికి వెళ్లారు. మంగళవారం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉండడం, బీరువా తెరిచి ఉండడాన్ని గమనించారు. బీరువాలో వస్తువుల ను చూడగా సుమారు 371.5 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేశారు. డిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్:** ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం భావోద్వేగ వాతావరణంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఘట్‌కేసర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి. కిరణ్ అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించారు. ఆ క్షణాలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించాయి. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పి.కిరణ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయని అమరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగనిరతి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, వారి బాధ్యతాయుతంగా నిబద్ధతతో సేవలందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్, సహాయ ఉప ఇన్‌స్పెక్టర్లు, ప్రధాన కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఇతర సిబ్బంది పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.



## ఈటల రాజేందర్‌ను కలిసిన ఏనుగు సుదర్శన్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌ను మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి, మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డితో కలిసి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలచే దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని, సానుకూల ఆలోచనలను నింపాలని పేర్కొన్నారు. పండుగ వేళ జరిగిన ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర మోహన్ రెడ్డి, నాయకులు మచ్చేందర్ రెడ్డి, మహేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.




## తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయం

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్ 1లో నూతనంగా ఏర్పాటు చేసిన డామా గ్యాస్ట్రో క్లీనిక్‌ను ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించాలనే లక్ష్యంతో డాక్టర్ నారాయణరావు డామా గ్యాస్ట్రో క్లీనిక్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఇటువంటి వైద్య కేంద్రాల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్నికి ప్రాధాన్యతనిస్తూ వైద్య సేవలను అందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ నారాయణరావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, బిఎన్ రణదీప్, దాసరి వెంకట్, వైద్య సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## అన్నదానం చేసిన దాతకు సన్మానం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయదశమిని ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రులు సందర్భంగా భవాని మాలధారణ చేసిన స్వాములు, భక్తులకు రుద్రగోని వెంకటేష్‌గౌడ్ తొమ్మిది రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్‌గౌడ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జె.సత్తిరెడ్డి, ఆర్.రాంచందర్‌గౌడ్, పల్లె వెంకట్‌రెడ్డి,కె నర్సింగ్,డి నాథం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు దసరా పండుగ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/దుండిగల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. దసరా పండుగ పర్వదిన సందర్భంగా శాలువాలతో సత్కరించి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఫ్రాన్స్ అల్లర్లపై ట్రంప్ నిరాధార ఆరోపణ



**పారిస్ :** ఫ్రాన్స్‌లో జరుగుతున్న అల్లర్లకు ముస్లిం వలసదారులే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ మరో సారి వ్యాఖ్యానించారు. అయితే, ఆయన గానీ, రిపబ్లికన్ పార్టీకి చెందిన ఇతర నేతలు గానీ చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి నిర్ధారిత ఆధారాలు లేవు. అమెరికాలో మధ్యంతర కాంగ్రెస్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో యూరప్‌లోని సామాజిక అశాంతిని రాజకీయంగా ఉపయోగించుకునేందుకు వారు ఈ ఆరోపణలు చేస్తున్నారని అసోసియేటెడ్ ప్రెస్ (ఎపి) వాస్తవ పరిశీలన కథనం పేర్కొంది. ఇందులో పేర్కొన్న వివరాలను అనుసరించి, ఫ్రాన్స్‌లో అధిక జీవన వ్యయాలు, పాఠశాలలకు నిధుల కొరతపై విద్యార్థుల ఆందోళనలకు మద్దతుగా దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనలు ప్రారంభమయ్యాయి.

అయితే, వారాంతంలో కొన్ని ప్రాంతాల్లో అవి హింసాత్మకంగా మారాయి. ముసుగులు ధరించిన కొందరు విధ్వంసానికి పాల్పడటంతో పోలీసులతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఇటలీలోని మిలాన్లోనూ అల్లర్లు, దుకాణాల దోపిడీలు, ఆస్తుల దహనం జరిగాయి. కాగా, ఈ ఘటనలకు ముస్లిం వలసదారులే ప్రధాన కారణమని ట్రంప్ ఆరోపించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సరిహద్దులను మూసివేసి, పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని సూచించారు. అయితే, ఫ్రాన్స్‌లో అల్లర్లకు వలసదారులే కారణమని ఆ దేశ అధికారులు గానీ, పోలీసులు గానీ నిర్ధారించలేదు. ట్రంప్ కూడా తన ఆరోపణలకు మద్దతుగా ఎలాంటి నిర్ధారిత ఆధారాలను చూపలేదు. ఫ్రాన్స్‌లో మతపరమైన ప్రార్థనా స్థలాలపై దాడులు జరిగాయని, మత విద్వేషమే హింసకు కారణమని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ, హింసకు మతంతో ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు ఆధారాలు లేవని ఎపి కథనం స్పష్టం చేసింది. పారిస్‌లోని ఒక యూదుల ప్రార్థనా మందిరం దెబ్బతిన్న ఘటన దొంగతనానికి సంబంధించినదై ఉండవచ్చని యూదు సమాజ భద్రతా సంస్థ తెలిపింది. దుకాణాలపై దాడులు వాటి యజమానుల మతపరమైన గుర్తింపు కారణంగా జరిగినట్లు కూడా ఆధారాలు లేవని పేర్కొంది. ఫ్రాన్స్‌లోని వామపక్ష తీవ్రవాదులు కొన్ని హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నట్లు అధికారులు గుర్తించినప్పటికీ, అల్లర్లకు వారే పూర్తిగా బాధ్యులని చెప్పలేమని నిపుణులు అభిప్రాయపడ్డారు. దోపిడీలకు పాల్పడినవారిలో, అల్లర్లను అవకాశంగా ఉపయోగించుకున్న నేరస్థులు కూడా ఉన్నారని విశ్లేషించారు. ఈ నేపథ్యంలో, ఫ్రాన్స్ అల్లర్లకు ముస్లిం వలసదారులే కారణమని ట్రంప్ చేస్తున్న ఆరోపణలకు నిర్ధారిత ఆధారాలు లేవు. వాస్తవాలను పక్కనపెట్టి మతం, వలసల అంశాలను హింసతో ముడిపెట్టడం ప్రజల్లో అపోహలను పెంచే ప్రమాదం ఉందని ఎపి పరిశీలాత్మక వ్యాసం స్పష్టం చేస్తోంది.

## అల్బేనియాలో కొనసాగుతున్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు



**తిరానా :** అల్బేనియా రాజధాని తిరానాలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు వరుసగా ఎనిమిదో రోజు కూడా హింసాత్మకంగానే కొనసాగాయి. నిరసనకారులను చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి, వాటర్ కేనన్లను ఉపయోగించారు. ట్యూషన్ ఫీజులు తగ్గించాలని, విద్యారంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని, విద్యా వ్యవస్థలో అవినీతిని అరికట్టాలని కోరుతూ పాఠశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులు ఆందోళనలో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ప్రధాని ఈడి రమా రాజీనామా చేయాలంటూ సాగుతున్న విస్తృత ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమానికి వారు మద్దతు పలికారు. నిరసనకారులు పోలీసులపై రాళ్లు, మంటలు రేపే వస్తువులు, బాణసంచా విసరగా, పోలీసులు లాఠీలు, బాష్పవాయువు, వాటర్ కేనన్లతో స్పందించారు.

పెరుగుతున్న ఇంధన ధరలు, విద్యా వ్యవస్థలో సమస్యలు, ప్రజాసేవల క్షీణత, గృహ సంక్షోభం వంటి అంశాల కారణంగా యూరప్‌లోని పలు దేశాల్లో నిరసనల జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ప్రజల జీవన వ్యయం, గృహ వసతి, భవిష్యత్తుపై ఆందోళనలు వాస్తవమైనవేనని అంగీకరించిన ప్రధాని రమా, నిరసనల్లో హింసకు పాల్పడేవారు ప్రజల సమంజసమైన ఆందోళనలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.



## ఉక్రేన్ యుద్ధంపై పుతిన్‌తో ట్రంప్ రాయబారి విట్కాఫ్ చర్చలు

**మాస్కో :** ఉక్రేన్‌పై రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా, అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ బుధవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో చర్చలు జరిపారు. అమెరికా, రష్యా, ఉక్రేన్ మధ్య త్రైపాక్షిక చర్చలను తిరిగి ప్రారంభించి, శాంతి ఒప్పందానికి సంబంధించిన తదుపరి చర్యలపై సాంకేతిక బృందాలు చర్చించే అవకాశాన్ని పరిశీలించనున్నట్లు విట్కాఫ్ తెలిపారు. యుద్ధాన్ని ముగించేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను పుతిన్ ప్రశంసించారు. విట్కాఫ్ అంతకుముందు నార్వే రాజధాని ఓస్లోలో ఉక్రేన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతోపాటు, పలువురు యూరోపియన్ నేతలతో సమావేశమయ్యారు. ఆ చర్చల్లో కొంత పురోగతి కనిపించిందని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. అయితే, శాంతి ఒప్పందానికి సంబంధించి రష్యా, ఉక్రేన్ మధ్య ఇంకా తీవ్ర విభేదాలున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు కనీస చర్యగా రష్యా, ఉక్రెన్‌లో పోరాటాన్ని నిలిపివేసి ప్రస్తుత ఘర్షణను స్తంభింపజేయాలని జెలెన్‌స్కీ అంటున్నారు. ఆక్రమిత భూభాగాల భవిష్యత్తు, ఉక్రేన్‌కు భద్రతా హామీలు, యుద్ధానంతర పునర్నిర్మాణం, కాల్పుల విరమణ అంశాలు చర్చల్లో కీలకంగా ఉన్నాయని తెలిపారు. మరోవైపు, రష్యాతో ఒప్పందానికి రావాలని జెలెన్‌స్కీపై ట్రంప్ ఒత్తిడి పెంచారు. ఉక్రెన్‌కు అమెరికా ఎంతో సహాయం చేసినప్పటికీ ప్రతిఫలంగా ఏమీ పొందలేదని వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదరకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, రష్యా దాడుల్లో కీవ్‌లో ముగ్గురు, ఖార్కివ్ సమీపంలో ఇద్దరు మరణించగా, పలువురు గాయపడ్డారని ఉక్రేన్ అధికారులు తెలిపారు. మరోవైపు, రష్యాపై ఉక్రేన్ డ్రోన్ దాడులు కొనసాగుతున్నాయి. దీంతో శాంతి చర్చలు సాగుతున్నప్పటికీ యుద్ధ క్షేత్రంలో దాడులు ఆగడం లేదు.

## తైజ్ నగరంపై హౌతీ తిరుగుబాటుదారుల దాడి

### పౌరుల ప్రాణాలకు ప్రమాదమని ఐక్యరాజ్య సమితి ఆందోళన

**తైజ్ (యెమెన్) :** యెమెన్‌లోని మూడో అతిపెద్ద నగరం తైజ్‌లో ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు దాడి చేశారు. నివాస ప్రాంతంపై దాడి కొనసాగడంతో, ఇద్దరు టీనేజీ బాలికలు మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. నగరాన్ని హౌతీ లు చుట్టుముట్టి, సరఫరా మార్గాలను దిగ్బంధించడంతో పౌరులు తీవ్ర ప్రమాదంలో ఉన్నారని, వారి ప్రాణాలకు హాని పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ముట్టడి కారణంగా నగర ప్రజలకు ఆహారం, ఇతర నిత్యావసర వస్తువులు అందడం కష్టమవుతోంది. ధరలు పెరగడంతో మానవతా సంక్షోభం తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఐక్యరాజ్య సమితి హెచ్చరించింది. సోమవారం హౌతీలు ప్రభుత్వ సైనిక శిబిరంపై జరిపిన దాడిలో 73 మంది సైనిక శిక్షణార్థులు మరణించినట్లు యెమెన్ ప్రభుత్వ అధికారి తెలిపారు. జులైలో సనా అంతర్జాతీయ విమానాశ్రయంపై ప్రభుత్వ దళాలు, సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ బలగాలు వైమానిక దాడులు జరపడంతో 2022లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం దెబ్బతింది. అప్పటి నుంచి ఘర్షణలు తీవ్ర రూపం దాల్చాయి. తైజ్ నగరంలోకి మానవతా సాయం వెంటనే చేరేలా అనుమతించాలని, బయటకు వెళ్లాలనుకునే పౌరులకు సురక్షిత మార్గం కల్పించాలని ఐక్యరాజ్య సమితి కోరింది. జనావాసాల్లో పౌరులకు హాని కలిగించే పేలుడు ఆయుధాలను ఉపయోగించవద్దని హౌతీ లను, ప్రభుత్వ బలగాలను కోరింది.

## గ్రీస్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల నిరసన



**ఏథెన్స్ :** జీవన వ్యయాలు పెరగడం, విద్యార్థులకు అందుబాటు ధరల్లో వసతి సౌకర్యం లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు దిగజారడాన్ని నిరసిస్తూ గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో బుధవారం వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శన నిర్వహించారు. విద్యారంగానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏథెన్స్‌తోపాటు, ఉత్తరాన ఉన్న థెస్సలొనికి, పశ్చిమాన పట్రాస్ తదితర నగరాల్లోనూ ఇదే తరహా నిరసనలు జరిగాయి. ఇంధన ధరల పెరుగుదలతో పాటు విద్యార్థుల అద్దె ఖర్చులు భరించలేని స్థాయికి చేరడం ఆందోళనలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. విద్యార్థులకు నెలకు 120 యూరోల అద్దె సాయం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, అది సగం అద్దెకు కూడా సరిపోవడం లేదని విద్యార్థులు విమర్శించారు. నిరసనల నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ఉపాధ్యాయులు బుధవారం సమ్మెకు పిలుపునిచ్చారు. కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయని, పాఠశాలల పరిస్థితులు ఏటేటా దిగజారుతున్నాయని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐరోపాలోని పలు దేశాల్లోనూ జీవన వ్యయాల పెరుగుదలపై నిరసనలు కొనసాగుతున్నాయి.

## తుర్కియేతో ఒప్పందానికి లిబియా పార్లమెంటు ఆమోదం

**కైరో :** తుర్కియేతో కుదిరిన సముద్ర సరిహద్దుల ఒప్పందానికి లిబియా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీంతో తూర్పు మధ్యధరా సముద్రంలోని సముద్ర జలాలపై హక్కుల విషయంలో గ్రీస్, ఈజిప్ట్, సైప్రస్‌లతో లిబియా వివాదం మళ్లీ తీవ్రతరం కానుంది. ఈ ఒప్పందం తమ ద్వీపాల సముద్ర హక్కులను విస్మరిస్తోందని గ్రీస్ పేర్కొంటూ, పార్లమెంట్ నిర్ణయాన్ని తిరస్కరించింది. సైప్రస్ కూడా ఒప్పందాన్ని చట్టవిరుద్ధమని అభివర్ణించింది. మధ్యధరా సముద్రంలో సహజవాయు నిక్షేపాల కారణంగా ఈ ప్రాంతంలో సముద్రాధికారాలపై పోటీ పెరిగింది. తుర్కియేతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్న లిబియా తూర్పు, పశ్చిమ రాజకీయ వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. అయితే, యూరోపియన్ యూనియన్ ఈ ఒప్పందం ఇతర దేశాల హక్కులను ఉల్లంఘిస్తోందని గతంలో అభ్యంతరం తెలిపింది. ఈ పరిణామం ప్రాంతీయ దౌత్య సంబంధాలు, సముద్ర వనరులపై పోటీని మరింత సంక్లిష్టం చేసే అవకాశం ఉంది.

## సైబర్ దాడి

(4వ పేజీ తరువాయి)

సమాచారం అందినట్లు పేర్కొంది. ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన బ్యాంకు డార్క్‌వెబ్‌లో గుర్తించిన సుమారు 3,75,000 రికార్డులను ప్రాథమికంగా పరిశీలించింది. వాటిలో వ్యక్తిగత గుర్తింపు సమాచారం ఉన్న 3,897 మంది ఖాతాదారుల రికార్డులను గుర్తించినట్లు తెలిపింది. బహిర్గతమైన సమాచారంలో కస్టమర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీలు, ఈమెయిల్ చిరునామాలు, నివాస చిరునామాలు ఉన్నట్లు ఎస్‌బిఐ వెల్లడించింది. వీటితో పాటు బ్రాంచ్ వివరాలు, కస్టమర్ ఇన్ఫర్మేషన్ ఫైల్ ఐడెంటిఫైయర్లు, లీడ్ ఐడిలు, రుణాలకు సంబంధించిన రికార్డులు, ఇతర ఫైళ్లకు సంబంధించిన మెటాడేటా కూడా ఉన్నట్లు సమాచారం. అయితే ఈ డేటా మొత్తం ఎంతవరకు ప్రామాణికమైనది, దాని పరిధి ఎంత అనే విషయాలను నిర్ధారించాల్సి ఉందని బ్యాంకు తెలిపింది.

**దర్యాప్తు ప్రారంభించిన ఎస్‌బిఐ :** డేటా లీక్ అనుమానాలపై ఎస్‌బిఐ వెంటనే స్పందించింది. సైబర్ ఘటనలను ఎదుర్కొనేందుకు, వాటి ప్రభావాన్ని నియంత్రించేందుకు రూపొందించిన ప్రోటోకాల్స్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. బహిర్గతమైన డేటా మూలం ఏమిటి? అది ఎలా బయటకు వెళ్లింది? దాని వల్ల ఖాతాదారులకు, బ్యాంకుకు ఎలాంటి ముప్పు పొంచి ఉంది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు వెల్లడించింది. ఈ వ్యవహారంపై స్వతంత్రంగా అంచనా వేసి, దర్యాప్తు చేసేందుకు సెర్ట్‌ఇన్ ప్యానెల్‌లోని సైబర్ సెక్యూరిటీ సంస్థను నియమించినట్లు ఎస్‌బిఐ తెలిపింది. డేటా ప్రామాణికత, సంపూర్ణతను నిర్ధారించడంతో పాటు లీక్‌కు కారణమైన పరిస్థితులను గుర్తించడంపై దృష్టి సారించినట్లు పేర్కొంది. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో అవసరమైన నివారణ, నిరోధక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించింది. ఈ ఘటన వల్ల బ్యాంకు ప్రధాన కార్యకలాపాలు, ఆర్థిక పనితీరు, వ్యాపార కొనసాగింపుపై గణనీయమైన ప్రభావం పడలేదని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. బ్యాంకింగ్ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపింది. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, వర్తించే నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

## అభివృద్ధి వేగవంతం

(4వ పేజీ తరువాయి)

అమరవీరుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా పెంచిందని రేవంత్‌రెడ్డి వివరించారు. గతంలో కానిస్టేబుళ్లకు రూ.40 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.కోటికి పెంచామని తెలిపారు. హెడ్ కానిస్టేబుళ్లు, ఎఎస్ఐలకు రూ.45 లక్షల నుంచి కోటి రూపాయలకు, ఎస్ఐలకు రూ.45 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు, ఇన్‌స్పెక్టర్లకు రూ.50 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెంచినట్లు వెల్లడించారు. డిఎస్‌పి, అదనపు ఎస్పీ స్థాయి అధికారులకు రూ.50 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.1.50కోట్లకు, ఎఎస్‌పి, ఐఎస్ అధికారులకు రూ.కోటిగా ఉన్న పరిహారాన్ని రూ.2 కోట్లకు పెంచామని చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయే హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నామని, దానిని రూ.10 లక్షలకు పెంచాలని డిజిపి ఆదేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డిఎస్‌పిలను నియమించామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారికి ఉపాధి కల్పించడంతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించే చర్యలు చేపట్టామని వివరించారు. అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని

ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**కొత్త నేరాలను ఎదుర్కొనేందుకు నైపుణ్యాలు పెంచుకోవాలి : డిజిపి సి.వి.ఆనంద్**

పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడి, అభివృద్ధి సాధ్యమవుతోందని డిజిపి సి.వి. ఆనంద్ అన్నారు. కొత్త తరహా నేరాలను ఎదుర్కొనేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, ప్రజలకు నిజాయతీతో సేవలందించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసులకు నివాళులర్పించారు.

నక్సలిజం, మావోయిజం, తీవ్రవాదాన్ని ఎదుర్కొనే క్రమంలో వందలాది మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని డిజిపి గుర్తుచేశారు. పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో ప్రస్తుతం 350 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. మంచిరేవులలో శాశ్వత క్యాంపస్ పూర్తయితే 720 మందికి విద్య అందించవచ్చన్నారు.

## కళా ప్రదర్శనలు

(4వ పేజీ తరువాయి)

సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శులు హరిచందన, శశాంక, ముకుంద్ రెడ్డి, అజిత్ రెడ్డి, సిఎం కార్యాలయ సిపిఆర్‌ఓ మల్సూర్, డిజిటల్ విభాగం డైరెక్టర్ క్రరీ శ్రీరామ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమలు చేయండి

(4వ పేజీ తరువాయి)

ఆ సీట్లలో మూడింట ఒక వంతును కేటాయించవచ్చు. మిమ్మల్ని ఆపుతున్నది ఏమిటి?' అని ఆయన ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ఈ చట్టానికి మద్దతు ఇచ్చిందని నొక్కి చెబుతూ, ప్రతిపక్షాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రభుత్వం ఈ విషయాన్ని వాడుకుంటోందని ఖర్గే ఆరోపించారు. సెప్టెంబరు 2023 లో జరిగిన ప్రత్యేక పార్లమెంటరీ సమావేశంలో ఆమోదించబడిన నారీ శక్తి వందన అధినియమ్, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, ఢిల్లీ అసెంబ్లీలో మహిళలకు 33 శాతం సీట్లను రిజర్వు చేయడానికి రాజ్యాంగాన్ని సవరించింది. ఖర్గే మాట్లాడుతూ 'ఇది పూర్తిగా ఇతరులను అప్రతిష్టపాలు చేయడానికి, ప్రతిపక్షాన్ని కించపరచడానికి పన్నిన కుట్ర. మేమే గనక దీనిని వ్యతిరేకించాలనుకుంటే, ఈ చట్టాన్ని ఇంతకు ముందే ఎందుకు ఆమోదించడానికి ప్రయత్నించేవాళ్ళం? ఇది ప్రధాని మోదీ ఎత్తుగడలలో మరొకటి మాత్రమే. ఆయన ప్రజలను అబద్ధాలతో మోసం చేస్తూ ఈ అజెండాను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు' అని మండిపడ్డారు. అక్టోబరు 16 న ఖర్గే... ప్రధాన మంత్రి మోదీకి నాల్గవ లేఖ పంపారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలను ఖరారు చేసి పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందే వాటిపై చర్చించడానికి తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

**సీఈసీ జ్ఞానేశ్‌ను తొలగించాలి**

ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పిస్తున్న 2023 చట్టాన్ని రద్దు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈసీ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, బ్యాలెట్ పేపర్లను తిరిగి ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. 'మీరు రాజ్యాంగానికి అతీతులా?' అని ఖర్గే ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లను జవాబుదారీతనం నుంచి ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. 'వారికి రక్షణ కల్పించడానికి మీరు తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయండి' అని డిమాండ్ చేశారు.

**మణిపూర్‌లో హింసాకాండకు బాధ్యత ఎవరు వహిస్తారు?**

మణిపూర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండ నేపథ్యంలో బీజేపీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ సరిహద్దు రాష్ట్రంలో కొనసాగుతున్న రక్తపాతం, శాంతిభద్రతలను కాపాడటంలో, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, జాతీయ భద్రతను పరిరక్షించడంలో బీజేపీ విఫలమైందనడానికి ఒక తీవ్రమైన నిదర్శనమని పేర్కొంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం 'ఎక్స్' వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా కు మూడు ప్రశ్నలు సంధించారు. వారు చర్యలు తీసుకునే ముందు ఇంకెన్ని అమాయక ప్రాణాలు కోల్పోవాలని ప్రశ్నించారు. 'బీజేపీ అసమర్థత వల్ల మణిపూర్ మళ్లీ రక్తసిక్తమవుతోంది! ఇటీవల జరిగిన హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడం తీవ్రంగా ఖండనీయం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి' అని ఆయన పేర్కొన్నారు. మే 2023 నుంచి ఇప్పటివరకు 300 కు పైగా అవల్యమైన ప్రాణాలు కోల్పోగా, 24,530 మంది దయనీయ పరిస్థితుల్లో సహాయక శిబిరాల్లో ఉండవలసి వస్తోందని ఆయన తెలిపారు. ఈ సుదీర్ఘ విషాదం వల్ల మహిళలు, పిల్లలు, బలహీన కుటుంబాలు తీవ్రంగా నష్టపోతూనే ఉన్నాయని ఖర్గే అన్నారు. 'రాష్ట్రపతి పాలన విధించడం నుంచి ముఖ్యమంత్రిని మార్చి, తమ సొంత ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేసుకోవడం వరకు బీజేపీ చేసిన రాజకీయ కుతంత్రాలు ఏమాత్రం శాంతిని తీసుకురాలేదు. హింస చెలరేగిన తర్వాత దాదాపు 29 నెలల పాటు మణిపూర్‌లో అడుగుపెట్టని ప్రధాని మోదీ, పార్లమెంటులో తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు' అని ఖర్గే పేర్కొన్నారు.

## ఎల్లూరుకు నీరు

(4వ పేజీ తరువాయి)

నీటిని ముందుకు తీసుకెళ్లండంటూ బిఆర్‌ఎస్ నేతలకు జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపంలోని మిషన్ భగీరథ అదనంగా 'రా' వాటర్ పంపింగ్ సిస్టంను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. మిషన్ భగీరథ, పిఆర్‌ఎల్‌ఐ, ఎంజికెఎల్‌ఐ ప్రాజెక్టుల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. పిఆర్‌ఎల్‌ఐ అంజనగిరి రిజర్వాయర్ నుంచి ఎల్లూరు సమీపంలోని ఎంజికెఎల్‌ఐ ఎల్లూరు రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజికెఎల్‌ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నామని, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట నియెజకవర్గాలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని ఆయన అన్నారు. 'ఎల్లూరు జలాశయానికి నీరు విడుదల చేశాం. వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజికెఎల్‌ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం. కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట్ నియెజకవర్గాలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తున్నాం. బిఆర్‌ఎస్ నేతలు లేనిపోని అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు' అని జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. 'నీటిని ముందుకు తీసుకెళ్లండి, 10 ఏళ్లు నిర్లక్ష్యంగా ఉండి ఇప్పుడు తెలివిలేని మాటలు మాట్లాడుతున్నారని బిఆర్‌ఎస్ నేతలపై మంత్రి జూపల్లి కృష్ణారావు విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక పనులు ప్రారంభించామని, ఇంకా మూడు నాలుగు నెలలో పనులు పూర్తి అవుతాయని ఆయన స్పష్టం చేశారు. లేనిపోని అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన కాలువ పనులు తమ ప్రభుత్వం వచ్చాకనే ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన ప్రజలకు రైతులకు నీటి కష్టాలు వచ్చాయని ఆరోపించారు.

## తుది జాబితా వాయిదా

(4వ పేజీ తరువాయి)

వర్తిస్తాయని సుప్రీం స్పష్టం చేసింది. నామినేషన్లకు అవకాశం కల్పిస్తే కలెక్టర్ వద్ద కూడా దాఖలు చేసేలా పరిశీలించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలపై తీసుకున్న చర్యలపై ఎస్ఈసీ ఈనెల 27న నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వాస్తవానికి ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల తుది జాబితాను అక్టోబరు 21 న ప్రచురించాల్సి ఉంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 19చోట్ల తమను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సుమారు 100 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తమ అభ్యర్థులలో అనేక మంది నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని వైసీపీ ప్రాథమికంగా నిరూపించుకుందని వ్యాఖ్యానించిన ధర్మాసనం...నామినేషన్లు దాఖలు చేయకుండా నిరోధించారంటూ వైఎస్సార్‌సీపీ, ఇతర అభ్యర్థులు చేసిన ఫిర్యాదులను పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. పోటీ చేస్తున్న అభ్యర్థులకు, ఎన్నికల కార్యాలయాలకు తగిన భద్రత కల్పించాలని రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే విషయంలో వైసీపీ, ఇతర అభ్యర్థుల మనసుల్లో ఉన్న ఎలాంటి అపోహలనైనా తొలగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వైసీపీ తరఫున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపించారు. వైసీపీకి చెందిన దాదాపు వడింట రెండు వంతుల మంది అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ధర్మాసనానికి తెలిపారు. వాహనాలను తగలబెట్టడం, ఒక ఎంపీ సిబ్బందిపై దాడి చేయడం, నామినేషన్ పత్రాలను చించివేయడం వంటి హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. 'ఈ వీడియో క్లిప్పింగ్‌లను నేను మీ గౌరవనీయ న్యాయవర్తులకు చూపించాలనుకుంటున్నాను' అని సింగ్ అన్నారు. అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారని, పూర్తి చేసిన నామినేషన్ పత్రాలను ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. దీని కారణంగా గణనీయమైన సంఖ్యలో నియోజకవర్గాలలో అధికార పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందని సింగ్ వాదించారు. కాగా, ఈ ఆరోపణలను పరిశీలించి, హింస కారణంగా అభ్యర్థులు తమ పత్రాలను దాఖలు చేయలేకపోయిన ప్రాంతాల్లో నామినేషన్ల గడువును పొడిగించాలా వద్దా అని నిర్ణయించాలని ధర్మాసనం ఎస్ఈసీని ఆదేశించింది. ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది కె.పరమేశ్వర్ వాదిస్తూ... ఎన్నికల నిర్వహణ అనేది కమిషన్ ప్రత్యేక పరిధిలోకి వస్తుందని...గడువు పొడిగించాలని కోర్టు ఆదేశించడాన్ని వ్యతిరేకించారు. వైఎస్సార్‌సీపీ అక్టోబరు 10 న తన రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిందని, అయితే అక్టోబరు 15 న ఈ విషయంపై విచారణ జరిగినప్పుడు గడువు పొడిగింపు కోరలేదన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎస్ఈసీ ఇప్పటికే అదనపు భద్రతకు ఆదేశించిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, ముకుల్ రోహత్గీలు వైఎస్సార్‌సీపీ పిటిషన్‌ను వ్యతిరేకించారు. వైసీపీ చిత్రీకరించినంత అధ్వానంగా పరిస్థితి లేదని వాదించారు. హింసను సృష్టించడానికి పంజాబ్ నుంచి కిరాయి మనుషుల్ని తీసుకువస్తున్నారని ఆరోపించారు. పార్టీ నిజాయితీగా ఎన్నికలలో పోటీ చేయడానికి బదులుగా, అశాంతి సృష్టించడానికి ప్రయత్నిస్తోందని రోహత్గీ వాదించారు. వైఎస్సార్‌సీపీ ఈ ఆరోపణలను ఖండించింది. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా పుంగనూరు, రాయచోటి, కడప, తిరుపతిలలో హింసాత్మక, బెదిరింపు ఘటనలు జరిగాయని ఆ పార్టీ ఆరోపించింది. కడపలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలను లాక్కొని చించివేశారని, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తొమ్మిది మంది అభ్యర్థులను రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారని అది పేర్కొంది. అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయడానికి వెంట తీసుకువెళ్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ పి.వి.మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి జరిగిందని కూడా పిటిషన్‌లో పేర్కొంది. నామినేషన్ల గడువును ఒక్క రోజు కూడా పొడిగించడానికి నిరాకరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అక్టోబరు 18 న ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ వైఎస్సార్‌సీపీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

## ఎపిలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ :ఎస్ఇసి



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఎన్నికల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఎన్నికల ప్రధానాధికారి అనిల్‌చంద్ర పునేతా ప్రకటించారు. మొత్తంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను నిలిపివేసినట్లు ఎస్ఇసి పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ముందుకెళ్లనున్నట్లు ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు వచ్చాక గురువారం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. తదుపరి ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు అనిల్ చంద్ర పునేతా పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలపై విషంకక్కుతున్న ప్రధాని మోదీ

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/హనుమకొండ :** విజయ దశమి వేడుకల సందర్భంగా వేరు వేరు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై విషం గక్కారని, దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, విద్యార్థులు, యువకులు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతుంటే పరిష్కరించకుండా ప్రతిపక్షాలను దుమ్మెత్తి పోశారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పోరాడుతున్న వారందరూ విదేశీ శక్తుల మద్దతుతో పోరాడుతున్నారని తప్పుడు ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలో ఉన్న కోట్లాదిమంది పౌరుల ఓట్లను తొలగించి వారికి జరిగిన అన్యాయానికి కారణభూతుడైన చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్‌ను వారు తప్పు పడుతున్నారన్నారు. వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి మాత్ర వేస్తున్నాడని, సెక్యులరిజం కనపడకుండా చేస్తున్నాడని, సెక్యులరిజం గురించి మాట్లాడితేనే తప్పు అనే ప్రచారంగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత ప్రాతిపదికన సమాజంలో విభజన తీసుకువచ్చేదే బిజెపి, ఆర్ఎస్ఎస్ అని, మైనార్టీలకు వ్యతిరేకంగా మెజార్టీ హిందువులను రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధి పొందుతున్నారని, ప్రతిపక్షాలే సమాజాన్ని చీల్చుతున్నాయని తప్పుగా విష ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మైనార్టీలపై దాడులు పెరిగాయని, వారిని రెండవ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని, పరిపాలనలో ఎక్కడ భాగస్వామ్యం చేయడం లేదని ఈ విధంగా సమాజంలో విభజన వాదాన్ని ముందుకు తీసుకపోతున్నారని తక్కళ్లపల్లి పేర్కొన్నారు. విభజించు పాలించు అనే నినాదంతో తమ అధికారాన్ని సుస్థిరం చేసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తూ తిరిగి వారే నీతులు చెబుతున్నారన్నారు. గత 12 సంవత్సరాలుగా ఏ ఒక్క సమస్య పరిష్కరించని బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం తక్షణమే దిగిపోవాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 ఎన్నికలలో చెప్పిన ఏ ఒక్క అంశాన్ని కూడా అమలు చేయకుండా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అవినీతిని దేశంలో పెంచి పోషిస్తూ, కార్పొరేట్‌కు ఊడిగం చేస్తూ దేశాన్ని సర్వనాశనం చేసి, ప్రపంచం ముందు దేశ పరువును మంటగలుపుతున్నారని తక్కళ్లపల్లి తెలిపారు. మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే, కాపాడుకోవాలంటే ప్రజాస్వామ్యవాదులు సమైక్యంగా ముందుకు సాగాలని, ప్రజాతంత్ర, లౌకిక శక్తులందరూ పోరాటంలో భాగస్వాములు కావాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



## సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేష్ ఖన్నా

**ప్రజాపక్షం/వరంగల్ :** ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ , అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామరాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలోని పోచం మైదాన్ జంక్షన్‌లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. శిబిరంలో రామరాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరసన కార్యక్రమానికి ఎఐటియుసి మద్దతు ప్రకటిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. టిభరత్ కుమార్ హరికృష్ణ, డాక్టర్ సదానందం, డాక్టర్ హుస్సేన్, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ ప్రతినిధులు కళ్యాణి, సుమలత, తీగల సతీష్ కుమార్, ఎస్.అనిల్‌కుమార్, సంతోష్, శివకుమార్, రంజిత్, రాకేష్, మేర్గు అనిల్‌కుమార్, వనజ, లావణ్య, అమూల్య, మాధవి, పెనీన, దాసరి నర్మద, రాజేశ్వరి, సంధ్య, ప్రభావతి, అనిత, శ్రీలత, ఏకుల చిరంజీవి, అజ్మీర విజయ నాయక్, బండి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ'లో వివక్షను నిరసిస్తూ

# నేడు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

## సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ వివక్షను నిరసిస్తూ గురువారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళనను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ వివక్ష కారణంగా నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. అసలైన పేదలు ఇప్పటికీ ఇండ్లు లేక ఇబ్బందులు పడుతుంటే అధికార పక్షం, అధికారులు పట్టించుకోవడం లేదని సురేష్ తెలిపారు. దీనిని నిరసిస్తూ ఈనెల 22న కలెక్టరేట్ ఎదుట సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్, సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించనున్నట్లు సురేష్ తెలిపారు.

# మనిషి తొలితరం కళాఖండాలు






ఫ్రాన్స్‌లోని ఆర్డెష్ లోయ నడిబొడ్డున ఉన్న చౌవెట్ గుహలోకి అడుగుపెడితే, మనిషి సృష్టించిన తొలితరం కళాఖండాలు ఇంకా జీవించి ఉన్నట్టు అనిపిస్తుంది. సుమారు ముప్పై నుండి ముప్పై రెండు వేల సంవత్సరాల క్రితం, ఆరిజ్నేషియన్ యుగంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రాలు మన పూర్వీకుల సృజనాత్మకతను, ప్రకృతిని గమనించే శక్తిని, అలాగే కథలు చెప్పే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. లిఖిత భాష పుట్టకముందే మనిషి ఇప్పటికే భావాలను వ్యక్తపరచగలిగిన గొప్ప కళాకారుడని ఈ గోడచిత్రాలు మనకు స్పష్టం చేస్తాయి. ఆదిమ కళాకారులు చీకటి గుహలో మెరవే మంటల కాంతిలో గోడలపై బొగ్గుతో, గంధక రంగుతో గుర్రాలు, భారీఏనుగులు, ఖడ్గమృగాలు, గుహ సింహాల వంటి జంతువుల రూపాలను చిత్రించారు. ప్రతి రేఖలోనూ కదలిక, దూరదృష్టి, శరీరాకృతి పట్ల వారి లోతైన అవగాహన ప్రతిబింబిస్తుంది. కొన్ని చిత్రాలు ఒకదానిపై మరొకటి వేసి కదలికను మాయలాగా చూపించే ప్రయత్నం నాటి శిల్ప కళకూ నేటి ఆధునిక కళకూ తేడా లేదనే అభిప్రాయాన్ని కలిగిస్తుంది. గుహ వెలుపలి ప్రపంచం నుండి దూరంగా ఉన్న ఈ సున్నపు రాయి ప్రాంతంలో వాతావరణం స్థిరంగా ఉండటంతో, గోడచిత్రాలు వేల సంవత్సరాల పాటు చెడిపోకుండా ఉన్నాయి. ఈ చౌవెట్ కేవలం ఒక కళా గ్యాలరీ స్థాయికి పరిమితం కాలేదు. అది మానవ మేధస్సుకు చెందిన ఒక కాలపేటిక. ఆధ్యాత్మిక భావనలతో కూడిన పవిత్రస్థలం. చిత్రాల్లో జంతువుల అమరిక సాధారణ అలంకరణకోసం కాని, వేట మాంత్రికత, ఆరాధన లేదా ప్రకృతి విశ్వాసాలకు సంబంధించి ఉండవచ్చన్న ఆలోచన పరిశోధకులది. ఆ గోడల ఎదుట నిలబడితే పాత కాలపు అడుగుల మోగులు వినిపిస్తున్నట్టూ, వారి ఆరాధనాత్మక నిశ్శబ్దం ఇంకా అలానే ఉందన్న భావన కలుగుతుంది. అక్కడ మిగిలిపోయిన మంటల వెలుగుజాడలు, జంతుజాడలతో పాటుచిన్నారుల పాదముద్రలు గుర్తించిన శాస్త్రవేత్తలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇవి ఆ పురాతన యుగంలో జీవితం, ఆటలతో కూడిన మనిషి ఉనికిని మన కళ్ల ముందు ఆవిష్కరిస్తాయి.

# అబ్బురపరుస్తున్న 'స్ఫటిక నేత్రాలు'



ప్రాచీన ఈజిప్టు పాత రాజవంశం కళా వైభవానికి అద్భుతమైన నిదర్శనంగా ఈ చెక్క విగ్రహాన్ని చెప్పుకోవాలి. దీనిని ఒక మస్తబా సమాధి నుంచి వెలికితీశారు. మస్తబా అనేది పిరమిడ్లకు ముందు కాలంలో ఉన్నతాధికారులు, ధనికులు, రాజకుటుంబ సభ్యుల కోసం నిర్మించిన దీర్ఘచతురస్రాకార సమాధి. ఈ చెక్క విగ్రహాన్ని చూసిన వెంటనే ఎవరినైనా ఆకర్షించే అంశం దాని కళ్లు. వాటిని సా ధారణ రాతితో చెక్కలేదు. అ త్యంత పారదర్శకమైన రాక్ క్రిస్టల్ (స్ఫటికం)తో రూ పొందించి, చుట్టూ రాగితో అమర్చారు. ఈ ప్రత్యేక నిర్మాణం వల్ల కళ్లలో ఒక జీవం ఉన్నట్లుగా, భావోద్వేగాలతో నిండిన చూపు కనిపిస్తుంది. వేల సంవత్సరాల క్రితం శిల్పులు సాధించిన ఈ నైపుణ్యం నేటికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ విగ్రహా న్ని పురావస్తు శాస్త్రవేత్తలు తవ్వకాలలో బయటకు తీసినప్పుడు అక్కడ పనిచేస్తున్న స్థానిక కార్మికులు విస్మయానికి గురయ్యారు. ఆ విగ్రహం వారి గ్రామ పెద్దను ఎంతో పోలి ఉందని భావించి, దానికి 'షేక్ ఎల్‌బెలెడ్' (గ్రామ పెద్ద) అనే ముద్దుపేరు పెట్టారు. ఆ పేరు తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. అయితే ఈ విగ్రహం వాస్తవానికి ప్రాచీన ఈజిప్టుకు చెందిన ప్రముఖ అధికారి 'కాపెర్'దిగా భావిస్తున్నారు. ఏదిఏమైనా నిజమైన కళకు కాలం అడ్డుకాదని ఈ విగ్రహం స్పష్టం చేస్తున్నది.

# నెపోలియన్ లేఖ గుట్టు విప్పిన ఎఐ



నెపోలియన్ బొనపార్టే కాలంలో, 1809లో పంపిన ఒక సైనిక లేఖ 217 సంవత్సరాలుగా 'క్రిప్టోగ్రాఫిక్ మిస్టరీ'గా మిగిలిపోయింది. ఈ లేఖలో సాధారణ అక్షరాలు కాకుండా వందలాది చేతితో గీసిన గుర్తులతో కూడిన 'హోమోఫోనిక్ సైఫర్' ఉపయోగించారు. ఇన్ని ఏళ్లుగా ఒక రహస్యంగా ఉన్న ఆ లేఖను ఇప్పుడు ఆధునిక కృత్రిమ మేధస్సు (ఎఐ) సహాయంతో ఛేదించారు. 'సెంటినెల్‌వనకు చెందిన ఎఐ ఇంజనీరు కార్టర్ చర్చ్ ఈ ప్రయత్నంలో 'జిపిటి 6 అస్ట్రా'ను ఉపయోగించాడు. ముందుగా లేఖ చిత్రాన్ని చదివి, అందులోని సుమారు 175 రకాల చేతిరాత నమూనాలను విశ్లేషించి, వాటి సంబంధాలను గుర్తించి, 'సైఫర్'ను పరిష్కరించే ప్రక్రియ సాగింది. మొత్తం ప్రక్రియ సుమారు ఆరు గంటల్లో పూర్తయింది. ఈ లేఖ నెపోలియన్ స్వయంగా రాసింది కాదు. అతని సవతి కుమారుడు యుగెనీ డి బ్యూహార్నయిస్ కార్యాలయం నుంచి ఫ్రెంచ్ జనరల్ అగస్టే డి మార్మోంట్‌కు పంపిన సైనిక సమాచార పత్రం. అందులో 1809లో యూరప్‌లో యుద్ధానికి ముందు ఫ్రెంచ్, బవారియన్, పోలిష్‌తోపాటు ఇతర సైనిక దళాల స్థానాల గురించిన సమాచారం ఉంది. లేఖలో ఉన్న సమాచారంతోపాటు, శతాబ్దాల క్రితం మనుషులు రూపొందించిన సంక్లిష్టమైన సంకేతాన్ని ఆధునిక ఎఐ గుర్తించడం, భాషను ప్రాసెస్ చేయడం, విశ్లేషించడం, చివరికి చరిత్రతో సరిచూసుకోవడం అనేది వివిధ పరిశోధనలకు ముందడుగా పేర్కోవాలి. చరిత్రకారుల పరిశోధనలకు కూడా ఎఐ కొత్త ద్వారాలు తెరుస్తున్నదని ఈ ఘటన నిరూపిస్తున్నది.




# చర్లపల్లి రైల్వేస్టేషన్ నీటి నమూనాలన్నీ సురక్షితం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రయాణికులకు సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో నీటి నాణ్యత తనిఖీలను ముమ్మరం చేసింది. అక్టోబర్ 12 నుంచి 18 వరకు సేకరించిన 50 నీటి నమూనాల పరీక్షల్లో అన్నీ వినియోగానికి సురక్షితమైనవిగా తేలినట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో 42 నమూనాలను అవశేష క్లోరిన్ స్థాయుల కోసం, మరో 8 నమూనాలను బ్యాక్టీరియాలజీ పరీక్షల కోసం పరిశీలించగా, ఏ ఒక్క నమూనాలోనూ అసురక్షిత లక్షణాలు గుర్తించలేదు. ఈ.కోలి బ్యాక్టీరియా ఆనవాళ్లు కూడా లేవని నిర్ధారించారు.నీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణలో భాగంగా భూగర్భ జల వనరులు, పురపాలక సంస్థల నీటి సరఫరా, నిల్వ కేంద్రాలు, క్లోరినేషన్ ప్రక్రియలను అధికారులు తనిఖీ చేస్తున్నారు. ప్రతిరోజూ అవశేష క్లోరిన్ స్థాయులను పరీక్షించడంతోపాటు, క్రమం తప్పకుండా బ్యాక్టీరియాలజీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్లలో సరఫరా చేసే తాగునీరు ఇండియన్ రైల్వేస్ మెడికల్ మాన్యువల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు.



# ఫిజి కాన్సుల్‌గా డాక్టర్ సీతారామయ్య

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫిజీ గణతంత్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో గౌరవ కాన్సుల్‌గా డాక్టర్ సీతారామయ్య బొడ్డపాటిని నియమించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఆయన కాన్సులర్ పరిధిలోకి వస్తాయి. ఫిజీ ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి సిటివేని ఎల్. రబుకా ఆయన నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ సైతం ఈ నియామకానికి ఆమోదం తెలిపింది. భారత్‌తో స్నేహపూర్వక సంబంధాలను, వాణిజ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్న ఫిజీ లక్ష్యంలో భాగంగా ఈ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది. గౌరవ కాన్సుల్‌గా డాక్టర్ బొడ్డపాటి సీతారామయ్య ఫిజీకి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు, సంస్థలకు, వ్యాపార వర్గాలకు మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించనున్నారు.







ప్రజాపక్షం
డాక్టర్ గౌతమ్
డాక్టర్ రాజ్యలక్ష్మి
లక్ష్మీ చైతన్య హాస్పిటల్, బోధ్
బోధ్ నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాఠకులకు
ప్రజాపక్షం 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


ప్రజాపక్షం
కుర్రే అన్నపూర్ణ - మహేందర్
బోథ్ సర్పంచ్
బోధ్ నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాఠకులకు
ప్రజాపక్షం 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


ప్రజాపక్షం
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కంది ప్రవీణ్
పసుల చంటి
బోథ్ నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాఠకులకు
ప్రజాపక్షం 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


ప్రజాపక్షం వార్షికోత్సవం మరియు దీపావళి శుభాకాంక్షలతో...
తక్కళ్లపల్లి శ్రీనివాసరావు గారు
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి
నేదునూరి జ్యోతి గారు
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు
షేక్ బాష్మియా
సీపీఐ జిల్లా కార్యదర్శి వరంగల్ జిల్లా
మేకల రవి
సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు
పంజాల రమేష్
సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు
పనస ప్రసాద్
జిల్లా సహాయ కార్యదర్శి
దండు లక్ష్మణ్
జిల్లా సహాయ కార్యదర్శి
భారత కమ్యూనిస్టు పార్టీ - వరంగల్ జిల్లా సమితి


ప్రజాపక్షం 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాపక్షం
8th ANNIVERSARY
పట్టణ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాఠకులకు
ప్రజాపక్షం వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగారం 5వ డివిజన్
ఘట్కేసర్ సర్కిల్, మేడ్చల్ జిల్లా


పోలీస్ అమరవీరుల దినోత్సవం
అక్టోబర్ 21
ఘన నివాళులు
పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
నిర్మల్ జిల్లా


MedPlus
Balkonda
Your Health • Our Priority
May the spirit of goodness, happiness and prosperity fill your life always.
Happy Dussehra
Happy Diwali
GENUINE MEDICINES
BETTER HEALTH
HAPPIER FAMILIES
BRIGHTER TOMORROWS
MedPlus Medicines
50% - 80% DISCOUNT
Save More on Your Health & Your Family's Health
Happy Dussehra & Diwali
Team MedPlus Balkonda
9000803240 | 8522900668
Home Delivery Available


ప్రజాపక్షం
ములుగు జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజాపక్షం పాఠకులకు, ప్రకటనకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆలుగొండ రమేష్
కొండి వెంకటేష్
తాళ్లపల్లి మధుకర్
రాజు


పోలీస్ అమరవీరులకు జోహార్లు
పోలీస్ అమరవీరుల దినోత్సవం
మీర్‌ఖాన్‌పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది
ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్
Space Sponsored By:
ముచ్చర్ల సుగుణ సంపత్


ప్రజాపక్షం వార్షికోత్సవం మరియు దీపావళి శుభాకాంక్షలతో...
తక్కళ్లపల్లి శ్రీనివాసరావు గారు
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి
నేదునూరి జ్యోతి గారు
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు
కర్రె బిక్షపతి
సీపీఐ జిల్లా కార్యదర్శి హనుమకొండ
సిరబోయిన కరుణాకర్
సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు
ఆదరి శ్రీనివాస్
సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు
మండ సదాలక్ష్మి
సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు
తోట బిక్షపతి
సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి
మద్దెల ఎల్లేష్
సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి
భారత కమ్యూనిస్టు పార్టీ - హనుమకొండ జిల్లా సమితి


ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పోలీసు అమరవీరులకు జోహార్లు
పాఠకులకు, పాత్రికేయులకు, యాజమాన్యానికి, సిబ్బందికి
"ప్రజాపక్షం" దినపత్రికకు
8వ వార్షికోత్సవం మరియు
దసరా & దీపావళి
శుభాకాంక్షలు
మధురానగర్ పోలీస్ స్టేషన్ - సిబ్బంది


ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతినిత్యం ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న
ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, పాఠకులకు హార్థిక శుభాకాంక్షలు
ప్రవీణ్ కుమార్ రెడ్డి
బిజెవైయం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు


MagnAid HOSPITALS
Your Health
Our Priority
Quality Care | Advanced Technology
Compassionate Support
24/7 EMERGENCY,
TRAUMA & INTENSIVE CARE UNIT
24/7 CT Scan
24/7 High Frequency X-ray
24/7 Pharmacy
24/7 Diagnostic Service
79939 99040
Opp Pillar No c 1494, Yousufguda, Hyderabad

# యుపి పొత్తులపై 'ఇండియా' చర్చలు షురూ

- 2027 అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు
- గౌరవప్రద ఒప్పందం కుదరనుందని వెల్లడి



**లక్నో:** ఉత్తర్‌ప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇండియా ఐక్యసంఘటన భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు అధికారికంగా ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి రాజేంద్ర పాల్ గౌతమ్ తెలిపారు. ప్రజల్లో తమ పార్టీకి ఉన్న ఆదరణ, సంస్థాగతంగా బలోపేతం అవుతున్న తీరు ఆధారంగా కొన్ని నియోజకవర్గాలను కేటాయించాలని కోరినట్లు వెల్లడించారు. లక్నోలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇండియా ఐక్య సంఘటన 43 స్థానాలను గెలుచుకోవడం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రభావానికి, పార్టీ సంస్థాగత బలం పెరుగుతోందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని విస్తరిస్తున్నామని, రోజురోజుకూ మరింత బలోపేతం అవుతున్నామని చెప్పారు. కూటమి నేతల మధ్య చర్చలు ప్రారంభమయ్యాయని గౌతమ్ తెలిపారు. సీట్ల సర్దుబాటు గౌరవప్రదంగా ఉంటుందని గతంలోనే చెప్పామని, ఒప్పందం ఖరారైన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కొన్ని అంశాలపై పార్టీ నాయకత్వం చర్చలు జరుపుతోందని, తగిన సమయంలో నిర్ణయాలను ప్రకటిస్తామని వివరించారు.

ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చేలా ఈసీ వ్యవహార శైలి మరోవైపు, కేంద్ర ఎన్నికల సంఘం ప్రజాస్వామ్య ప్రక్రియను బలహీనపరిచేలా వ్యవహరిస్తోందని గౌతమ్ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన పౌరుల ఓట్లను తొలగించడం, వారి వివరాలను మార్చడం వంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

ఒకే నియోజకవర్గంలో 13,150 మంది పేర్లను మార్చితే ఎన్నిక ఏకపక్షంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలను సుప్రీంకోర్టులో 'ఇండియా' దాఖలు చేయనున్న పిటిషన్‌లో సమర్పిస్తామని వెల్లడించారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం: ఇమ్రాన్ మసూద్**

ఒకే అసెంబ్లీ నియోజకవర్గంలో 13 వేలకు పైగా ఓటర్ల వివరాలు మార్చినట్లు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ మసూద్ ఆరోపించారు. తాము కేవలం ఆరోపణలు చేయడం లేదని, ఆధారాలను కూడా సమర్పించామని పేర్కొన్నారు. ఈపిఐసి నంబరు మారకుండా పేర్లు, తండ్రుల పేర్లు మార్చడం తీవ్రమైన విషయమని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ అంశంపై వీధుల్లో, పార్లమెంటులో, న్యాయస్థానాల్లో పోరాటం చేస్తామని తెలిపారు.

**ఓటు హక్కును కాపాడుతాం: అర్ధనా మిశ్రా**

ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని ఉత్తర్‌ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్ధనా 'మోనా' మిశ్రా తెలిపారు. ఏప్రిల్ 2న ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితాలో ఓటర్ల గుర్తింపు కార్డు (ఈపీఐసీ) నంబర్లు, పేర్లు నమోదయ్యాయని చెప్పారు. అయితే ప్రస్తుతం వెబ్‌సైట్‌లో ఈపీఐసీ నంబర్లు అలాగే ఉన్నప్పటికీ, ఓటర్ల పేర్లు, తండ్రుల పేర్లు మారిపోయాయని ఆరోపించారు. ఇలాంటి మార్పులు 13 వేలకు పైగా చోటుచేసుకున్నట్లు అనుమానాలు ఉన్నాయని, దీనిపై న్యాయ సలహా తీసుకుని అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. తుది ఓటర్ల జాబితా వెలువడిన తర్వాత ఓటు వేయడానికి వెళ్లే పౌరుడికి తన ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితి ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.

# ఎస్‌సి, ఒబిసిలపై ప్రతీకారమా?

## పిఎం-దక్ష్ పథకం లోపాలు ఎత్తిచూపిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ :** అట్టడుగు వర్గాల కోసం ఉద్దేశించిన పీఎందక్ష్ నైపుణ్య శిక్షణా కార్యక్రమం అమలులో 'తీవ్రమైన లోపాలు' జరిగాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ బుధవారం మోడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికలలో 240 సీట్లు గెలుచుకున్నందుకు ప్రతిఫలంగా బిజెపి షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సిలు), ఒబిసిలు, ఆర్థికంగా బలహీన వర్గాలు, డినోటిఫైడ్, సంచార, అర్ధసంచార తెగలపై 'పతీకారం తీర్చుకుంటోందా' అని కూడా ప్రశ్నించింది. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇంఛార్జ్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ప్రధాన మంత్రి దక్షత ఔర్ కుశల్త సంపన్న హితగ్రాహి' (పిఎందక్ష్) పథకంపై వచ్చిన ఒక మీడియా నివేదిక స్క్రీన్‌షాట్‌ను పంచుకున్నారు. ఆ నివేదిక ప్రకారం, ఈ పథకం రెండేళ్లకు పైగా అమలు కాలేదని, ఈ కాలంలో పథకం కింద ఖర్చు సున్నాగా ఉందని పేర్కొంది. 'ఎక్స్' లో హిందీలో రాసిన తన పోస్ట్‌లో జైరాం రమేశ్ ఇలా అన్నారు : 'పేరు పెద్దది, దర్శనం చిన్నది!' ఈ పథకంపై ప్రధాని పేరు ఉంది. కానీ క్షేత్రస్థాయిలో ఫలితాలు... ఆయన వాదనల మాదిరిగానే ఘోరమైన సున్నా' అని పేర్కొన్నారు. 'మోడి ప్రభుత్వానికి ఒకే ఒక పని ఉంది. ఆర్భాటమైన ప్రకటనలు, శీర్షికల నిర్వహణ, సున్నా పని తీరు' అని కాంగ్రెస్ ఎంపి అన్నారు. రెండేళ్లుగా 'పీఎందక్ష్' పథకాన్ని అమలు చేయడంలో విఫలమవడం, గత సంవత్సరాల్లో కేటాయించిన బడ్జెట్‌ను వినియోగించకపోవడం మోడి ప్రభుత్వపు మరో 'ప్రధాన వైఫల్యాన్ని' బయటపెడుతున్నాయని ఆయన నొక్కి చెప్పారు. అట్టడుగు వర్గాలకు నైపుణ్యాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన పథకాన్ని మోడి ప్రభుత్వం కేవలం కాగితాలకే పరిమితం చేసిందని జైరాం రమేశ్ ఆరోపించారు. 'ప్రధాని పేరు మీద ఉండి, గొప్ప గొప్ప వాగ్దానాలతో ప్రారంభించిన ఒక పథకాన్ని కూడా సమర్థవంతంగా అమలు చేయలేని ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదు' అని ఆయన అన్నారు. 'మోడిజీ, మీ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది. దాని గడువు సమీపిస్తోంది. 'జోలా ఉఠానే కా వక్త్ ఆ గయా హై' (సామాన్లు సర్దుకుని వెళ్లిపోయే సమయం వచ్చింది). మోడి ప్రభుత్వం జెన్‌జీ భవిష్యత్‌తో ఇంకెంతకాలం ఆడుకుంటూ ఉంటుంది?' అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. ప్రధాన మంత్రి దక్ష్ యోజన, ఒక కేంద్ర రంగ పథకం. లబ్ధిదారులు ఉపాధి పొందడానికి లేదా స్వయం ఉపాధి అవకాశాలను చేపట్టడానికి వీలుగా, ప్రతిష్ఠాత్మక సంస్థల ద్వారా నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడానికి దీనిని 2020–21 లో ప్రారంభించారు. ఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సిలు), ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసిలు), ఆర్థికంగా బలహీన వర్గాలు (ఇడబ్ల్యూఎస్‌లు), డినొటిఫైడ్, సంచార జాతులు, చెత్త ఏరుకునేవారితో సహా సఫాయి కర్మచారులను లక్ష్యంగా చేసుకుంది.



ఢిల్లీలోని ఎర్రకోట మైదానంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రావణాసుర దహనానికోసం విల్లు ఎక్కుపెట్టిన ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ

# ఆర్‌ఎస్‌ఎస్ పురుషులకే పరిమితం: రాహుల్

**న్యూఢిల్లీ** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ అనేది కేవలం పురుషులకే పరిమితమైన సంస్థ అని, మహిళలను కేవలం పురుషుల ఆస్తిగానే చూసే భావజాలాన్ని కలిగి ఉందని ఆరోపించారు. తాను మాత్రం శివశక్తిని విశ్వసిస్తానని పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో రాజకీయ పోరాటం కొనసాగించడం సంతోషంగా ఉందని, ఆ సంస్థకు చెందిన కొందరు మహిళలు కూడా తన రాజకీయ పోరాటానికి మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు రాహుల్ గాంధీ ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. భారతదేశ రాజ్యాంగాన్ని, మహిళా హక్కుల్ని రక్షించడానికి ఆర్‌ఎస్‌ఎస్‌తో పోరాడటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# భవనంలో పేలుడు... ఐఇడిగా పోలీసుల అనుమానం

**బెంగళూరు:** కర్నాటక రాజధాని బెంగళూరులోని పులకేశినగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనంలో పేలుడు జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఐఇడి పేలినట్లు అనుమానిస్తున్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. భవనం ఐదో అంతస్తులో పేలుడు జరగడంతో ఇద్దరు కార్మికులకు తల, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఎటిఎస్), ఇంటర్నల్ సెక్యూరిటీ డివిజన్ (ఐఎస్‌డి), బాంబు నిర్వీర్య దళానికి చెందిన అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (ఐఇడి) పేలినట్లు అనుమానిస్తున్నారు. అక్కడ లభించిన పేలుడు వస్తువులను సేకరించారు. విశ్లేషణ కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించారు. అయితే ఫోరెన్సిక్ నివేదిక అందిన తర్వాతే ఆ పేలుడుకు కారణం ఏమిటన్నది తెలుస్తుందని హోం మంత్రి ప్రియాంక్ ఖర్గే తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నదని మీడియాతో అన్నారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో పంజాబ్ సిఎం నిర్బంధం

రూ.50 వేల జరిమానా



**చండిగఢ్:** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సింగ్‌ను ఢిల్లీ విమానాశ్రయంలో ఈ నెల 19వ తేదీ రాత్రి వదు గంటల పాటు నిర్బంధించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. సుమారు రూ.50వేల జరిమానా కూడా విధించినట్లు తెలుస్తోంది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరిగిన ఫుడ్ ట్రేడ్ సదస్సు నుంచి తిరిగి వస్తున్న సమయంలో సిఎం మాన్‌ను ఢిల్లీ విమానాశ్రయంలో నిర్బంధించారు. సిఎంను కేంద్రంలోని బిజెపి అవమానించినట్లు ఆప్ నేత బల్తేజ్ పన్నూ ఆరోపించారు. ఢిల్లీ విమానాశ్రయం చేరుకున్న తర్వాత సిఎం మాన్‌ను ఆపారని, లాగేజీ వస్తోందని, చెక్ చేయాలని అన్నట్లు పన్నూ తెలిపారు. కావాలనే ఆయన్ను నిర్బంధించినట్లు ఆరోపించారు. వదు గంటల తర్వాత విమానాశ్రయం నుంచి సిఎం భగవంత్ వెళ్తున్న సమయంలో అతనికి రూ.50వేల ఛలాన్ విధించినట్టు పన్నూ ఆరోపించారు. పంజాబీల గౌరవాన్ని , గుర్తింపును దెబ్బతీసే రీతిలో బిజెపి వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాస్తవానికి పంజాబ్ సిఎం భగవంత్ మాన్‌కు చెందిన ఫ్రాన్స్ టూరుకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీంతో పంజాబ్ హైకోర్టు ఆదేశాలతో ఆయన పారిస్ ట్రిప్‌కు వెళ్లారు.

# ఢిల్లీలో 'పూర్' కేటగిరీలోకి గాలి నాణ్యత

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు కేంద్ర వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సిఎక్యూఎం) బుధవారం గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ మొదటి దశను అమల్లోకి తెచ్చింది. దసరా మరుసటి రోజే ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 233కు చేరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గాలి నాణ్యత 'పూర్' (201300) కేటగిరీలోకి వెళ్లడంతో కాలుష్య నియంత్రణ చర్యలను అధికారులు ముమ్మరం చేశారు. గ్రాప్1లో భాగంగా భవన నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణ, చెత్తను బహిరంగంగా కాల్చడంపై నిషేధం, వాహన కాలుష్యంపై వాహనాల తనిఖీలు చేపట్టనున్నారు. రోడ్డు పక్కన ఆహార విక్రయ కేంద్రాలు, హోటళ్లు, రెస్టారెంట్లల్లో బొగ్గు, కట్టెల వినియోగంపై ఆంక్షలు అమలవుతాయి. అత్యవసర అవసరాలు మినహా డీజిల్ జనరేటర్ల వినియోగంపై కూడా పరిమితులు ఉంటాయి. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహన ఇంజిన్లు ఆపాలని అధికారులు సూచించారు. భారత వాతావరణ శాఖ ప్రకారం, ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రత 18 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పగటి ఉష్ణోగ్రత 31 డిగ్రీల వరకు ఉండొచ్చని అంచనా వేసింది. గాలి నాణ్యత మరింత దిగజారకుండా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సిఏక్యూఎం ఆదేశించింది.

# ఓటు హక్కును హరిస్తోన్న బిజెపి ప్రభుత్వం

## కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ధ్వజం



**తిరువనంతపురం :** ఒకరి ఓటు హక్కును లాక్కోడానికి ఎవరికీ అధికారం లేదని, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) ముసుగులో అదే చేసిందని తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఆరోపించారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితానుంచి 90లక్షలకు పైగా పేర్లను తొలగించారని, దాదాపు 82,000మంది ప్రజల విజ్ఞప్తులను మాత్రమే పరిగణనలోనికి తీసుకున్నారని శశిథరూర్ మండిపడ్డారు. 'ఆ అప్పీళ్లలో 91శాతం మంది పేర్లు తొలగించకూడని వ్యక్తులవిగా తేలింది. 91శాతం ఓటర్ల పేర్లను తప్పుగా తొలగిస్తే, ఇక 'ఎస్‌ఐఆర్' ఏర్పాటుతో ప్రయోజనం ఏమిటి? అని థరూర్ ప్రశ్నించారు.'ఫారం 6ను ఎందుకు తొలగించారు?. ఫారం 7ను పెద్ద యెత్తున ఎందుకు దాఖలు చేయించారు?. 2002నాటి ఓటర్ల జాబితాను ఎందుకు ప్రాతిపదికగా చేసుకున్నారు?. దేశంలో దశాబ్దాలుగా ఎన్నికలు జరుగుతున్నాయి, అయినా, గతంలో ఇలాంటి సమస్య ఎప్పుడు జరుగలేదు' అని ఆయన వాదించారు. 'సమస్యలు అన్నీ ఈ ఎన్నికల సంఘం (ఇసి) వల్లే వచ్చాయి' అని శశిథరూర్ ధ్వజమెత్తారు. అందువల్లే, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) వెనక ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను కాంగ్రెస్ కోరుతోందని, జవాబుదారీతనాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ కోరుకుంటోందని తిరువనంతపురం ఎంపి శశిథరూర్ పేర్కొన్నారు. అందుకోసం నవంబరు 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ఒక భారీ ర్యాలీ నిర్వహించనున్నామని, దీనికి పోలీసుల అనుమతి కూడా తీసుకున్నట్లు థరూర్ తెలిపారు. తాము ఎవరినీ ఏ వ్యక్తికీ లేదా ఏ పార్టీకి ఓటు వేయమని బలవంతం చేయడంలేదని, ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేయగలగడమే తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. 'స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షపాతమైన ఎన్నికలు జరిగిన తర్వాత, ఎవరు గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు' అని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వివరించారు.

# గోదాములో అగ్నిప్రమాదం... ఇద్దరి మృతి

**ముంబయి:** మహారాష్ట్రలోని అంథేరీ ఈస్ట్‌లో స్క్రాప్ మెటీరియల్ గోదాములో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. మంటలధాటికి సుమారు 70 వాణిజ్య సముదాయాలు, నివాస భవనాలు దగ్ధమయ్యాయని బృహన్ మునిసిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదస్థాయి లెవల్2కి చేరుకోవడంతో, ముంబై ఫైర్ బ్రిగేడ్ (ఎంఎఫ్‌బి) అదనపు బలగాలను మోహరించింది. మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆరుగంటల సమయం పట్టిందని అధికారులు తెలిపారు. భారీగా ఆస్తినష్టం సంభవించిందని అన్నారు. ఈ ఘటనలో ఇద్దరు మరణించారని, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు.




లైంగిక నేరాలకు పాల్పడినట్లు రుజువైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో కేంద్ర చమురు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి కూర్చుని ఉన్న ఫోటోను అమెరికా న్యాయశాఖ విడుదల చేసింది. తాను అంతర్జాతీయ శాంతి సంస్థలో భాగంగా ప్రతినిధి బృందంలో భాగంగా తాను ఎప్‌స్టీన్‌ను కలిసానని గతంలో పూరి చేసిన వాదనకు భిన్నంగా వారిద్దరే ఫోటోలతో ఉండడంపై కాంగ్రెస్ ప్రశ్నించింది.

# సిఎంఆర్ఎల్ లంచం కేసు...

# "దర్యాప్తుపై సుప్రీం 'వారం స్టే''



**శ్రీనగర్/న్యూఢిల్లీ :** కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ (సిఎంఆర్ఎల్) లంచం ఆరోపణల కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తె వీణా.టి, ఆమె భర్త పి.ఎ.మోహమ్మద్ రియాస్‌లపై దర్యాప్తును బుధవారం సుప్రీంకోర్టు వారం రోజులపాటు నిలిపివేసింది. న్యాయమూర్తులు జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం, ఏకసభ్య ధర్మాసనం ఉత్తర్వుకు వ్యతిరేకంగా కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు విజయన్, ఇతరులకు అనుమతి ఇచ్చింది. అక్టోబరు 15న, కేరళ హైకోర్టు 'ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందు అవినీతి కేసులో నిందితుడికి తన వాదన వినిపించుకునే చట్టబద్ధమైన హక్కులేదు' అని పేర్కొంది. సింగిల్ జడ్జి అక్టోబరు 9న ఇచ్చిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా అప్పీల్ దాఖలు చేయాలన్న విజయన్, వీణ, రియాస్‌ల దరఖాస్తులను తిరస్కరించింది. హైకోర్టులో దాఖలు చేసిన తమ అప్పీళ్లలో , ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశం జారీ చేసే ముందు సింగిల్ జడ్జి తమ వాదనలు వినలేదని, ఆ ముగ్గురూ పేర్కొన్నారు. అక్టోబరు 9న సింగిల్ జడ్జి ఉత్తర్వుపిటిషన్ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం (పిల్) రూపంలో ఉందని, అందువల్ల దానిని పిల్‌లను విచారించే డివిజన్ బెంచ్ విచారించాల్సి ఉందని వారు హైకోర్టులో మరింత గట్టిగా వాదించారు. ఈ కేసుకు సంబంధించి విజయన్, ఆయన కుటుంబ సభ్యులపై విజిలెన్స్, అవినీతి నిరోధక బ్యూరో (విఎసిబి) ప్రత్యేక దర్యాప్తు యూనిట్–1, రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన నేపథ్యంలో హైకోర్టులో ఈ అప్పీళ్లు దాఖలు చేయబడ్డాయి. రాష్ట్ర పోలీసులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమర్పించిన నివేదిక ఆధారంగా కేసు నమోదు చేయాలని కేరళ హైకోర్టు అక్టోబరు 9న విఎసిబిని ఆదేశించింది. మనీలాండరింగ్ చట్టం కింద జరిపిన సోదాలు, దర్యాప్తులో సమర్పించిన ఆధారాల మేరకు కేసు నమోదు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోరింది. సిఎంఆర్ఎల్ మోసపూరిత చెల్లింపులు చేసిందని ఇడి ఆరోపించింది. ఐటి కన్సల్టెన్సీ సేవల ముసుగులో వీణకు చెందిన ప్రస్తుతం మూసివేయబడిన ఎక్సలాజికల్ సొల్యూషన్స్ కంపెనీకి రూ.2.78కోట్లు లంచం ఇచ్చారన్న అభియోగాలు ఉన్నాయి.

**'సుప్రీం' నిర్ణయం చట్టబద్ధమైన పాలనను సమర్థించింది : ఎంవి.గోవిందన్**

సిఎంఆర్ఎల్ లంచం ఆరోపణల కేసులో కేరళ మాజీ సిఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులపై దర్యాప్తును వారం రోజుల పాటు నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చట్టబద్ధమైన పాలనను నిలబెడుతుందని సిపిఐ (ఎం)రాష్ట్ర కార్యదర్శి ఎంవి.గోవిందన్ స్వాగతించారు. కాగా, మరోవైపు, రాష్ట్ర హోం మంత్రి రమేష్ చెన్నితాల మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయలేదని, అందువల్ల, కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ప్రభుత్వం తీసుకున్న చర్య సరైనదని రుజువైందని పేర్కొన్నారు. మాజీ సిఎం విజయన్,ఇతరులు తమ దరఖాస్తును దాఖలు చేసి తమ వాదనలు వినిపించేందుకు వీలుగా, కేసు దర్యాప్తును వారం రోజుల పాటు నిలిపివేశారని చెన్నితాల ఒక ప్రకటనలో వాదించారు. మొదటి నుంచి దీనిని రాజకీయ ప్రేరేపితమైనదిగా పేర్కొంటూ, చట్టపరంగా, రాజకీయంగా దీనిని ఎదుర్కొంటామని స్పష్టంచేసిన తమ పార్టీకి సుప్రీంకోర్టు ఉత్తర్వు ప్రోత్సాహకరంగా ఉందని గోవిందన్ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. విజయన్, వీణా, రియాస్‌లపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ఇడి పంపిన లేఖను రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయం తీసుకున్నదని, ఏమాత్రం తొందరపడలేదని మంత్రి రమేష్ చెన్నితాల స్పష్టంచేశారు. న్యాయ సలహా ఆధారంగా ప్రభుత్వం ఈ విషయంలో ప్రాథమిక విచారణకు ఆదేశించాలని నిర్ణయించిందని, హైకోర్టు ఆదేశించిన తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని మంత్రి చెప్పారు. అక్టోబరు 9నాటి ఉత్తర్వుకు వ్యతిరేకంగా హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు పినరయ్ విజయన్, ఇతరులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది.

# శాంతిభద్రతల పరిరక్షణలో...

# బిజెపి సర్కారు పూర్తి వైఫల్యం

మణిపూర్ హింసపై కాంగ్రెస్ ధ్వజం



**న్యూఢిల్లీ :** మణిపూర్ రాష్ట్రంలో బిజెపి అసమర్థ ప్రభుత్వం కారణంగా అక్కడ శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని కాంగ్రెస్ నిప్పులు చెరిగింది. వ్యూహాత్మకంగా కీలక సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌లో కొనసాగుతోన్న రక్తపాతం శాంతిభద్రతలు సజావుగా కొనసాగడంలో, రాజ్యాంగ హక్కులు పరిరక్షించడంలో, జాతీయ భద్రను రక్షించడంలో బిజెపి విఫలమైందనడానికి తీవ్రమైన నిదర్శనమని బుధవారం కాంగ్రెస్ పార్టీ బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్‌షాలకు మూడు ప్రశ్నలు సంధించారు. వారు చర్యలు తీసుకోవడానికి ముందు ఇంకా ఎన్ని అమాయక ప్రాణాలు కోల్పోవాలి అని నిలదీశారు. బిజెపి అసమర్థత కారణంగా మణిపూర్ రాష్ట్రం మళ్లీ రక్తసిక్తం అవుతోంది. తాజా హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడం తీవ్రంగా ఖండించదగిన విషయం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి'అని ఆయన తన 'ఎక్స్' పోస్టులో తెలిపారు.'మే 2023 నుంచి 300మందికి పైగా ప్రజల అమూల్యమైన ప్రాణాలు కోల్పోగా, 24,530మంది దయనీయ పరిస్థితులలో సహాయక శిబిరాలలో తలదాచుకునే పరిస్థితి నెలకొందని మల్లికార్జున్ ఖర్గే ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సుదీర్ఘ విషాదం ప్రభావాన్ని మహిళలు, పిల్లలు, బలహీనకుటుంబాలు భరిస్తూనే ఉన్నాయని ఖర్గే తెలిపారు. 'రాష్ట్రపతి పాలన విధించడం, ముఖ్యమంంత్రిని మార్చేసి సొంత ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేయడం వంటి బిజెపి రాజకీయ కుతంత్రాలు ఏ మాత్రం శాంతిని చేకూర్చలేదు. హింస చెలరేగిన తర్వాత దాదాపు 29నెలల పాటు మణిపూర్‌లో అడుగుపెట్టని ప్రధాని మోదీ, పార్లమెంట్‌లో ఇచ్చిన హామీ విషయంలో ఘోరంగా విఫలం అయ్యారు 'అని ల్లి కార్జున్ ఖర్గే నిప్పులుచెరిగారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి అని మల్లి కార్జున్ ఖర్గే అన్నారు. '2023జూన్‌లో అమిత్‌షా ఏర్పాటు చేసిన శాంతి కమిటీకి ఏమైంది?. ఈ సున్నితమైన సరిహద్దు రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి , పౌరులను రక్షించడానికి కొనసాగుతున్నభద్రతా సవాళ్లను పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?' అని మల్లి కార్జున్ ఖర్గే ప్రశ్నలు సంధించారు.

# టైగర్ ష్రాఫ్ కాదు... లక్ష్యం సల్మాన్ ఖానే...

## వివరాలు వెల్లడించిన పోలీసులు

**ముంబయి:** బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై జరిగిన కాల్పులు ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. జుహులో జరిగిన కాల్పుల ఘటనలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అసలు లక్ష్యం బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ అని, అయితే, బాంద్రా (వెస్ట్) బ్యాండ్‌స్టాండ్‌లోని సల్మాన్ ఖాన్ నివాసం వద్ద షూటర్లు రెక్కీ నిర్వహించినప్పటికీ, అక్కడ ఉన్న కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చూసి వెనక్కి తగ్గారని పోలీసులు తెలిపారు. దాంతో తమ పథకాన్ని మార్చుకుని, ఎలాంటి పోలీసు భద్రత లేని నటుడు టైగర్ ష్రాఫ్‌ను సులభమైన టార్గెట్‌గా ఎంచుకున్నారని దర్యాప్తులో వెల్లడైందని అన్నారు. టైగర్ ష్రాఫ్ ప్రతి ఆదివారం జుహులోని పుష్ప నర్సీ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ ఆడుతుంటారని ఆయన అభిమానుల సోషల్ మీడియా పోస్టుల ద్వారా ముఠా తెలుసుకుంది. బిష్ణోయ్ ముఖ్య అనుచరుడు అమిత్ పండిట్ ఆదేశాల మేరకు, పిస్టళ్లతో సిద్ధమైన ఇద్దరు షూటర్లు మైదానం వద్ద కాపు కాశారు. ష్రాఫ్ కారు గేటు దాటి బయటకు వస్తున్న సమయంలో ఆయనపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో టైగర్ ష్రాఫ్ తటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ కాల్పుల ఘటనకు సంబంధించి 18 ఏళ్ల ఫూల్ సింగ్, రెహాన్ అన్సారీ అనే ఇద్దరు షూటర్లతో పాటు, వారికి బైక్‌తో సహకరించిన హతిక్ కుమార్ (22) అలియాస్ రోషన్ రాము మహతోను రాజస్థాన్‌లోని కోటాలో ముంబై పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని ట్రాన్సిట్ రిమాండ్‌పై రోడ్డు మార్గంలో ముంబైకి తరలించారు. నిందితుల ఫోన్లను స్వాధీనం చేసుకుని, హ్యాండ్లర్లకు చేరవేసిన ఫోటోలు, వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాల్పుల ఘటన నేపథ్యంలో సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద ముంబై పోలీసులు భద్రతను మరింత పెంచి, ముందస్తు జాగ్రత్తగా రోడ్లపై బారికేడ్లను ఏర్పాటు చేశారు. 1998లో జోధ్‌పూర్‌లో సినిమా షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ కృష్ణజింకను (బ్లాక్‌బక్) వేటాడారన్న ఆరోపణలతో ఈ వివాదం మొదలైంది. రాజస్థాన్‌లోని బిష్ణోయ్ సమాజం కృష్ణజింకను పవిత్రంగా భావిస్తుంది.

# భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చడమే లక్ష్యం: అమిత్ షా

**న్యూఢిల్లీ:** 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రానున్న వదేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. ఢిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ వదున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. వదు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతుంది' అని షా తెలిపారు. దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సిఆర్‌పిఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు.

**అమర పోలీసులకు ప్రధాని మోడి నివాళులు**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఎక్స్ మాధ్యమంలో ప్రధాని నరేంద్ర మోడి నివాళులర్పించారు. శాంతి భద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి విషయాల్లో పోలీసుల కృషి వెలకట్టలేనిదని ప్రధాని కొనియాడారు.











Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**ప్రజాపక్షం/నల్లగొండ(నార్కెట్ పల్లి):** మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన రైతు దొడ్డి సాగర్ (36) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదం నింపింది.కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాగర్ కొన్నేళ్లుగా పత్తి, వరి సాగుతో పాటు పౌల్ట్రీ వ్యాపారం చేస్తున్నాడు. వ్యవసాయం, వ్యాపారం కోసం వివిధ బ్యాంకులు, ప్రైవేట్ వ్యక్తుల వద్ద సుమారు రూ. 50 లక్షల వరకు అప్పు చేశాడు. గత రెండు సీజన్లుగా పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, పౌల్ట్రీ వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఈ నెల 18న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నల్లగొండలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి 20న మృతి చెందాడు.మృతుడికి భార్య దివ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య దివ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్కెట్ పల్లి సీఐ సిరికొండ సురేష్ తెలిపారు. సాగర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## దసరా నాడు రాజుపేటలో హత్యాయత్నం భూ వివాదమే కారణం



**ప్రజాపక్షం/తిప్పర్తి:** మండలంలోని రాజుపేట గ్రామంలో దసరా పండుగ రోజు దారుణం చోటుచేసుకుంది. భూ వివాదం నేపథ్యంలో పథకం ప్రకారం హత్యాయత్నం జరిగింది. ఈ ఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. రాజుపేట గ్రామానికి చెందిన బత్తిని రమేష్ కు,అదే గ్రామానికి చెందిన బైరోజు లక్ష్మయ్యకు ఖాళీ స్థలం విషయంలో చాలా రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదంలో కొల్లు దుర్గయ్య పెద్దమనిషిగా వ్యవహరించారు.అక్రమ ప్రవేశం విషయంలో బత్తిని రమేష్ పై తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదైంది.ఈ కేసు పెట్టడానికి కొల్లు దుర్గయ్యనే కారణమని భావించి బత్తిని రమేష్ అతనిపై పగ పెంచుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో మే 2026లో కూడా కొల్లు దుర్గయ్యపై బత్తిని రమేష్, అతని భార్య, బత్తిని వెంకటరమణ,కొడుకు బత్తిని ముఖేష్ కలిసి దాడి చేసి గాయపరిచారని సమాచారం.పగ చల్లారకపోవడంతో ఎలాగైనా దుర్గయ్యను చంపాలని పథకం వేసుకున్న నిందితులు,గ్రామంలోనే దుర్గయ్యతో భూమి పంచాయతీలు ఉన్న బత్తిని శ్రీను,బత్తిని పురుషోత్తం,బత్తిని భగత్ లను కూడగట్టుకున్నారు. సాయంత్రం 6:30 గంటలకు కొల్లు దుర్గయ్య తన కొడుకు కొల్లు మణిగౌడ్, తమ్ముళ్లు కొల్లు శీను,కొల్లు వినోద్ తో కలిసి దసరా పండుగ సందర్భంగా రాజుపేట గ్రామంలోని గౌడ సంఘం ఆఫీస్ దగ్గర గల రేణుక ఎల్లమ్మ గుడి వద్ద జమ్మి చెట్టు వద్దకు వెళుతుండగా,అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న నిందితులు గొడవ పెట్టుకుని కర్రలు,గొడ్డలి,బెల్టులతో దాడి చేసి చంపే ప్రయత్నం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అడ్డుకోబోయిన కొడుకు,తమ్ముళ్లపై కూడా దాడి చేసి గాయపరిచారు. తీవ్ర గాయాలైన కొల్లు దుర్గయ్యను హైదరాబాద్ ఆసుపత్రికి, కొల్లు శీనును నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కొల్లు దుర్గయ్య కొడుకు కొల్లు మణిగౌడ్ ఫిర్యాదు మేరకు తిప్పర్తి ఎస్ఐ ఇరుగు రవి హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పుల్లారెడ్డి స్వీట్ హౌస్ అధినేతకు గుత్తా నివాళి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్**: పట్టణంలో ప్రముఖ పుల్లారెడ్డి స్వీట్ హౌస్ అధినేత బండ శ్రీనివాస్ రెడ్డి అకాల మరణం చెందడంతో బుధవారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. శ్రీనివాస్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గుత్తా మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో పుల్లారెడ్డి స్వీట్ హౌస్ ఏర్పాటు చేసి నాణ్యమైన స్వీట్స్‌ను ప్రజలకు అందించిన వ్యక్తి బండ శ్రీనివాస్ రెడ్డి అని,ఆయన మృతి పట్టణ ప్రజలకు,కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,బీరవెల్లి గోపాల్ రెడ్డి,పాదూరి ఇంద్రసేనారెడ్డి,యామ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే సాగునీరు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని రైతాంగానికి తక్షణమే సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండల కేంద్రంలోని నీటిపారుదల ఉప కార్యనిర్వహక ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాగునీటి సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎల్ 34, ఎల్35, ఎల్36 లిఫ్ట్‌ల ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి, మండలంలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే సాగుచేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా అరికట్టి ప్రతి ఒక్కరూ బట్టల సంచులను వినియోగించాలని లైన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు. బుధవారం స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా బట్టల సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ జెడ్ సి క్యామ వెంకటేశం మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలగడమే కాకుండా ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.నిర్లక్ష్యం వహిస్తే ఆసుపత్రుల పాలై ఆరోగ్యం కోసం రూ.1 లక్ష వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అనుముల సైదిరెడ్డి, సెక్రటరీ ఎన్. నరసింహారెడ్డి, డి సి బి. కిరణ్ కుమార్, నేతి వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం.. జాతికి స్ఫూర్తిదాయకం

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ప్రజల రక్షణలో ప్రాణత్యాగం.. పోలీస్ అమరులకు ఘన నివాళి: కలెక్టర్ చంద్రశేఖర్,ఎస్పి శరత్ చంద్ర పవార్





**ప్రజాపక్షం/నల్లగొండ:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 21న నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఐఏఎస్, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తో పాటు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, అధికారులు అమరుల సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం,కర్తవ్యనిష్ఠ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. నేరాల నియంత్రణ,మహిళలు,బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ,సైబర్ నేరాలపై అవగాహన, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీసు విధి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల పట్ల బాధ్యత, దేశం పట్ల నిబద్ధతతో కూడిన పవిత్రమైన కర్తవ్యమని అన్నారు.నల్లగొండ జిల్లాలో విధి నిర్వహణలో ఇప్పటివరకు 15 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది అమరులయ్యారని వెల్లడించారు.దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ప్రజల రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, డీఎస్పి కె. శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పి శ్రీనివాస్,సీఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది,పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాల నుంచి స్ఫూర్తి పొందాలి

సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు రక్షణ కల్పిస్తూ విధి నిర్వహణలో అమరులైన పోలీసు వీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పి కె.నరసింహ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం,ఫ్లాగ్ డే సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 154 మంది అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి చదివి వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినం కేవలం వారిని స్మరించుకునే రోజు మాత్రమే కాదని,వారి త్యాగాల నుంచి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత నిబద్ధతతో సేవ చేయాలని ప్రతిజ్ఞ చేసే రోజని అన్నారు.సూర్యాపేట గడ్డపై అమరులైన వీరులను ఆయన గుర్తు చేసుకున్నారు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌పై నక్సల్స్ దాడిలో హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్,సూర్యాపేట హైటెక్ బస్టాండ్ వద్ద 2015 ఏప్రిల్ 2న ఉగ్రవాదుల దాడిలో కానిస్టేబుల్ ఎం.లింగయ్య, హోంగార్డు కె.మహేష్,నాగారం పీఎస్ పరిధిలో వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ శీలం కమలాకర్ ప్రాణత్యాగం చేశారని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వారి సంక్షేమాన్ని పరిరక్షించడం తమ బాధ్యత అని అన్నారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జానయ్య పరేడ్ కమాండర్‌గా వ్యవహరించగా, ఆర్మ్‌డ్ డీఎస్పి నరసింహాచారి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పి లు ప్రసన్న కుమార్,శ్రీనివాస్ రెడ్డి,నరసింహాచారి,ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు,ఎస్ఐలు,పోలీసు సంఘం నాయకులు రమేష్,కిరణ్,అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పార్టీ నిబంధనలు, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానానికి నివేదించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయదశమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం, పార్టీ, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందడుగు వేస్తూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం ప్రతి వార్డులో నాయకులు శ్రమించాలని సూచించారు. నియోజకవర్గానికి ఇప్పటికే 3,000 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా, పట్టణానికి అదనంగా మరొక 1,700 ఇళ్లు మంజూరు కానున్నాయని తెలిపారు. దీపావళి సమయానికి ప్రతి వార్డుకు 20 నుంచి 25 ఇళ్ల చొప్పున కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో పారదర్శకంగా పంపిణీ ప్రక్రియ సాగుతుందని వివరించారు. దామరచర్ల మండలంలో తొలి విడత 150 ఇళ్లకు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన ఉంటుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీపావళి నాటికి పట్టణ ఫ్లై ఓవర్ పనులను మంత్రులతో ప్రారంభింపజేస్తామని చెప్పారు. పాత పార్టీ భవనాన్ని తొలగించి అన్ని వసతులతో నూతన భవనం నిర్మిస్తామని, సాగర్ రోడ్డులోని విగ్రహాలను ఎన్ఎస్పీ గ్రౌండ్ లోకి మారుస్తామని తెలిపారు. పట్టణ సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ టౌన్ ప్రెసిడెంట్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యం

ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నాం

దసరా వేడుకల్లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం లేదని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు రైతులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లింగాల వెంకన్న,పన్నాల రాఘవరెడ్డి,శివాలయం గుడి చైర్మన్ ఉప్పల రమేష్,నాయకులు కొండ వెంకన్న గౌడ్,మట్టిపల్లి వీరు,యాసరపు వెంకన్న,గాజుల సుకన్య శ్రీనివాస్,బాణాల రాంరెడ్డి,పన్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.



## హోరాహోరీగా సాగిన ఫైనల్ ఫోరు



**ప్రజాపక్షం/చింతలపాలెం:** చింతలపాలెం మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువతను క్రీడలను ప్రోత్సహించేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహంగా హోరాహోరిగా సాగి విజయవంతంగా మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గత నాలుగు రోజుల పాటు కొనసాగిన క్రికెట్ పోటీలు ముగియడంతో సిపిఎం గ్రామ కార్యదర్శి జంగాల పుల్లయ్య, శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి, యూత్ నాయకులు యరబోలు నాని మాట్లాడుతూ క్రీడల పట్ల యువకులు ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు చాల విలువైనవని, క్రికెట్ ఆటలతో పాటు బ్యాడింటన్, ఖోఖో కబడ్డీ పోటీల్లో సైతం రాణించాలని యువతకు సూచించారు. క్రీడలతో పాటు చదువుపట్ల యువకులు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో సర్వశక్తులు ఒడ్డి ఆడిన ఫేవరేట్ గణపవరం మదీనయూత్ చింతలపాలెం జట్టు తలపడగా ఆఖరి ఓవర్ వరకు నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ పోరులో విజేత గణపవరం జట్టు ట్రోపిని అందుకుంది. అనంతరం క్రికెట్‌పోటీల్లో విజేతగా నిలిచిన గణపవరం జట్టుకు ప్రథమస్థానం 12వేల రూపాయలు అందుకుంది. మదీనయూత్ పదివేల రూపాయలు మామిడి వెంకటేశ్వర్లు, తృతీయ బహుమతి 8వేలు, గాంధీనగర్ తండా జట్టుకి నాల్గవ బహుమతి 6వేల, ఐదవ బహుమతి ఫ్రెండ్స్ యూత్‌కి 4వేల రూపాయలు గెలుచుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో క్రికెట్ ఆడుతున్న జమ్ జమ్ కేఫ్ అండ్ సంగం మిల్క్ పార్లర్ ప్రోఫెటర్ షేక్ అబ్దుల్ రహీం 100 మజ్జిగ ప్యాకెట్లను క్రీడాకారులకు బహుకరించి దాహన్ని తీర్చారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర యూత్ కమిటి సభ్యులు మామిడి వెంకటేష్, అమరబోయిన సాయి, హనుమంతరావు, దుర్గారావు, అనిల్, నవీన్, రవి పాల్గొన్నారు.

## నార్కెట్ పల్లిలో వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



**ప్రజాపక్షం/నల్లగొండ(నార్కెట్ పల్లి): మండల** కేంద్రానికి చెందిన హోటల్ వ్యాపారి గూడాల మస్తానయ్య అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు.ఈ నెల 19న మధ్యాహ్నం తన బావ దేవూరి హరి ప్రసాద్‌కు వాట్సాప్‌లో బావా,నీ ఇజ్జత్ తీస్తున్నాను,నన్ను క్షమించు అంటూ వాయిస్ మెసేజ్ పంపి,ఆ తర్వాత నుండి కనిపించడం లేదు.అప్పటి నుండి అతని ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉంది.కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు.దీంతో హరి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కెట్ పల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ సిరికొండ సురేష్ కోరారు.



## వెంకటయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం/దేవరకొండ :** గుండెపోటుతో అకాల మరణం చెందిన సిపిఐ సానుభూతిపరులు ఉప్పునుంతల వెంకటయ్య మరణం బాధాకరం అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, పల్లా నర్సింహారెడ్డిలు అన్నారు. బుధవారం ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, గ్రామశాఖ కార్యదర్శి రంగారెడ్డి, ఆంజనేయులు, యాదయ్య, భారీములు, జంగయ్య, రమేష్, రాములు ఉన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలో దసరా వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తన సతీమణి సునీతారెడ్డితో కలిసి కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో,జమ్మిగడ్డలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జమ్మి పూజ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వెంకటరెడ్డి తదితరులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన దసరా వేడుకలకు హాజరయ్యారు.జమ్మిగడ్డలో జరిగిన వేడుకలకు హాజరై జమ్మిచెట్టుకు పూజలు చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ చైర్మన్ కొప్పుల వెంకటరెడ్డి జమ్మిచెట్టుకు కోరికల చీటీని సమర్పించి, అనంతరం శాంతి కపోతాలను,బెలూన్లను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న,మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**వసతుల కల్పనలో విఫలం** : జిల్లా కేంద్రంలో దసరా,ఇటీవల ముగిసిన బతుకమ్మ పండుగలకు మున్సిపాలిటీ సరైన వసతులు కల్పించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కూడా ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను మందలించారు.ఇకపై ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని ఆదేశించారు.

## దసరా వేడుకలు.. ప్రత్యేక పూజలు చేసిన మేయర్ దంపతులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : దసరా పండుగ పర్వదినాను పురస్కరించుకొని పట్టణంలోని రామగిరిలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జమ్మిపూజ అనంతరం ఆలయ ప్రాంగణంలో దసరా వేడుకలు ప్రారంభమయ్యాయి.విజయదశమి పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్, పలువురు కార్పొరేటర్లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



‘రణబీర్ కపూర్, రాకింగ్ స్టార్ యశ్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ‘రామాయణం’ వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డిఎన్ ఈజీ, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.’

# రీల్

## 30న థియేటర్లలోకి ‘ఆదర్శ కుటుంబం



విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న అత్యంత ఆసక్తికరమైన చిత్రం ‘ఆదర్శ కుటుంబం – హౌస్ నెం. 47’ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. కుటుంబ అను బంధాలు, భావోద్వేగాలు, వినోదం, హాస్యం, యాక్షన్‌తో అన్ని వయసుల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రం సిద్ధమవుతోంది. దాదాపు 20 ఏళ్ల తర్వాత విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో ‘ఆదర్శ కుటుంబం – హౌస్ నెం. 47’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, యువినా, రాజ్ ప్రజ్వల్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, ఉదయ్‌బీర్ సంధు, వెన్నెల కిషోర్, రఘుబాబు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీమతి మమత సమర్పిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రవి కె. చంద్రన్ ఛాయాగ్రహణం అందిస్తుండగా, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఏ.ఎస్. ప్రకాశ్ కళా దర్శకత్వం వహిస్తున్నారు. తమన్ ఎస్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. కెవిన్ కుమార్ ఫైట్స్‌ను రూపొందించారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్ ఎస్, ఛాయాగ్రహణం: రవి కె. చంద్రన్, ఎడిటింగ్: నవీన్ నూలి, కళా దర్శకత్వం: ఏ.ఎస్. ప్రకాశ్, ఫైట్స్: కెవిన్ కుమార్, నిర్మాత: ఎస్. రాధాకృష్ణ .

## ‘తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు’ పోస్టర్ రిలీజ్



కన్నడ చిత్ర పరిశ్రమలో ‘సుప్రీమ్ స్టార్’గా గుర్తింపు తెచ్చుకున్న భార్గవ్ హీరోగా, దర్శకుడిగా తెరకెక్కిస్తున్న కొత్త సినిమా ‘తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు’. ఆరియా మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో రూపొందిస్తున్నారు. కొసల క్రియేటివ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై బండి నాగరాజు నిర్మిస్తుండగా.. మద్దినేని రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన 70 శాతం చిత్రీకరణ పూర్తి చేశారు. దసరా పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా ‘తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు’ సినిమా పోస్టర్ లాంచ్ జరిపారు. ప్రొడ్యూసర్ బండి నాగరాజు , డైరెక్టర్ హీరో భార్గవ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. . భార్గవ్,, ఆరియా మీనన్, సాయి కిషోర్ ఎన్ జి , యాషానా సన్నప్పనవర్, ఛత్రపతి శేఖర్,సుజాత రుద్రవరపు, ప్రేమ సాగర్, బెంగుళూరు రజినీ ,మైసూరు సుజాత,,కిల్లి క్రాంతి, , టేకాంతి తేజ, , గడ్డము నవీన్, జబర్దస్త్ శాంతకుమార్, లుంగి మామ తదితరులు నటిస్తున్నారు.

## ‘అన్నయ్య పానం’ పాట ఆవిష్కరణ



హీరో శర్వానంద్ తాజాగా నటిస్తున్న యాక్షన్ డ్రామా ‘భోగి’. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 1960ల ప్రారంభంలో మహారాష్ట్ర–ఆదిలాబాద్ సరిహద్దు నేపథ్యంలో సాగుతుంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తుండగా, లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. గ్రామీణ సంప్రదాయాలు, మానవ సంబంధాలు, సామాజిక పరిస్థితులతో ముడిపడిన సహజమైన పల్లెటూరి ప్రపంచాన్ని ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఈ చిత్రం నుంచి తొలి పాట ‘ఎగిలి వారంగ’ సినిమాలోని పల్లె వాతావరణంతో కూడిన సంగీత ప్రపంచాన్ని పరిచయం చేసింది. ఈ సినిమా నుంచి రెండో పాట ‘అన్నయ్య పానం’ ను విడుదల చేశారు. ఐదుగురు చెల్లెళ్లపై ఒక అన్నయ్య చూపించే నిస్వార్థమైన ప్రేమ, ఆప్యాయతలను హృద్యంగా ఆవిష్కరించే ఈ పాటతో పాటు, ప్రధాన జంట ప్రేమకథకు సంబంధించిన కొన్ని అందమైన క్షణాలను కూడా చూపించారు.ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్‌తో పాటు డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. కిశోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు.

## ‘రామాయణం’ కొత్త చరిత్ర సృష్టించాలి

### నిర్మాత దిల్ రాజు




రణబీర్ కపూర్, రాకింగ్ స్టార్ యశ్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ‘రామాయణం’ వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డిఎన్ ఈజీ, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్ర ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే భారీ అంచనాలను నెలకొల్పింది. రెండు భాగాల సినిమాటిక్ ఇతిహాసంగా ‘రామాయణం’ రూపొందుతోంది. తొలి భాగం 2026 నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌విసి ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ హైదరాబాద్‌లో గ్రాండ్ తెలుగు ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ ఇది చాలా ప్రతిష్టాత్మకమైన సినిమా. హాలీవుడ్‌లో సోనీ సంస్థ ఈ సినిమాను రిలీజ్ చేస్తోంది. నార్త్‌లో కరణ్ జోహార్ రిలీజ్ చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో నమిత్ ని కలిసినప్పుడు 3డీ లో ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విజువల్స్ చూపించారు. మైండ్ బ్లోయింగ్ అనిపించాయి. మీరు థియేటర్‌లో అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ చేయబోతున్నారు. నితీష్ ‘దంగల్’ సినిమాతో ఇండియన్ సినిమాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లారు. ఇందులో సీత పాత్రలో నటించిన సాయి పల్లవి మన తెలుగు అమ్మాయి. ఇప్పుడు ఆమె ‘రామాయణం’తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందబోతోంది. అలాగే ఇందులో శూర్పణఖ పాత్రలో నటించిన రకుల్ కూడా మన దగ్గర ఎన్నో సినిమాలు చేశారు. యశ్ గారు ఇండియన్ సినిమాలోనే ఒక చరిత్ర సృష్టించారు. రేపటి నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అవుతున్నాయి. . ప్రీరిలీజ్ ఈవెంట్ లో నటుడు యశ్ , రణబీర్ కపూర్ , హీరోయిన్ సాయి పల్లవి , రవి దూబే , రకుల్ ప్రీత్ సింగ్, డైరెక్టర్ నితేష్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రా, కరణ్ జోహార్ పాల్గొన్నారు.

## మార్చి 5న రానున్న ‘ఎల్లమ్మ’



సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం ‘ఎల్లమ్మ’, జాతీయ అవార్డు గ్రహీత, ‘బలగం’ దర్శకుడు వేణు యెల్దండి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాత దిల్ రాజు సమర్పణలో, శిరీష్ నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. సాంస్కృతిక సంప్రదాయాల నేపథ్యంలో భావోద్వేగాలతో కూడిన కథగా ‘ఎల్లమ్మ’ను తీర్చిదిద్దుతున్నారు. దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమా వరల్డ్‌వైడ థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను 2027 మార్చి 5గా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ‘ఎల్లమ్మ’ 2027 మార్చి 5న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## భక్తిరస థ్రిల్లర్‌గా ‘వృషకర్మ’



యువ సామ్రాట్ నాగచైతన్య చిత్రం ‘వృషకర్మ’ విభిన్నమైన నేపథ్యంతో రూపొందుతున్న మైథలాజికల్ థ్రిల్లర్. కార్తీక్ దండు దర్శకత్వంలో ఎస్‌విసిసి బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి రూపొందిస్తున్నారు. బాపినీడు సమర్పిస్తుండగా, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశకు చేరుకోగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం తాజాగా ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, స్పర్శ్ శ్రీవాస్తవ విలన్ పాత్రలో కనిపించనున్నారు. జయరామ్, బేబీ కియారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి రాగుల్ డి. హెరియన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అజనీష్ బి. లోక్‌నాథ్ సంగీతాన్ని అందిస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. నాగచైతన్య, మీనాక్షి చౌదరి, స్పర్శ్ శ్రీవాస్తవ, జయరామ్, బేబీ కియారా తదితరులు నటిస్తున్నారు.

# క్రీడ

## 99 పరుగులకే ఆలౌట్!



దక్షిణాఫ్రికాలోని సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ నాలుగో రోజున దక్షిణాఫ్రికా బౌలర్లు ఊచకోత కోశారు. ఆతిథ్య జట్టు విధించిన భారీ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ లైనప్ పూర్తిగా కుప్పకూలింది. లెఫ్ట్‌ఆర్మ్ పేసర్ మార్కో జాన్సెన్ బౌలింగ్ ధాటికి ఆసీస్ కేవలం 99 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో 326 పరుగుల కొండంత అధిక్యాన్ని సాధించిన దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాపై ఫాలో ఆన్‌ను అమలు పరిచింది.

**మార్కో జాన్సెన్ విధ్వంసం**

సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాట్‌తో 85 పరుగులు చేసి సంచలనం సృష్టించిన మార్కో జాన్సెన్ బంతితోనూ ఆస్ట్రేలియాను ముప్పుతిప్పలు పెట్టాడు. నాలుగో రోజు ఆట ప్రారంభంలోనే తాను వేసిన మొదటి బంతికే నైట్ వాచ్‌మన్ స్కాట్ బోలాండ్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఆ వెంటనే ప్రమాదకరమైన ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసి ఆసీస్‌ను కోలుకోలేని దెబ్బతీశాడు. లంచ్ విరామానికి ముందే తన రెండో స్పెల్‌లో వరుసగా మాట్ రెన్‌షా(12), అలెక్స్ క్యారీ(0)లను పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత బ్యూ వెబ్‌స్టర్‌ను ఔట్ చేయడం ద్వారా మార్కో జాన్సెన్ తన ఐదు వికెట్ల ప్రదర్శనను పూర్తి చేసుకుని కంగారూల పతనాన్ని శాసించాడు.

**స్టీవ్ స్మిత్ ఒంటరి పోరాటం**

ఓ వైపు వికెట్లు వరుసగా పడుతున్నా ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ స్టీవ్ స్మిత్ క్రీజులో నిలబడి పోరాడాడు. మెడ గాయంతో తీవ్ర ఇబ్బంది పడతూ, రెండు సార్లు స్టేడియంలోనే వైద్య చికిత్స తీసుకున్నప్పటికీ స్టీవ్ స్మిత్ తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో జాన్సెన్, కగిసో రబాడాల బౌలింగ్‌ను తట్టుకున్నాడు. జట్టు తరఫున అత్యధికంగా 28 పరుగులు చేసిన స్టీవ్ స్మిత్‌ను చివరకు వియాన్ ముల్డర్ క్లీన్ బౌల్డ్ చేయడంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 99 పరుగులకే ముగిసింది.

**దక్షిణాఫ్రికా ఆధిక్యం.. ఫాలో ఆన్ నిర్ణయం**

తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 425 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాపై 326 పరుగుల భారీ ఆధిక్యాన్ని సాధించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఆస్ట్రేలియాపై సఫారీలకు ఇది మూడో అతిపెద్ద తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం. గతాన్ని పరిశీలిస్తే ఆస్ట్రేలియాపై ఇంత పెద్ద ఆధిక్యం సాధించిన ప్రతిసారీ దక్షిణాఫ్రికానే విజయం వరించింది. సౌతాఫ్రికా స్టార్ పేసర్ అన్రిచ్ నోర్జే గాయంతో స్టేడియాన్ని వీడినప్పటికీ.. కెప్టెన్ ప్రత్యర్థిపై ఏ మాత్రం జాలి చూపకుండా ఫాలోఆన్ ఆడించాలని నిర్ణయించుకున్నాడు.

ఈ శతాబ్దంలో మూడో సారి మాత్రమే..

ఆస్ట్రేలియా వంటి బలమైన జట్టు ఫాలో ఆన్ ఆడవలసి రావడం అంతర్జాతీయ క్రికెట్లో అత్యంత అరుదైన సంఘటన. ఈ శతాబ్దంలో ఆస్ట్రేలియా టెస్టుల్లో ఫాలోఆన్ ఆడటం ఇది కేవలం మూడోసారి మాత్రమే. అంతకుముందు 2005 యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్‌పై ట్రెంట్ బ్రిడ్జ్ టెస్టులోనూ, 201819 బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో భారత్‌పై సిడ్నీ టెస్టులోనూ ఆసీస్ ఫాలోఆన్ ఆడింది. దర్బన్‌లో జరిగిన తొలి టెస్టులో 214 పరుగుల తేడాతో ఓడిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా ఈ మ్యాచ్‌లో మార్కో జాన్సెన్ ఆల్‌రౌండ ప్రదర్శనతో సిరీస్‌ను సమం చేసే దిశగా అడుగులు వేస్తోంది.

## టీ20 వరల్డ్ కప్ 2027 షెడ్యూల్ విడుదల



ఐసిసి అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2027 షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. మహిళల క్రికెట్ పరిధిని విస్తరించడం, కొత్త ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో 2023లో ప్రారంభమైన ఈ టోర్నమెంట్.. ఇప్పుడు మూడో ఎడిషన్‌కు చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత యువ జట్టు మళ్లీ టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి సిద్ధమవుతోంది.

టోర్నీ వేదికలు, తేదీలు

ఈ ప్రపంచ కప్ 2027 జనవరి 21 నుంచి బంగ్లాదేశ్, నేపాల్ దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. మొత్తం 16 జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో 41 మ్యాచ్‌లు జరగనున్నాయి. బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్. సిల్హెట్ స్టేడియాలతో పాటు నేపాల్‌లోని ఖాట్మండులో ఉన్న త్రిభువన్ యూనివర్సిటీ గ్రౌండ్ అప్పర్ ముల్పానీ మైదానాలు ఈ మ్యాచ్‌లకు వేదికగా నిలవనున్నాయి.

**భారత్, పాకిస్తాన్ గ్రూపుల వివరాలు**

హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న భారత జట్టు గ్రూప్ ఏలో చోటు దక్కించుకుంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు ఐర్లాండ్, నేపాల్, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను జనవరి 22న వెస్టిండీస్‌తో ఆడనుంది. ఆ తర్వాత జనవరి 24న నేపాల్‌తో, జనవరి 26న ఐర్లాండ్‌తో తలపడనుంది. మరోవైపు పాకిస్తాన్ జట్టు గ్రూప్–బిలో ఉంది. దీనివల్ల గ్రూప్ దశలో భారత్‌పాకిస్తాన్ మ్యాచ్ జరగదు.

గ్రూప్ ఏ: భారత్, ఐర్లాండ్, వెస్టిండీస్, నేపాల్
గ్రూప్ బి: దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ పాకిస్తాన్, సమోవా
గ్రూప్ సి: ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, నైజీరియా, యుఎఇ
గ్రూప్ డి: ఇంగ్లాండ్, శ్రీలంక, అమెరికా, స్కాట్లాండ్

**టోర్నీ ఫార్మాట్, ఫైనల్ మ్యాచ్**

జనవరి 26 నాటికి గ్రూప్ దశ మ్యాచ్‌లు పూర్తవుతాయి. ప్రతి గ్రూప్ దశ నుంచి అర్హత సాధించిన జట్లు సూపర్ సిక్స్ దశకు చేరుకుంటాయి. సూపర్ సిక్స్ గ్రూపుల్లో టాప్2లో నిలిచే నాలుగు జట్లు సెమీఫైనల్స్ కు అర్హత సాధిస్తాయి. రెండు సెమీఫైనల్ మ్యాచ్ లు ఫిబ్రవరి 4న చిట్టగాంగ్ లో జరుగుతాయి. ప్రపంచ కప్ ఫైనల్ పోరు ఫిబ్రవరి 6న జరగనుండగా.. వర్షం లేదా ఇతర ఆటంకాల కోసం ఫిబ్రవరి 7ను రిజర్వ్ డేగా కేటాయించారు.

## ఆయన అంటేనే భయపడుతున్న కివీస్



న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా రేపటి నుంచి భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్‌కు ముందు భారత యువ బ్యాటర్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో అవకాశం దక్కితే ఆయనను అడ్డుకోవడం తమ బౌలర్లకు పెద్ద సవాలు అని.. అందుకే ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేశామని తెలిపారు.

**వైభవ్ సూర్యవంశీపై కివీస్ వ్యూహం**

భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో అవకాశం లభించడం కష్టమని చెప్పినప్పటికీ.. న్యూజిలాండ్ యాజమాన్యం మాత్రం ఆ యువ ఆటగాడిపై దృష్టి సారించడం గమనార్హం. మీడియా సమావేశంలో శాంట్నర్ మాట్లాడుతూ.. ‘వైభవ్ సూర్యవంశీ ఐపిఎల్‌లో ఎంతటి విధ్వంసకర బ్యాటింగ్ చేశాడో మేమందరం చూశాం. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజు శాంసన్ అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ.. వైభవ్ సూర్యవంశీ ఎంత ప్రమాదకరమైన ఆటగాడో మాకు తెలుసు. ఒకవేళ ఆయనకు ఈ సిరీస్‌లో ఆడే అవకాశం వస్తే ఆయన దూకుడును అడ్డుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం‘ అని స్పష్టం చేశారు.

**భువనేశ్వర్ కుమార్‌తో ఎదురయ్యే సవాలు**

దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత టీ20 జట్టులోకి వచ్చిన స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ గురించి కూడా శాంట్నర్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూజిలాండ్ పరిస్థితులు భువీ బౌలింగ్ శైలికి బాగా సరిపోతాయి. ఇండియాలో ఫ్లాట్ పిచ్‌లపైనే బంతిని ఇరువైపులా స్వింగ్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. ఇక్కడ మైదానంలో పిచ్ నుంచి కొద్దిగా సహకారం లభించినా భువీ ఎంతో ప్రమాదకరంగా మారతాడు. ఆయనను ఎదుర్కోవడం మా బ్యాటర్లకు పెద్ద సవాలే‘ అని శాంట్నర్ వెల్లడిచారు.

**సిరీస్‌లో బౌలర్లదే పైచేయి కానుందా?**

వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఈ సిరీస్‌లో బౌలర్ల ఆధిపత్యం పెరిగే అవకాశం ఉందని శాంట్నర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మొదటి మ్యాచ్‌లో పిచ్, తేమ ప్రభావం బౌలర్లకు కలిసి వస్తుందని, అయితే తర్వాతి మ్యాచ్‌లకు పిచ్ లు బ్యాటింగ్‌కు అనుకూలంగా మారవచ్చని ఆయన వివరించారు. అక్టోబర్ 22న క్రైస్ట్‌చర్చ్ వేదికగా ఇరు జట్ల మధ్య తొలి టీ20 పోరు జరగనుంది

## స్పిన్ బౌలింగ్ కోచ్‌గా అమిత్ మిశ్రా



ఐపిఎల్ 2027 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం తమ ఫ్రాంచైజీకి అత్యధిక వికెట్లు తీసిన మాజీ భారత లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రాను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది. ఈ మేరకు బుధవారం నాడు సోషల్ మీడియా వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ అధికారికంగా ప్రకటించింది.

**ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో అమిత్ మిశ్రా అనుబంధం**

43 ఏళ్ల అమిత్ మిశ్రాకు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీతో సుదీర్ఘ అనుబంధం ఉందియ ఆయన 2008 నుంచి 2010 వరకు, 2015 నుంచి 2021 వరకు రెండు విడతల్లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడారు. ఆ సమయంలో 99 మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించి 23.69 సగటుతో 7.36 ఎకానమీతో 106 వికెట్లు పడగొట్టారు. 2008 తొలి ఐపిఎల్ సీజన్‌లో నమోదు చేసిన 5/17 ఆయన అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శనగా నిలిచింది. ఇప్పటికీ ఢిల్లీ క్యాపిటల్స్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఆయనే అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. మొత్తంగా ఐపీఎల్‌లో 162 మ్యాచ్‌లు ఆడిన అమిత్ మిశ్రా 174 వికెట్లు తీశారు.

**బలమైన కోచింగ్ సిబ్బందితో ఢిల్లీ క్యాపిటల్స్**

అమిత్ మిశ్రా చేరికతో ఢిల్లీ క్యాపిటల్స్ కోచింగ్ స్టాఫ్ మరింత బలంగా తయారైంది. ప్రస్తుతం హెడ్ కోచ్‌గా సౌరవ్ గంగూలీ, అసిస్టెంట్ లేడ బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా చమింద వాస్ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా.. స్పిన్ బాధ్యతలను అమిత్ మిశ్రా పంచుకోనున్నారు.

**అమిత్ మిశ్రా అంతర్జాతీయ కెరీర్**

భారత్ తరపున అంతర్జాతీయ క్రికెట్లో అమిత్ మిశ్రా 68 మ్యాచ్‌ల్లో ఆడి మొత్తం 156 వికెట్లు సాధించారు. ఇందులో 22 టెస్టుల్లో 76 వికెట్లు, 36 వన్డేల్లో 64 వికెట్లు, 10 టీ20ల్లో 16 వికెట్లు పడగొట్టారు. వన్డేల్లో రెండు సార్లు, టెస్టుల్లో ఒకసారి ఐదు వికెట్ల ఘనత సాధించారు. అంతేకాకుండా 2013లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత జట్టులో ఆయన కూడా ఓ సభ్యుడిగా ఉన్నారు.